ninadamnews.com
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం, ఆగస్టు 12, 2026 | సంపుటి - 22 | సంచిక 315 | వెల - 7 | పేజీలు - 12 - 8
Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam




## పార్లమెంటులో అదే ప్రతిష్టంభన

- లోక్‌సభలో విపక్ష ఎంపిల ఆందోళన
- సభను వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా
- పార్లమెంట్ ఆవరణలో అధికార, విపక్ష ఎంపిల పరస్పర నినాదాలు

▸▸వివరాలు 2లో..

## సగర్వంగా హర్ ఘర్ తిరంగా

ఇన్‌స్టా వేదికగా ప్రధాని మోడీ పోస్ట్



▸▸వివరాలు 2లో..



# సమాజ హితం జర్నలిజంతోనే సాధ్యం

## నిజమైన వార్తలకు ఖచ్చితంగా గుర్తింపు ఉంటుంది



### నినాదం ఆ యజ్ఞం చేస్తున్నది

### నినాదం 23వ వార్షికోత్సవ వేడుకలో రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, అడ్లూరి లక్ష్మణ్



(హైదరాబాద్ బ్యూరో - నినాదం)

**ప్రస్తుత కాలంలో అన్ని రంగాల్లోనూ సమాజ హితం కోరేవారు కరువయ్యారని, ఆ పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందని,అది జర్నలిజం తోనే సాధ్యమని తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. నినాదం తెలుగు దినపత్రిక అక్షర యజ్ఞం చేస్తున్నదని ఆయన అన్నారు. మంగళవారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'నినాదం 23వ వార్షికోత్సవ వేడుక' కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.శ్రీధర్ బాబు తో పాటు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ప్రత్యేక అతిథిగా, ఆత్మీయ అతిథిగా కామ్రేడ్ విమలక్క హాజరై వేడుకలో పాలుపంచుకున్నారు. కాగా శ్రీధర్ బాబు మాట్లాడిన మాటలు అందర్నీ ఆలోచింపజేశాయి.**

జర్నలిజం ప్రస్తుతం ఏ విధంగా తయారయిందో , నినాదం జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎలా ఉండాలో ఆయన వివరంగా చెప్పారు. నినాదం చేస్తున్నది నిజంగా అక్షర యజ్ఞమేనని, ఇన్నేళ్లుగా ఓ పత్రిక ప్రింటెడ్ పేపర్ నడపడం అంత ఆషామాషీ వ్యవహారం కాదని అన్నారు. ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్ సీఈవో పూసాల మోహన్ లను ఆయన



ప్రత్యేకంగా అభినందించారు. ప్రస్తుతం సోషల్ మీడియా, ఎ ఐ రంగాలు విపరీతమైన వేగంతో సమాజాన్ని ప్రభావితం చేస్తున్నాయని, నినాదం జర్నలిస్టుల సైతం ఏఐ ఉపయోగించుకోవాలని, అందుకు అవసరమైతే తాను శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. బ్లాక్ అండ్ వైట్ దినపత్రికగా నాడు తానే ప్రారంభించిన పత్రికకు 23వ వార్షికోత్సవ వేడుకకు రావడం ఆనందంగా ఉందని ఆయన సంతోషం వ్యక్తంచేశారు. గ్రామ స్థాయిలో కూడా నినాదం కనబడడం ఆ పత్రిక నిలకడకి నిదర్శనమన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ మాట్లాడుతూ సమాజంలో మార్పు తేగల బలం, ధైర్యం జర్నలిస్టులకు మాత్రమే ఉన్నదన్నారు. నిజాన్ని నిర్భయంగా రాస్తే ఖచ్చితంగా గుర్తింపు పొందుతారని, ఆ దిశగా అందరూ కృషి చేయాలని కోరారు. విమలక్క మాట్లాడుతూ జర్నలిస్టులు కలం వీరులని, కలం శ్రామికులని అన్నారు. జర్నలిస్టుల గురించి ఆమె రాసి పాడిన పాటలు వేదికపై పాడి అందరిలో ఉత్తేజం నింపారు. రాష్ట్ర ఎలక్ట్రానిక్ సీనియర్ జర్నలిస్టులు ఎల్ వి రమణ, తెలంగాణ ఎలక్ట్రిక్ జర్నలిస్ట్ యూనియన్ నేత రమణ లు మాట్లాడుతూ.., ప్రజాహితం లేకుండా ప్రజల కోసం ఆలోచించకుండా వార్తలు రాసే జర్నలిస్టులు వ్యాపారస్తులు మాత్రమేనన్నారు. జర్నలిస్టులు ఎప్పుడు కూడా ప్రజల వైపే ఉండాలని,పాలకుల వైపు కాదని వారన్నారు. రాజకీయరంగం తీవ్ర కలుషితమైపోయిన ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిస్టులే ప్రశ్నించే దిశగా ఉండాలని , అందుకు మరింత కష్టపడాల్సిన సమయం ఆసన్నమైందని వారు స్పష్టం చేశారు.

ఇక నినాదం బ్యూరోలు,స్టాపర్లు మాట్లాడుతూ.., ఏ పార్టీ వైపు లేకుండా ప్రజల వైపు నుంచి వార్తలు రాయగలిగే స్వేచ్ఛ నినాదం లో మాత్రమే ఉందని, అందుకే ఈ పత్రికలో కొనసాగుతున్నామని, తాము జర్నలిస్టుగా ఉన్నంత కాలం ఈ పత్రికలోనే ఉండాలని కోరుకుంటున్నామని వాక్యానించారు.

ఎడిటర్ బిజిగిరి శ్రీనివాస్, సీఈవో పూసల మోహన్ మాట్లాడుతూ.., తాము పలు పత్రికల జర్నలిస్టులుగా పనిచేసిన జర్నలిస్ట్ జీవితంలో ఎన్నో కష్టాలు, వివక్ష ఎదుర్కొన్నామని అన్నారు. అలాంటి వివక్ష లేకుండా జర్నలిస్టులు స్వతంత్రంగా పనిచేయాలని నినాదాన్ని ప్రారంభించామన్నారు. నినాదం ఉన్నన్ని రోజులు అలాగే ఉంటుందని స్పష్టం చేశారు.ఈ వేడుకలో నినాదం జీఎం రామశర్మ, హెచ్ఆర్ సునీత రెడ్డి, చీఫ్ బ్యూరో దుస్స శివప్రసాద్ , రంగారెడ్డి బ్యూరో మల్లేశం తదితరులు పాల్గొన్నారు.












## పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలి

### పెండింగ్ భూసేకరణ పనులు త్వరగా పూర్తి

మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు • అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

**హైదరాబాద్ పాతబస్తీ మెట్రో పనుల్లో వేగం పెంచాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మెట్రో ఫేజ్`2 పనుల్లో వేగం పెంచాలని దిశానిర్దేశంచేశారు. ఎంజీబీఎస్ `చాంద్రాయణగుట్ట మెట్రో కారిడార్‌పై కీలక నిర్ణయాలు తీసుకున్నామని పేర్కొన్నారు. 7.5 కిలో మీటర్ల మేర రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.**

హైదరాబాద్,ఆగస్టు11(నినాదం):

మెట్రో పనులకు వీలైనంత త్వరగా టెండ ర్ ప్రక్రియ ప్రారంభించాలని సూచించా రు. పాతబస్తీ మెట్రో పనులపై సంబంధిత అధికారులతో సీఎం మంగళవారం సమీ క్షా సమావేశం నిర్వహించారు. పెండింగ్ భూసేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశం చేశారు. మెట్రో రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు కొనుగోలు చేయాలని సూచించారు. ప్రస్తుత టెక్నాలజీపై ఢిల్లీ మెట్రో సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. డిసెంబర్‌లో 'ఇన్వె స్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట' నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత సమ్మిట్ పెట్టుబడులపై పూర్తి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఇన్వెస్ట్ తెలంగాణ సమ్మిట్ నిర్వహణకు ప్లాన్ చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

### గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు

- అంతర్జాతీయ దృష్టి ఆకర్శించేలా సమ్మిట్
- ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ
- అధికారులకు సిఎం రేవంత్ దిశానిర్దేశం

2

## నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు

- చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తాం
- యుద్ధ ప్రాతిపదికన దరఖాస్తులను పరిష్కరించాలి
- నెల 14లోగా అన్ని డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి
- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో రాజీ లేదు
- సబ్ రిజిస్ట్రార్లకు విచక్షణాధికారాలకు చెక్
- ఆన్‌లైన్‌లో ఉన్న వివరాల మేరకే నిర్ణయం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్,ఆగస్టు11(నినాదం):

నిషేధిత ఆస్తుల పిఓబి/22ఎ జాబితాలో ఉన్న భూములకు సంబంధించి ప్రజలు ఎలాంటి అపోహలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, చట్టబద్ధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. కొత్తగా ఎలాంటి భూములను తమ ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చలేదని, గత ప్రభుత్వం నుంచి కొనసాగుతున్న చట్టపరమైన

▸▸తరువాయి 2లో..



# పార్లమెంటులో అదే ప్రతిష్టంభన




**న్యూఢిల్లీ,ఆగస్టు11(నినాదం):**

పార్లమెంట్ వర్షాకాల సమావేశాల చివరి దశలో అధికార, విపక్షాల మధ్య ప్రతిష్ఠంభన కొనసాగుతోంది. లోక్‌సభలో మంగళవారం మళ్లీ గందరగోళం చెలరేగింది. చర్చలో పాల్గొనాలని, సభను సజావుగా నడిపేలా సహకరించాలని విపక్ష సభ్యులకు పదేపదే స్పీకర్ ఓం బిర్లా విన్నవించారు. అయితే విపక్ష సభ్యులు పోడియంలోకి దూసుకుని వచ్చి తమ ఆందోళనలను కొనసాగించారు. మరోవైపు లోక్‌సభలో చర్చలు జరుగుతుండగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శించడంతో స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్థవంతమైన చర్చలు జరపాలని హితవు పలికారు. దీంతో స్పీకర్ తొలుత సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రతిపక్షాల నినాదాల మధ్య సభ నేటికి వాయిదా పడింది. మంగళవారం పార్లమెంట్ ద్వారం వద్ద విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. ఢిల్లీలో విద్యార్థుల నిరసనలపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు వచ్చి సమాధానం చెప్పాలంటూ విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. విద్యార్థుల ఆందోళనపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు సోమవారం హావి ఇచ్చారు. విద్యార్థుల ఆందోళనపై జరిగే చర్చకు హోం మంత్రి అమిత్ షా సమాధానమిస్తారని, అయితే ప్రతిపక్షాలు ప్రభుత్వ సమాధానాన్ని శాంతియుతంగా వినవలసి ఉంటుందని రిజిజు అన్నారు. కాగా, జార్ఖండ్‌లో ఉద్యోగార్థులపై పోలీసుల చర్య, అయోధ్య రామమందిర విరాళాల అపహరణకు నిరసనగా అధికార, విపక్ష ఎంపీలు నిరసనలు చేపట్టారు. పార్లమెంట్ ప్రధాన ద్వారం వద్ద ఎన్డీయే, విపక్ష ఎంపీలు పోటాపోటీగా నినాదాలు చేశారు. జార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనలపై చర్చ నుంచి కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ పారిపోతున్నారని ఎన్డీయే ఎంపీలు ఆరోపించారు . ఢిల్లీలో జులై 20న జరిగిన నిరసనలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా జవాబుదారీతనం వహించాలని విపక్ష ఎంపీలు డిమాండ్ చేశారు. కాగా, విపక్షాల ఆందోళనల నేపథ్యంలో సభను బుధవారానికి వాయిదా వేశారు. అధికార, విపక్షాల నిరసనలతో పార్లమెంట్ ప్రాంగణంలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఇరువర్గాల పోటాపోటీ నిరసనలతో పార్లమెంట్ ఆవరణలో గందరగోళం నెలకొంది. వర్షాకాల సమావేశాలు మొదలైనప్పటి నుంచి పార్లమెంట్‌లో వాయిదాల పర్వం కొనసాగుతోంది. సమావేశాలు తుదిదశకు చేరుకుంటుండటంతో.. అధికార విపక్షాల మధ్య రాజకీయ పంతం మరింత పెరిగింది. జంతర్‌మంతర్ వద్ద విద్యార్థుల ఆందోళనలు, పోలీసు చర్యపై విపక్షాలు కోరినట్లుగా... హోంమంత్రి అమిత్‌షా సభలో సమాధానం ఇవ్వటానికి సిద్ధమని కేంద్రం సోమవారం ప్రకటించగా... ఊరికే ప్రసంగాలు కాదు... మేం అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలంటూ కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మెలిక పెట్టారు.

# సగర్వంగా హర్ ఘర్ తిరంగా

**న్యూఢిల్లీ,ఆగస్టు11(నినాదం):**

భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఇన్‌స్టాగ్రామ్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీమంగళవారం ఓ వీడియో పోస్టు చేశారు. ఆగస్టు 15న జెండా పండుగను ప్రజలంతా సగర్వంగా నిర్వహించుకోవాలని ప్రధాని పిలుపునిచ్చారు. దేశ ప్రజలంతా 'హర్ ఘర్ త్రివర్ణ' ప్రచారంలో చురుకుగా పాల్గొనాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళులర్పించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆగస్టు 15ని గర్వంగా జరుపుకోండి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులు అర్పించండి, వికసిత్ భారత్ కోసం ప్రతిజ్ఞ చేయండి. హర్ ఘర్ తిరంగా, ఘర్ ఘర్ తిరంగా, హర్ మన్ తిరంగా' అని ఆయన పేర్కొన్నారు. అలాగే, ప్రతి ఇంటిలోనూ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని మోదీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని ఓ వేడుకలా నిర్వహించాలని కోరారు. త్రివర్ణ పతాకం మనకు గర్వకారణమని, దేశం కోసం ఎల్లప్పుడూ సేవలందించేందుకు అది నిరంతరం స్ఫూర్తినిస్తుందని ప్రధాని చెప్పుకొచ్చారు. ఈసారి హర్ ఘర్ తిరంగా ఉద్యమంలో ఉత్సాహంగా పాల్గొని, భారత్ నిర్మాణానికి దోహదపడాలని ఆకాంక్షించారు. అలాగే, ఈ ఏడాది వందేమాతరం జాతీయ గీతం ఇతివృత్తంగా వేడుకలు నిర్వహించనున్నట్లు మోదీ పేర్కొన్నారు.



## పాతబస్తీ మెట్రో పనుల్లోవేగం పెంచాలి

తెలంగాణలో మరిన్ని పెట్టుబడులు ఆకర్షించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. వివిధ రంగాల్లో గుర్తింపు పొందిన ప్రముఖులను సన్మానించాలని సూచించారు. గత ఏడాది పెట్టుబడులు, పురోగతిపై పూర్తి వివరాలు ఇవ్వాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

**గ్లోబల్ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు**

తెలంగాణలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించేలా డిసెంబర్‌లో నిర్వహించ తలపెట్టిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌కు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ సన్నద్ధతపై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. వ్యాపార రంగంలోని వివిధ సెక్టార్లలో గుర్తింపు పొందిన ప్రముఖులను సమ్మిట్‌లో సన్మానించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించేలా అంతర్జాతీయ ప్రమాణాలతో సమ్మిట్ ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ ద్వారా రాష్ట్రా నికి వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతికి సంబంధించిన పూర్తి వివరాలను నివేదించాలని ఆదేశించారు. పెట్టుబడుల్లో మరింత పురోగతి సాధించేందుకు అవసరమైన ప్రణాళికలను తయారు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సలహాదారులు రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## చేయూత కొత్త పింఛన్లకు దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,ఆగస్టు11(నినాదం):**

అర్హులైన పేదలు, బలహీన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా చేయూత సామాజిక భద్రత పింఛన్ పథకం కింద కొత్త పింఛన్ల మంజూరుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. తొలిదశలో ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నారు. కొత్త పింఛన్ల కోసం అర్హత ప్రమాణాల్లో ఎలాంటి మార్పు చేయలేదు. గత ప్రభుత్వాల హయాంలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్న ఎలిజిబిలిటీ క్రైటీరియానే ప్రస్తుత ప్రభుత్వం కూడా ప్రామాణికంగా తీసుకుంటోంది. 2014 నుంచి 2018 మధ్య జారీ చేసిన సంబంధిత ప్రభుత్వ ఉత్తర్వుల్లోని నిబంధనల ప్రకారమే అర్హతను పరిశీలిస్తారు. ప్రజాపాలన వారోత్సవాలు, 99 రోజుల ప్రగతి ప్రణాళిక గ్రామసభలు, ప్రజావాణిలో ఇప్పటికే అందిన దరఖాస్తులను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. గతంలో దరఖాస్తు చేసి, అవసరమైన అన్ని పత్రాలు సమర్పించిన వారు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. అవసరమైన పత్రాలు సమర్పించని వారు లేదా ఇప్పటి వరకు దరఖాస్తు చేయని అర్హులు కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హత నిర్ధారణ కోసం సంబంధిత శాఖల నుంచి అవసరమైన ధ్రువపత్రాలను పొందేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకుంటారు. వితంతువులకు భర్త మరణ ధ్రువపత్రం, ఒంటరి మహిళలకు సెపరేషన్ లేదా స్థానిక విచారణ నివేదిక, గీత కార్మికులకు ఎక్సైజ్ శాఖ ధ్రువీకరణ, చేనేత కార్మికులకు చేనేత`జౌళి శాఖ ధ్రువీకరణ, ఫైలేరియా బాధితులకు వైద్య ఆరోగ్య శాఖ ధ్రువీకరణ అవసరం. దరఖాస్తుల పరిశీలన అనంతరం నిర్దేశిత అధికారులు క్షేత్రస్థాయిలో అర్హతను తనిఖీ చేస్తారు. ఆ తర్వాత అర్హుల జాబితాను జిల్లా స్థాయికి పంపి, జిల్లా కలెక్టర్ ఆమోదంతో పింఛన్ మంజూరు పక్రియ పూర్తి చేస్తారు. ప్రతి అర్హుడికి చేయ త అందించాలనే ఉద్దేశంతో స్వయం సహాయక సంఘాల సమాఖ్యలకు కూడా బాధ్యతలు అప్పగించారు. ముఖ్యంగా ప్రతి అర్హత కలిగిన వితంతువు, ఒంటరి మహిళకు దరఖాస్తు చేసుకోవడం, అవసరమైన ధ్రువపత్రాలు పొందడంలో సహకరించాలని సూచించారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తులతో పాటు వివరాలను చేయూత పోర్టల్‌లో నమోదు చేసే పక్రియను కూడా వెంటనే చేపట్టనున్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా పారదర్శకంగా, నిబంధనల ప్రకారం పక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. అర్హులైన వారికి సామాజిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం పక్రియను వేగవంతం చేసింది.

## జనగణమన తరహాలో వందేమాతరం

**న్యూఢిల్లీ,ఆగస్టు11(నినాదం):**

భారత జాతీయ గీతం 'జన గణ మన' తరహాలోనే 'వందేమాతరం'కు కూడా ఇకపై చట్టపరమైన రక్షణ లభించనుంది. 'ప్రివెన్షన్ ఆఫ్ ఇన్సల్ట్స్ టు నేషనల్ హానర్ బిల్లు'కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం ఆమోదం తెలిపారు. దీంతో ఈ బిల్లు చట్టంగా మారింది. 1971 నాటి బిల్లులోని సెక్షన్ 3ను సవరించడం ద్వారా 'వందేమాతరం'ను కూడా చట్టం పరిధిలోకి తీసుకొచ్చారు. జాతీయ గీతాన్ని అడ్డుకోవడం లేదా దాని గౌరవాన్ని భంగపరిచేలా వ్యవహరించడంపై చట్టపరమైన చర్యలకు అవకాశం ఉంటుంది. అయితే అదే స్థాయిలో వందేమాతరానికి ఇప్పటివరకు ప్రత్యేక రక్షణ లేదు. తాజా సవరణ వందేమాతరానికి కూడా చట్ట పరమైన రక్షణ కల్పించింది. రిత్త చట్టం ప్రకారం 'వందేమాతరం' గానం జరుగుతున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడం లేదా ఆ గానం చేస్తున్న సమ హానికి అంతరాయం కలిగించడం శిక్షార్హమైన నేరం. దీనికి మ డేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉంటుంది. వందేమాతరానికి చట్టపరమైన రక్షణ కల్పించే సవరణ బిల్లును పార్లమెంట్ గత నెలలో ఆమోదించింది. అనంతరం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపించారు. రాష్ట్రపతి ముర్ము సంతకం చేయడంతో బిల్లు ఇప్పుడు అధికారిక చట్టంగా అమల్లోకి వచ్చింది.

## ఎయిడ్స్ రహిత తెలంగాణ లక్ష్యం

**నేడు హైదరాబాద్‌లో అవగాహనా ర్యాలీ**

**వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ**

హైదరాబాద్ : ఎయిడ్స్ రహిత తెలంగాణ తమ లక్ష్యమని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. హెచఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు బుధవారం భారీ ర్యాలీని నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆగస్టు 12 నుంచి రెండు నెలల పాటు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు. హెచఐవీ, ఎయిడ్స్, సిఫిలిస్ నియంత్రణేళి లక్ష్యంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఉదయం 7 గంటలకు హైదరాబాద్‌లో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు చెప్పారు. ఐమాక్స్ పక్కన ఉన్న హెచఎండీఏ గ్రౌండ్స్ నుంచి నెక్లెస్ రోడ్ రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ కొనసాగనుందని మంత్రి తెలిపారు. సుమారు 1500 మంది ర్యాలీలో పాల్గొననున్నట్లు వెల్లడించారు. హెచఐవీ బాధితులకు మెరుగైన వైద్య చికిత్స అందించడంపై ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి తెలిపారు. హెచఐవీ ఇతరులకు, ముఖ్యంగా పుట్టబోయే శిశువులకు సంక్రమించ కుండా అవగాహన కల్పిస్తున్నామన్నారు. సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ ఎయిడ్స్ నిర్మూలన ప్రచారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. 'బి పాజిటివ్ టు స్టాప్ హెచఐవీ పాజిటివ' నినాదంతో అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. తెలంగాణను హెచఐవీ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# నిషేధిత భూములపై ప్రజలు ఆందోళన చెందొద్దు



సాంకేతిక చిక్కులను పరిష్కరించి బాధితులకు ఊరట కలిగిస్తామని స్పష్టం చేశారు. భూముల రెగ్యులరైజ్‌కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటివరకు జారీ చేసిన జీవోలు, ఉత్తర్వులు, మెమోలు, భూసేకరణ ప్రొసీడింగ్స్, లే`అవుట్ల అనుమతులు తదితర వివరాలతో కూడిన అన్ని డాక్యుమెంట్లను ఈనెల 14వ తేదీ లోగా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు. తద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్లకు చెక్ పెట్టవచ్చని రిజిస్ట్రేషన్ సమయంలో సబ్ రిజి స్ట్రార్‌లకు స్పష్టత వస్తుందని, ఏది బోగస్ డాక్యుమెంట్, ఏది నిజమైన డాక్యుమెంట్ అనేదానిపై సూపర్ చెక్ చేసుకోవడానికి వీలుకలుగుతుందన్నారు. మరింత పారదర్శకత కోసం పహానీలు కూడా సబ్ రిజిస్ట్రార్‌కు ఆక్సెస్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. వచ్చిన దరఖాస్తుల్లో ఏది నిజమో కాదో అన్నది యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కలెక్టర్లకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలు, సూచనలకు అనుగుణంగా ప్రజా కోణంలో ఆలోచించి కలెక్టర్లు నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో కలెక్టర్లు మరింత క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. మంగళవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలోహైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, సంగారెడ్డి కలెక్టర్లు, జిల్లా సబ్‌రిజిస్ట్రా తో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. 22ఎకు సంబంధించి ప్రజావాణితో పాటు కలెక్టర్లు, ఆర్డీవోలు, తహశీల్దార్లకు, సబ్ రిజిస్ట్రార్లకు జిల్లాల వారీగా వచ్చిన దరఖాస్తులు ఎన్ని, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు. సమస్య వచ్చినపుడు పరిష్కరించేదానికన్నా సమస్య రాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపై ఉందన్నారు. పిఓబి దరఖాస్తులకు సంబంధించి కేస్‌బై కేస్ ప్రతి రోజూ సవిక్షించాలి. 22ఎ పేరిట ఉద్దేశపూర్వకంగా పేదోడికి అర్హులకు అన్యాయం చేసే విధంగా వ్యవహరిస్తే ఊరుకునేదిలేదు. సబ్ రిజి స్ట్రార్లకు విచక్షణాధికారాలు ఉండకూడదని అదనపు అధికారాలు వద్దని ఈ విషయంపై గతంలోనే చాలా స్పష్టత ఇచ్చాను. ఆన్‌లైన్‌లో ఏది ఉంటే దానికి ఆమోదం తెలిపేవరకే వారి అధికారాలను పరిమితం చేయాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ప్రభుత్వ ఆస్తులను కాపాడే విషయంలో ఏమాత్రం రాజీపడే ప్రసక్తేలేదు. ఏ చిన్న తప్పుచేసినా క్షమించేది లేదు, కఠిన చర్యలు తీసుకుంటానని అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా సబ్ రిజిస్ట్రార్‌లు కలెక్టర్ దృష్టికిగాని ఐజీ దృష్టికి గాని తీసుకురావాలి. పిఓబీ జాబితాలో ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్‌లను గుడ్డిగా తిరస్కరించకుండా మూడు రోజుల సమయం తీసుకొని ఎందుకు తిరస్కరించవలసి వస్తుందన్న వివరాలను తెలియజేయాలి. పిఓబీకి సంబంధించి వచ్చిన ప్రతి దరఖాస్తును ఇకనుండి తహశీల్దార్‌కు పంపకుండా నేరుగా కలెక్టర్‌కే పంపించాలి. కలెక్టర్ నుండి డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్, డిస్ట్రి రిజిస్ట్రార్ నుండి కలెక్టర్ మధ్యనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలి, గతంలో నాన్ అగ్రికల్చర్, అగ్రికల్చర్, పీఓబీ జాబితాలు వేర్వేరుగా ఉండేవి. వీటిని సమీకృతం చేయడం వలన సబ్ రిజిస్ట్రార్ పరిశీలనలో కొన్ని ఆస్తులు, నిషేధిత జాబితాలో ఉన్నట్లు కనిపిస్తున్నందున మొత్తం రిజిస్ట్రేషన్ ఆపుతున్నారని ఫిర్యాదుల వస్తున్నాయి. తాజాగా అప్‌లోడ్ చేస్తున్న సమాచారంతో సరిపోల్చుకొని నిర్ణయాలు తీసుకోవాలన్నారు. నాలుగు జిల్లాల పరిధిలోని సబ్ రిజిస్ట్రార్‌లతో సమావేశం నిర్వహించి ఉన్నత స్థాయి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను వారికి తెలియజేసి తక్షణం అమలుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖ ఐ.జి. ని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ సెక్రెటరీ డి.ఎస్. లోకేశ్ కుమార్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ఐ.జి. రాజీవ్ గాంధీ హనుమంత్, ఆయా జిల్లాల కలెక్టర్లు, జిల్లా రిజిస్ట్రార్ లు పాల్గొన్నారు.

# 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

**హైదరాబాద్,ఆగస్టు11(నినాదం):**

తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ పక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశర చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్దిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్దిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు. 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు. సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్మాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్`టు`మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. మాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్దిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల వి దుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్దిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు. తెలంగాణలో 1.06 కోట్ల ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది ప్రజలకు ఆహార భద్రత కల్పిస్తున్నాం. ప్రతి అర్హుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. ఇంత భారీ సంక్షేమ కార్యక్రమాన్ని మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా లబ్దిదారుడి చెంతకు తీసుకెళ్లడమే స్మార్ట్ రేషన్ కార్డుల లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆహార భద్రత కార్యక్రమం విస్తృతిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి అధికారులను ఆదేశించారు. 1.06 కోట్ల కార్డులు?3.43 కోట్ల లబ్దిదారులు?ఉచిత సన్నబియ్యం వంటి కీలక అంశాలతో ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ వి డియాతో పాటు షార్ట్ వీడియోలు, రీల్స్ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, సంగారెడ్డి రాష్ట్రస్థాయి కార్యక్రమంతో పాటు 33 జిల్లాల్లో జరిగే పంపిణీ కార్యక్రమాలను క్రమశిక్షణతో, పారదర్శకంగా, నిర్వహించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



## పత్తి కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు రాకుండా చూడాలి

**15`30 రోజుల వ్యవధిలో అన్ని జిల్లాల్లో మిల్లులు ప్రారంభించేలా చర్యలు**

**జిల్లా మానిటరింగ్ కమిటీలలో రైతులను భాగస్వాములను చేయాలి**

**కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ విధానాన్ని సరళీకృతం చేయాలి**

**రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సమన్వయంతో రైతులకు మేలు కలిగేలా చూడాలి**

**పత్తి రైతుల ఫిర్యాదుల పరిష్కారం కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్లు**

**సీసీఐ అధికారులతో సమీక్షలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్, నినాదం:**

రాష్ట్రంలో రానున్న 2026`27 పత్తి సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు సజావుగా, పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. పత్తి కొనుగోలు ఏర్పాట్లపై సీసీఐ అధికారులతో హైద్రాబాద్ లో మంత్రి తుమ్మల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కష్టపడి పంట పండించిన రైతులకు మార్కెటింగ్‌లో ఎక్కడా ఇబ్బంది కలగకూడదని, ఒకరిద్దరి కారణంగా మొత్తం వ్యవస్థలకు చెడ్డపేరు రాకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. 'మనం బతకాలంటే రైతు బతకాలి' అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని పనిచేయాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో ముందుకు వెళ్లి పత్తి రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట కోతకు దాదాపు రెండు నెలల ముందుగానే పత్తి కొనుగోళ్లపై సవి క్ష నిర్వహించడం మంచి పరిణామమని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రకృతిపై ఆధారపడి పత్తి సాగు చేసే రైతులలో సన్న చిన్నకారు రైతులే అధికంగా ఉన్నందున, వారి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొనుగోలు పక్రియను ముందుగానే పకడ్బందీగా సిద్ధం చేయాలని ఆదేశించారు. పత్తి కొనుగోలు పక్రియలో మధ్యవర్తుల జోక్యానికి ఎలాంటి అవకాశం ఇవ్వకూడదని మంత్రి స్పష్టం చేశారు. రైతుల నుంచి నేరుగా, పారదర్శకంగా పత్తి కొనుగోలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. గత సీజన్లలో పత్తి కొనుగోళ్లపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గుర్తించిన అంశాలను పూర్తిగా పరిగణనలోకి తీసుకుని, ఈ సీజన్‌లో అటువంటి లోపాలు, అవకతవకలు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 2026`27 సీజన్‌లో రాష్ట్రంలో సుమారు 46.33 లక్షల ఎకరాల్లో పత్తి సాగు జరుగుతుందని, సుమారు 25.85 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి ఉత్పత్తి అయ్యే అవకాశం ఉన్నట్టు అంచనా వేసినట్టు మంత్రి తెలిపారు. ఈ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం క్వింటాల్‌కు రూ.8,667 కనీస మద్దతు ధర ప్రకటించిందని, గత ఏడాదితో పోలిస్తే రూ.557 పెరిగిందని చెప్పారు. ప్రతి అర్హత కలిగిన రైతుకు ప్రయోజనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతులు మద్దతు ధర కంటే తక్కువ ధరకు పత్తిని విక్రయించే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ రావద్దని ఆదేశించారు. రాష్ట్రంలోని 356 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేసి పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అన్ని కేటగిరీల మిల్లులను అవసరానికి అనుగుణంగా ఒకేసారి ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత సీజన్‌లో 122 కొనుగోలు కేంద్రాలు ఉండగా, ఈ సీజన్‌లో వాటి సంఖ్యను 131 కేంద్రాలకు పెంచినట్లు మంత్రి తెలిపారు. అన్ని కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. మార్కెట్ కు పత్తి రాక అధికంగా ఉండే ప్రాంతాల్లో అవసరమైన మేరకు అదనపు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఒక ప్రాంతంలో జిన్నింగ్ మిల్లు అందుబాటులో లేకపోతే, సంబంధిత గ్రామాలు, మండలాలను సవి పంలోని నోటిఫైడ్ మిల్లుకు అనుసంధానం చేసి రైతులకు ఎక్కువ దూరం ప్రయాణించకుండా చూడాలన్నారు. ప్రతి జిల్లాలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కమిటీల్లో రైతుల ప్రతినిధులను కూడా చేర్చుకోవాలని సూచించారు. మార్కెట్ యార్డులు, జిన్నింగ్ మిల్లుల వద్ద పత్తి రాకను క్రమబద్ధీకరించాలని, అవసరమైతే సాయంత్రం 6 గంటల తర్వాత కూడా కొనుగోలు సమయాన్ని స్థానిక కమిటీలు పరిస్థితులకు అనుగుణంగా పొడిగించాలని చెప్పారు. జిల్లాస్థాయి అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించి రైతులకు ఎదురవుతున్న సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. పాస్ కిసాన్ యాప్ లో స్లాట్స్ ఓపెన్ చేసే ముందు సంబంధిత జిల్లా కలెక్టర్, జిల్లా మార్కెటింగ్ అధికారులకు సమాచారం అందించి రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని మంత్రి సూచించారు. స్లాట్ బుకింగ్ విధానాన్ని మరింత సరళీకృతం చేసి, ఒక రైతు లేదా మొబైల్ నంబర్‌కు అవసరమైన విధంగా మల్టిపుట్ బార్ కోడ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

## అమ్మవారికి మారుబోనం సమర్పించిన మంత్రి సురేఖ

**ఉజ్జయిని మహాకాళిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

హైదరాబాద్ : ఆషాడ బోనాల ఉత్సవాల్లో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మంగళవారం సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ డైరక్టర్ హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్ మనోహర్ రెడ్డి, అర్చకులు మంత్రికి డప్పు చప్పుళ్ళు, శివసత్తుల పూనకాల మధ్య ఘనంగా స్వాగతం పలికారు. మంత్రి సురేఖ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మారు బోనం సమర్పణ కార్యక్రమంలో మంత్రి సురేఖ పాల్గొన్నారు. ఆలయ ప్రధానార్చకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి సురేఖ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి మారు బోనం సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. బోనమెత్తిన మహిళలకు ఈ సందర్భంగా మంత్రి సురేఖ చీరె, సారె అందజేశారు. సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి మారుబోనం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అమ్మవారికి సమర్పించిన బియ్యంతో మారు బోనం చేయడం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన ఆచారమని మంత్రి సురేఖ అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాడ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం మనందరికీ గర్వకారణమన్నారు. ఈ ఏడాది ఆషాడ బోనాల ఉత్సవాలను ప్రజలు ఆనందోత్సాహలతో జరుపుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఏర్పాట్లకు తోడు ప్రజల సహకారంతో ఈ ఏడాది బోనాలు వైభవోపేతంగా జరుగుతున్నాయన్నారు.



# మణికొండలో ప్రజా బాట కార్యక్రమం

## విద్యుత్ సమస్యల పరిష్కారం





**రాజేంద్రనగర్, ఆగస్టు 11 (నినాదం):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాబాట" కార్యక్రమంలో భాగంగా, 127--మణికొండ డివిజన్‌లోని తానిషా ( హెచ్ యు డి ఏ) కాలనీలో విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించే కార్యక్రమాన్ని విద్యుత్ శాఖ అధికారులు చేపట్టారు. ఇబ్రహీం బాగ్ విద్యుత్ శాఖ డి ఈ రమేష్ చంద్ర, ఏడిఈ సైదులు, ఏఈ సంతోష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం ద్వారా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, ప్రమాదాలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, మీడియా అండ్ కమ్యూనికేషన్ వాసిరెడ్డి నరేష్ మాట్లాడుతూ, ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ ప్రమాదాలను నివారించేందుకు విద్యుత్ శాఖ చేపడుతున్న ముందస్తు చర్యలు అభినందనీయమన్నారు. ప్రజల సమస్యలను గుర్తించి వాటికి తక్షణ పరిష్కారం చూపడమే ప్రజాబాట కార్యక్రమం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తానిషా కాలనీ వాసులు విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వల్ల విద్యుత్ అంతరాయాలు తగ్గడంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని వారు తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ అధికారులకు, సిబ్బందికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి కోఆర్డినేటర్ నుమాన్, తానిషా కాలనీ సొసైటీ అధ్యక్షులు సీతారామదాస్ కార్యవర్గ సభ్యులు,ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రాజేంద్రనగర్, ఆగస్టు 11 (నినాదం ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తపస్ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మదగని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజారి బాలకృష్ణ పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ మండలంలోని వివిధ ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పిఆర్సి, 6 డి ఏ లు, సిపిఎస్. రద్దు పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని అన్నారు. దీర్ఘకాలికంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు, లేదంటే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పెద్ద ఎత్తున అసెంబ్లీ నీ ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తపస్ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు మహేష్, శ్రీకాంత్, మండల కార్యదర్శి శివ, తపస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





**గాయత్రి షుగర్స్ లిమిటెడ్**
GAYATRI
రిజిస్టర్డ్ & కార్పొరేట్ ఆఫీస్: 6-3-1090, బి-2, టి.ఎస్.ఆర్. టవర్స్, రాజ్‌భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్ - 500082, తెలంగాణ, ఇండియా. టెలి : +91 40 2341 4823
ఇ-మెయిల్: compliance.gayatrisugars@gayatri.co.in CIN: L15421TG1995PLC020720

**30 జూన్, 2026 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఏకీకృత ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా**

(రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30.06.2026 (ఆడిట్ కానివి) | త్రైమాసికపు ముగింపు 31.03.2026 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 30.06.2025 (ఆడిట్ కానివి) | వార్షిక ముగింపు 31.03.2026 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తము ఆదాయము | 2,449.67 | 24,380.58 | 2,784.92 | 36,638.30 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ పూర్వము) | (1,909.09) | 4,650.38 | (1,859.65) | 101.14 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) (పన్నుకు పూర్వము మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (1,909.09) | 4,650.38 | (1,859.65) | 101.14 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టము) పన్నుల తర్వాత (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (1,909.09) | 4,650.38 | (1,859.65) | 101.14 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలమునకు లాభము/ (నష్టము) కలిగియుండి) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత) | (1,918.34) | 21,198.06 | (1,868.96) | 16,620.90 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10/-) | 7,430.05 | 7,430.05 | 7,430.05 | 7,430.05 |
| రిజర్వు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా | - | - | - | (15,796.69) |
| ఒక్కొక్క షేర్ నుండి ఆదాయములు (అసాధారణ ఐటముల ముందు) (ఒక్కొక్కటి రూ. 10/- చొప్పున) బేసిక్ (రూ.లలో) | (2.57) | 6.26 | (2.50) | 0.14 |
| డైల్యూటెడ్ (*యాంటీ డైల్యూటివ్) (రూ. లలో) | *(2.57) | 4.45 | *(2.50) | 0.10 |

**గమనిక:**
1. పైన తెలిపిన ఫలితములను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించి మరియు సిఫార్సు చేసి మరియు 11 ఆగస్టు, 2026న జరిగిన కంపెనీ యొక్క బోర్డు డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించడమైనది.
2. సెబి (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేయడమైనది. ఈ వివరణాత్మక త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనాను స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్: www.bseindia.com వద్ద మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.gayatrisugars.com వద్ద కూడా లభ్యమగును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
గాయత్రి షుగర్స్ లిమిటెడ్ కొరకు
సం/-
(టి. సరిత రెడ్డి)
మేనేజింగ్ డైరెక్టర్
(DIN: 00017122)

ప్రదేశము: హైదరాబాద్
తేది: 11.08.2026

**ఆనంద లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్**
AANANDALAKSHMI
ఇ-మెయిల్ ఐడి: info@www.aanandalakshmi.com; వెబ్‌సైట్ : www.aanandalakshmi.com;
CIN- L17121TG2013PLC086564, నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్యా టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, తెలంగాణ, ఇండియా. ఫోన్: 91-40-27843333

30.06.2026 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నమూనా (రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | త్రైమాసికపు ముగింపు 30-06-2026 (ఆడిట్ కానివి) | త్రైమాసికపు ముగింపు 31-03-2026 (ఆడిట్ అయినవి) | త్రైమాసికపు ముగింపు 30-06-2025 (ఆడిట్ కానివి) | సం॥ ముగింపు 31-03-2026 (ఆడిట్ అయినవి) |
|---|---|---|---|---|---|
| 1 | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 17.20 | 64.49 | 39.66 | 249.25 |
| 2 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టం) (పన్ను, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు పూర్వము.) | 3.09 | 47.75 | 14.05 | 168.22 |
| 3 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టం) పన్నుకు పూర్వం, (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 3.09 | 47.75 | 14.05 | 168.22 |
| 4 | ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు తరువాత, (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 3.09 | 44.68 | 14.05 | 165.15 |
| 5 | ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/ (నష్టం) కలిగియుండి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం. (పన్ను తరువాత) | (23.70) | 28.95 | (220.92) | (299.11) |
| 6 | ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 349.93 | 349.93 | 349.93 | 349.93 |
| 7 | రిజర్వులు (క్రితం సం॥ బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వు రీవాల్యూయేషన్ మినహాయించి) | | | | |
| 8 | ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానివి) బేసిక్ : (రూ.లలో) | (0.68) | 0.83 | (6.31) | (8.55) |
| | డైల్యూటెడ్ : (రూ.లలో) | (0.68) | 0.83 | (6.31) | (8.55) |

గమనికలు: పైన తెలిపిన వివరణాత్మక త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్‌ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ www.bseindia.comలో మరియు www.aanandalakshmi.com లో వద్ద కూడా లభించును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
ఆనంద లక్ష్మి స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
సం/-
దేవేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ

ప్రదేశం: సికింద్రాబాద్
తేది : 11.08.2026

Altum Credo Home Finance
**అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ కార్యాలయము : ఫ్లోర్ నెం.7, కల్పతరు ఇన్సినియా, వాక్డెవాడి, శివాజీనగర్, పూణె - 411005. మహారాష్ట్ర (ఇండియా).

**డిమాండ్ నోటీస్**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద నోటీసు. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** తరపున ఈ క్రింది సంతకముదారు అధీకృత అధికారిగా ఉన్నారు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ, చట్టములోని సెక్షన్ 13(2) క్రింద అధీకృత అధికారి రుణగ్రహీత(లు) ("సదరు రుణగ్రహీత(లు)"లకు డిమాండ్ నోటీసు జారీ చేసి సంబంధిత డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించమని కోరుతూ క్రింద తెలిపినట్లు జారీ చేసినారు. ఇందుకు సంబంధించి ఈ నోటీసు ద్వారా మరొకసారి తెలియజేయడమేమనగా సదరు రుణగ్రహీత(లు)ల ద్వారా అమలు పరచిన ఇతర డాక్యుమెంట్లు/ వ్రాత పూర్వకములు, ఏవైన ఉంటే రుణ ఒప్పందము క్రింద నేటి వరకు చెల్లింపు మరియు/లేదా రుణం తీరే వరకు క్రింద తెలిపిన తేదీ(లు)ల నుండి డిమాండ్ నోటీసు(లు)లలో వివరముగా తెలిపినట్లు బకాయి మొత్తములను తదుపరి వడ్డీతో ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** కు తిరిగి చెల్లించవలసిందిగా మరొకసారి కోరడమైనది. సదరు రుణగ్రహీత(లు)ల ద్వారా **అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)** కు క్రింద తెలిపిన ఆస్తులను తనఖా పెట్టుట ద్వారా రుణ మొత్తం తిరిగి చెల్లించుటకుగాను సెక్యూరిటీగా పెట్టినారు.

| రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు) & హామీదారు(లు)ల పేరు, రుణ ఖాతా నం. | డిమాండ్ నోటీసు తేదీ, ఎన్‌పిఎ తేదీతో మొత్తం |
|---|---|
| 1) వినోద్ హెచ్ (దరఖాస్తుదారు) 2) హరిజన మన్యం (సహ-దరఖాస్తుదారు 1) 3) గోక్షరమ్మ హరిజన (సహ-దరఖాస్తుదారు 2) LAN : S154202000051 **దరఖాస్తుదారు చిరునామా:** ఇం.నం. 3/23 నాగర్‌దొడ్డి, నాగర్‌దొడ్డి మల్దకల్, గద్వాల్, మహబూబ్ నగర్, తెలంగాణ, మెయిన్ రోడ్ 509127 | 20 జూన్, 2026 11 జూన్, 2026 నాటికి రూ. 7,58,765/- (రూపాయలు ఏడు లక్షల యాభై ఎనిమిది వేల ఏడు వందల అరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఎ: 08 జూన్, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** జోగులాంబ గద్వాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ జిల్లా మరియు జోగులాంబ గద్వాల సబ్ రిజిస్ట్రేషన్ జిల్లాలో మల్దకల్ మండలం, నాగర్‌దొడ్డి గ్రామ శివారు, నాగర్‌దొడ్డి మరియు పంచాయతి వద్దగల మొత్తం 144.44 చ.గ.ల సైట్ ఏరియా, 660 చ.అ.ల ప్లింత్ ఏరియాతో పాటు 144.44 చ.గ.ల విస్తీర్ణపు కొలతలో అస్సెస్‌మెంట్ నం.314లో డోర్ నం.3-23 గల నివాసపు ఇంటితో ఎసిసి రూఫ్ నివాస భవనం యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** దుబ్బ ఏసన్న ఇల్లు, **పడమర:** గ్రామపంచాయతి కార్యాలయం, **దక్షిణం:** రోడ్డు, **ఉత్తరం:** శివన్న ఇల్లు. | |
| 1) రాజు మాచర్ల (దరఖాస్తుదారు) 2) కృష్ణ ప్రియ కోటగిరి (సహ దరఖాస్తుదారు 1) LAN : 1422040100013 **దరఖాస్తుదారు చిరునామా:** ప్లాట్ 26 హనుమాన్ నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి, హైదరాబాద్ - 500097, తెలంగాణ | 06 జూలై, 2026 02 జూలై, 2026 నాటికి రూ. 13,16,081/- (రూపాయలు పదమూడు లక్షల పదహారు వేల ఎనభై ఒక్కటి మాత్రమే) ఎన్‌పిఎ: 29 జూన్, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** తెలంగాణ, తుర్కయాంజాల్ మున్సిపాలిటీ పరిధిలో రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తొర్రూర్ గ్రామం వద్దగల గ్రామకంఠంలో ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లో మొత్తం 566 చ.అ.ల ప్లింత్ ఏరియాలో వాణిజ్యంలో 108 చ.అ.ల బిల్టప్ ఏరియా మరియు నివాసములో 458 చ.అ.లు కలిగిన 63.54 చ.మీ.లకు సమానమైన లేదా 76 చ.గ.ల విస్తీర్ణంతో ఇం.నం.1-91 (పిటిఐఎన్ నం.1200800103) యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ఖాళీ భూమి, **పడమర:** 40' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 18'-0" వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** రవీందర్ ఇల్లు. | |
| 1) కొత్తూరి కృష్ణ (దరఖాస్తుదారు) 2) కొత్తూరి మంగ (సహ-దరఖాస్తుదారు 1) 3) పరిపల్లి నరసింహులు (హామీదారు) LAN : 1422020100076 **దరఖాస్తుదారు చిరునామా:** 4-14, కొత్తూర్, కోకొంద, మెదక్, మెదక్, మెదక్, ఆర్.సి పురం, మెదక్ - 502325, టిఎస్. | 06 జూలై, 2026 02 జూలై, 2026 నాటికి రూ. 11,68,093/- (రూపాయలు పదకొండు లక్షల అరవై ఎనిమిది వేల తొంభై మూడు మాత్రమే) ఎన్‌పిఎ: 29 జూన్, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** గజ్వేల్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం జిపి రిజిస్ట్రేషన్ పరిధిలో సిద్ధిపేట జిల్లా, ములుగు మండలం, కొత్తూరు గ్రామం వద్దగల సర్వే నం.445-3/1 (విఎల్‌టిఎన్/ అస్సెస్‌మెంట్ నం.32065670001 8)లో 212.50 చ.గ.లు లేదా 177.67 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో ఖాళీ ప్లాట్ యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ఇంటర్నల్ రోడ్డు, **పడమర:** కోటూరి మల్లేష్ ఇల్లు, **దక్షిణం:** సిసి రోడ్డు, **ఉత్తరం:** కోటూరి ప్రభాకర్ ఇల్లు. | |
| 1) నారి అశోక్ (దరఖాస్తుదారు) 2) నారి రమణ (సహ-దరఖాస్తుదారు 1) LAN : S142208000013 **దరఖాస్తుదారు చిరునామా:** 4-22 గోకారం వలిగొండ, యాదాద్రి భువనగిరి, నల్గొండ, నల్గొండ, తెలంగాణ, హనుమాన్ మందిర్ దగ్గర 508252 | 06 జూలై, 2026 02 జూలై, 2026 నాటికి రూ. 5,97,172/- (రూపాయలు ఐదు లక్షల తొంభై ఏడు వేల నూట డెబ్బై రెండు మాత్రమే) ఎన్‌పిఎ: 29 జూన్, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** జెడ్‌పిపి యాదాద్రి భువనగిరి మరియు ఎంపిపి వలిగొండ, గోకారం జిపి, నల్గొండ రిజిస్ట్రేషన్ జిల్లా, రామన్నపేట రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మండలం, గోకారం గ్రామం, గ్రామకంఠం వద్దగల 180 చ.గ.లు లేదా దానికి సమానమైన 150.48 చ.మీ.ల మొత్తం ఏరియా (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ స్థలంతో పాటు) ఆర్‌సిసి రూఫ్ ఏరియా 722.3 చ.అ.లు మరియు ఇటుక గోడలతో నిర్మించిన నివాసపు ఇం.నం.4-22 (అస్సెస్‌మెంట్ నం.465) ఒక సంవత్సరం వయస్సు గల భవనం. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** రోడ్డు, **దక్షిణం:** తమ్మల కనకమ్మ ఇల్లు, **ఉత్తరం:** నారి చంద్రయ్య ఇల్లు. | |
| 1) ఎడ్ల రామకృష్ణ (దరఖాస్తుదారు) 2) నర్సమ్మ ఎడ్ల (సహ దరఖాస్తుదారు 1) LAN : S142204000015 **దరఖాస్తుదారు చిరునామా:** ఇం.నం.4-86, జెర్‌పల్లె, తలకొండపల్లి మహబూబ్ నగర్ తెలంగాణ మద్దూల్ (మం.) 509321 | 06 జూలై, 2026 02 జూలై, 2026 నాటికి రూ. 8,58,982/- (రూపాయలు ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల తొమ్మిది వందల ఎనభై రెండు మాత్రమే) ఎన్‌పిఎ: 29 జూన్, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, జెర్‌పల్లి గ్రామపంచాయతి పరిధిలో రంగారెడ్డి జిల్లా, మద్దూల్ రెవెన్యూ మండలం, జెర్‌పల్లి గ్రామం (గ్రామకంఠం) వద్దగల జింక్ షీట్స్‌తో 182 చ.అ.ల ఎసిసి రూఫ్ ప్లింత్ ఏరియా కలిగి 58 చ.గ.ల లేదా దానికి సమానమైన 48.49 చ.మీ.లకు సమానమైన ఏరియా విస్తీర్ణంతో ట్యాక్స్ రిసిప్ట్ నం.646, అస్సెస్‌మెంట్ నం.327, నివాసపు ఇం.నం.4-27 యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 10 అ వెడల్పు రోడ్డు, **పడమర:** పోలె నర్సింహ ఇల్లు, **దక్షిణం:** బైండ్ల కృష్ణయ్య ఇల్లు, **ఉత్తరం:** పోలె చంద్రయ్య ఇల్లు. | |
| 1) లచ్చయ్య బెజుగం (దరఖాస్తుదారు) 2) పద్మ బెజుగం (సహ-దరఖాస్తుదారు 1) 3) నవీన్ బెజుగం (సహ-దరఖాస్తుదారు 2) 4) రాజసర్సు సుద్దాల (హామీదారు) LAN : 1512020100095 **దరఖాస్తుదారు చిరునామా:** ఇం.నం.6-93, రుద్రారం, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల, వేములవాడ మండలం, రాజన్న సిరిసిల్ల, ఎల్లంతకుంట, కరీంనగర్ - 505402, టిఎస్ | 15 జూలై, 2026 13 జూలై, 2026 నాటికి రూ. 3,96,610/- (రూపాయలు మూడు లక్షల తొంభై ఆరు వేల ఆరు వందల పది మాత్రమే) ఎన్‌పిఎ: 09 జూలై, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** వేములవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో మరియు జిపి రుద్రారం ఆర్ & ఆర్ కాలనీ పరిధిలలో మరియు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ మండలంలో గ్రామపంచాయతి రుద్రారం, ఆర్ & ఆర్ కాలనీ, శంకెపల్లి రెవెన్యూ గ్రామం వద్ద 756.00 చ.అ.ల ప్లింత్ ఏరియాలో 202.34 చ.మీ.లకు సమానమైన 242.00 చ.గ.ల విస్తీర్ణంతో సర్వే నం.392లో ప్లాట్ నం.924లో ఇం.నం.6-93 గల ఖాళీ స్థలంతో ఆర్‌సిసి ఇల్లు యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** 30-00" వెడల్పు గల ఆర్ & ఆర్ రోడ్డు, **పడమర:** గజ్జెల విష్ణుమూర్తి యొక్క ప్లాట్ నం.871పై ఇం.నం.6-54, **దక్షిణం:** బెజుగం గున్నమ్మ యొక్క ప్లాట్ నం.925పై ఇం.నం.6-94, **ఉత్తరం:** కుంచెం చంద్రయ్య యొక్క ఓపెన్ ప్లాట్ నం.923. | |
| 1) చెంది బిక్షపతి (దరఖాస్తుదారు) 2) చెంది అనురాధ (సహ దరఖాస్తుదారు 1) LAN : S188205000002 / S188209000001 **దరఖాస్తుదారు చిరునామా:** 8-01 8-01 పంగల్ మహబూబ్ నగర్ తెలంగాణ 509120 | 25 జూన్, 2026 11 జూన్, 2026 నాటికి రూ. 23,49,329/- (రూపాయలు ఇరవై మూడు లక్షల నలభై తొమ్మిది వేల మూడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఎ: 08 జూన్, 2026 |
| **సెక్యూర్డ్ ఆస్తి వివరణ :** తెలంగాణ రాష్ట్రం, వనపర్తి టౌన్ & జిల్లా, శ్రీనివాసపూర్ వద్దగల 528.00 చ.అ.ల ఆర్‌సిసితో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా, 75.00 చ.గ.లు లేదా 62.70 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణంతో సర్వే నం.194లోని ఓపన్ ప్లాట్ నం.1 అర్ధభాగం, ఇం.నం.8-60/1 యావత్తు. సరిహద్దులు: ప్రస్తుత మరియు భవిష్యత్ కట్టడాలతో వాటితో కలిపి దిగువ **సరిహద్దులు: తూర్పు:** 20 అడుగుల రోడ్డు, **పడమర:** ఇతరుల ప్లాట్, **దక్షిణం:** ఇతరుల యొక్క ఈ ప్లాట్‌లోని మిగిలిన భాగం, **ఉత్తరం:** ఇతరుల ప్లాట్. | |

**రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు చట్టబద్ధమైన నోటీసు**
రుణగ్రహీతలు / సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరిక జారీ చేయడమైనది ఏమనగా, సదరు ఆస్తిని ఇకపై ఎప్పుడైనా బహిరంగ వేలం లేదా టెండర్ల ద్వారా విక్రయించవచ్చు; కావున, దీనిని 'సెక్యూరిటీ (ఇంట్రెస్ట్) ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002'లోని రూల్ 6, 8 మరియు 9 ప్రకారం జారీ చేసిన నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

తేది : 12.08.2026
ప్రదేశము : తెలంగాణ
సం/- అధీకృత అధికారి
అల్టం క్రెడో హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ACHFL)

# జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారు

- ఎమ్మెల్యే చింత ప్రభాకర్
- సోనియాగాంధీ వచ్చి ప్రచారం చేసినా జగ్గారెడ్డి సంగారెడ్డిలో గెలవడు



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 13 ( నినాదం):** జగ్గారెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని, అబద్ధాలు చెప్పడంలో ఆయనకు ఆస్కార్ అవార్డు ఇచ్చినా తక్కువేనని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల క్రితం జరిగిన ఓ సమావేశం గురించి ఇప్పటికీ పదేపదే చెప్పుకోవడం జగ్గారెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని చింత ప్రభాకర్ అన్నారు. "చచ్చిన బర్రె పది తూముల పాలు ఇచ్చినట్లు గతంలో జరిగిన విషయాలను పదేపదే చెప్పుకోవడం మానుకోవాలి" అని విమర్శించారు. రాహుల్ గాంధీ సభ కోసం రూ. 6.5 కోట్లు అప్పు తెచ్చానని జగ్గారెడ్డి చెబుతున్నారని, తాను ఎన్ని కోట్లు అప్పులు తెచ్చానన్నది సంగారెడ్డి ప్రజలకు ఎందుకు సంబంధమని ప్రశ్నించారు. పార్టీ పెద్దల మెప్పు పొందేందుకే అప్పుల కథలు చెబుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి సంగారెడ్డికి వచ్చిన సమయంలో ప్రభుత్వ హోదా లేని జగ్గారెడ్డికి, ఆయన భార్యకు సీఎం వేదికపై చోటు దక్కకపోవడంతో ఏర్పడిన అసంతృప్తిని హరీష్ రావుపై విమర్శల రూపంలో వ్యక్తం చేస్తున్నారని చింత ప్రభాకర్ అన్నారు.

**పాస్‌పోర్ట్ కేసుపై చింత ప్రభాకర్ వ్యాఖ్యలు**

పాస్‌పోర్ట్ బ్రోకర్ కేసులో హరీష్ రావుకు ఎలాంటి సంబంధం లేదని చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. మానవ అక్రమ రవాణా కేసు దర్యాప్తులో ఆధారాలు లభించడంతో చట్టపరమైన ప్రక్రియలో భాగంగానే కేసు నమోదైందని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలను ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేయవద్దని జగ్గారెడ్డికి సూచించారు. సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా జగ్గారెడ్డి ఉన్న సమయంలో అవినీతి జరిగిందని, పలువురు అధికారులు సస్పెండ్ అయ్యారని, కొందరు జైలుకు వెళ్లారని చింత ప్రభాకర్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో తన నిజాయితీ, పోలీసుల విచారణ గురించి జగ్గారెడ్డి మాట్లాడటం హాస్యాస్పదమన్నారు. లిసంగారెడ్డి మెడికల్ కాలేజీ విషయంలో కూడా జగ్గారెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని చింత ప్రభాకర్ విమర్శించారు. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తాను ఫైల్ పెట్టానని జగ్గారెడ్డి చెబుతున్నారని, అలాంటప్పుడు అప్పుడే ఎందుకు మెడికల్ కాలేజీ తీసుకురాలేకపోయారని ప్రశ్నించారు. 2018 ఎన్నికల ప్రచార సభలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ మేరకు, మాజీ మంత్రి హరీష్ రావు సహకారంతో సంగారెడ్డికి మెడికల్ కాలేజీ మంజూరై, ప్రారంభమైందని చింత ప్రభాకర్ తెలిపారు. కళ్లముందు ఉన్న అభివృద్ధిని కూడా తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తే ప్రజలు నవ్వుకుంటారని అన్నారు.

**తెలంగాణ ఉద్యమంపై తీవ్ర విమర్శలు**

తెలంగాణ ఉద్యమ సమయంలో జగ్గారెడ్డి వైఖరిని కూడా చింత ప్రభాకర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో సమైక్యవాదానికి మద్దతుగా నిలిచిన వ్యక్తి ఇప్పుడు తెలంగాణ అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్, హరీష్ రావు తెలంగాణ కోసం పోరాడుతుంటే జగ్గారెడ్డి అందుకు భిన్నంగా వ్యవహరించారని ఆరోపించారు. 2018లో కేసు నేపథ్యంలో జైలు నుంచి వచ్చిన తర్వాత ప్రజలను కలిసి క్షమాపణలు కోరుతూ తిరిగారని, ప్రజలు జాలితో అవకాశం ఇచ్చారని చింత ప్రభాకర్ అన్నారు. అయితే ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత సంగారెడ్డి అభివృద్ధిని పట్టించుకోలేదని విమర్శించారు. తాను 2018లో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యే ఉంటూ సేవ చేశానని, కేసీఆర్, హరీష్ రావు సహకారంతో సంగారెడ్డిలో వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. సంగారెడ్డి ప్రజలకు తాను ఎప్పుడూ అందుబాటులో ఉన్నానన్నారు. 2023 ఎన్నికల్లో ప్రజలు జగ్గారెడ్డి రాజకీయాలను తిరస్కరించి తనకు అవకాశం ఇచ్చారని చింత ప్రభాకర్ అన్నారు. రాబోయే ఐదేళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటూ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని చెప్పారు. చిల్లర రాజకీయాలు, ప్రతీకార రాజకీయాలు తమకు అవసరం లేదన్నారు.

**"సంగారెడ్డిలో జగ్గారెడ్డి గెలవడం అసాధ్యం"**

జగ్గారెడ్డి ఎన్ని హామీలు ఇచ్చారో చెప్పడానికి మాటలు, రోజులు సరిపోవని చింత ప్రభాకర్ విమర్శించారు. రాహుల్ గాంధీ కాదు కదా, స్వయంగా సోనియా గాంధీ వచ్చి ప్రచారం చేసినా సంగారెడ్డి ప్రజలు జగ్గారెడ్డిని నమ్మే పరిస్థితిలో లేరని వ్యాఖ్యానించారు. సంగారెడ్డి గడ్డపై ఎన్ని రకాల రాజకీయ కార్యక్రమాలు చేసినా తిరిగి గెలిచే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా చిల్లర రాజకీయాలు మానుకుని సంగారెడ్డి అభివృద్ధిపై చర్చకు రావాలని జగ్గారెడ్డికి సవాల్ విసిరారు. పదవుల కోసం అవాకులు, చెవాకులు పేలడం మానుకోవాలని హితవు పలికారు.

**కాసాల బుచ్చిరెడ్డి ఘాటు వ్యాఖ్యలు**

ఈ సమావేశంలో కాసాల బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా గెలవకముందు జగ్గారెడ్డి అనేక హామీలు ఇచ్చారని విమర్శించారు. గల్లీకో ఏటీఎం పెడతానంటూ హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత "మా ప్రభుత్వం లేదు" అని చెప్పారని ఆరోపించారు. అధికారం లేని సమయంలో మెడికల్ కాలేజీ తానే తీసుకొచ్చానని చెప్పడం జగ్గారెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, ప్రజలను ఇతర అంశాల వైపు మళ్లించడం తప్ప సంగారెడ్డి అభివృద్ధి కోసం జగ్గారెడ్డి చేసిందేమీ లేదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, డాక్టర్ శ్రీహరి, మనోహర్‌గౌడ్, కొండల్‌రెడ్డి, కౌన్సిలర్ లు పొన్న రాజేందర్ రెడ్డి , లాడే మల్లేశం, జాఫర్, నాయకులు విష్ణు, కసిని శ్రీకాంత్, లాడే బాలు, అజీమ్ గోవర్ధన్ రెడ్డి వాజిద్ దిలీప్ సంగమేశ్ అఖిల్ తదితరులు ఉన్నారు.


# జర్నలిస్టుల సంక్షేమమే మా ప్రధాన ఎజెండా

- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి
- పటాన్‌చెరులో టీయూడబ్ల్యూజే--ఐజేయూ సర్వసభ్య సమావేశం
- ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు, అక్రిడిటేషన్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్



**పటాన్‌చెరు, ఆగస్టు 13 ( నినాదం):** జర్నలిస్టుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే--ఐజేయూ) పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గ సర్వసభ్య సమావేశం మంగళవారం రామచంద్రాపూర్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, యూనియన్ బలోపేతం, సంక్షేమ కార్యక్రమాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ప్రధాన ఎజెండా అని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. యూనియన్ బలోపేతానికి ప్రతి సభ్యుడు భాగస్వామి కావాలని, జర్నలిస్టుల సమస్యలపై సమష్టిగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యల మధ్య విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం ప్రాధాన్యతతో పరిష్కరించాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించాలని, కుటుంబాలకు ఉపయోగపడే విధంగా ఆరోగ్య కార్డులు అందించాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్నప్పటికీ ఇంకా అక్రిడిటేషన్ కార్డులు అందని జర్నలిస్టులు ఉన్నారని, వారందరికీ నిబంధనల మేరకు కార్డులు మంజూరు చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. చిన్న, మధ్యతరహా పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టులు సహా అన్ని విభాగాల్లో పనిచేస్తున్న పాత్రికేయుల సమస్యలను సమానంగా పరిగణించాలని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టుల మధ్య ఐక్యత ఉంటేనే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. యూనియన్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి జర్నలిస్టుకు అండగా నిలిచేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం విషయంలో సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ఏ.కే. ఫైసల్ మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు యూనియన్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఆరోగ్య కార్డులు, అక్రిడిటేషన్ కార్డులు అందేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు ఐక్యంగా ఉంటేనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, యూనియన్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో , జిల్లా కమిటీ నాయకులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడి తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్, చిన్న, మధ్య తరహా పత్రికల సంఘం, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్, ప్రెస్‌క్లబ్‌ల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు పాల్గొని జర్నలిస్టుల సమస్యలు, సంక్షేమంపై తమ సూచనలు చేశారు.

## ఎస్సీ సెల్ నూతన నాయకులకు నియామక పత్రాలు



**ములుగు జిల్లా ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం):** ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎస్సీ సెల్ నూతనంగా నియమితులైన నాయకులకు నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీమతి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మట్టేవాడ తిరుపతి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులుగా బసారికారి హరికృష్ణ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులుగా పల్లికొండ యాదగిరి, మైప లాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏంపెల్లి వీరస్వామి, జిల్లా కార్యదర్శిగా మూగల చంటి నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన నాయకులు మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పార్టీ పదవులు కల్పించిన మంత్రి సీతక్కతో పాటు జిల్లా, మండల స్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తమకు సహకరించిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, క్రమశిక్షణకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేస్తూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

# ఎరువుల దుకాణంలో విక్రయాలపై నిషేధం

## వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీలు





**మహాముత్తారం, ఆగస్టు 11(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం మండలం మీనాజీపేటలో జయదేవ్ ఆగ్రో ట్రేడర్స్ ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాన్ని మంగళవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేశారు. ఏఓ అనూష ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో పలు అవకతవకలు గుర్తించినట్లు అధికారులు తెలిపారు. దుకాణంలోని రికార్డులు, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లను అధికారులు పరిశీలించారు. బిల్ బుక్స్‌పై మండల వ్యవసాయ అధికారి ధ్రువీకరణ లేకుండానే విత్తనాలు, పురుగుమందుల విక్రయాలు జరిపినట్లు గుర్తించారు. విక్రయాలకు సంబంధించిన ఇన్వాయిస్‌లు సక్రమంగా లేకపోవడంతో పాటు స్టాక్ రిజిస్టర్లు కూడా సక్రమంగా నిర్వహించలేదని అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో జయదేవ్ ఆగ్రో ట్రేడర్స్‌లో విత్తనాలు, పురుగుమందుల క్రయవిక్రయాలను 21 రోజుల పాటు నిలిపివేస్తూ మండల వ్యవసాయ అధికారి జి. అనూష దుకాణం ప్రొప్రైటర్ బొచ్చు సాయికి ఆదేశాలు జారీ చేశారు. తదుపరి ఆదేశాలు వెలువడే వరకు ఎలాంటి కొనుగోళ్లు, అమ్మకాలు నిర్వహించరాదని హెచ్చరించారు. తనిఖీల్లో భాగంగా దుకాణానికి సంబంధించిన లైసెన్స్, బిల్ బుక్స్, స్టాక్ రిజిస్టర్లు, ఇన్వాయిస్‌లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తే మరిన్ని చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు. వ్యవసాయ విస్తరణ అధికారులు ఆర్. ప్రవళిక, ఆర్. శశివర్ధన్, ఏ. శివకృష్ణతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## గర్భిణీల నెలవారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా.... పావంచ పిహెచ్సిలో కలెక్టర్ ఆకస్మిత తనిఖీ

## నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్





**తిమ్మాజిపేట మండలం ఆగస్టు 11 (నినాదం)** తిమ్మాజీపేట మండలంలోని అవంచ గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న వైద్య సేవలు, రోగులకు కల్పిస్తున్న సౌకర్యాలు, మందుల లభ్యత తదితర అంశాలను జిల్లా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి ఏఎంసి వైద్య పరీక్షల కోసం వచ్చిన గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులను, గర్భిణీలకు నిర్వహిస్తున్న నెలవారీ ఏఎంసీ పరీక్షల వివరాలు, ఇప్పటివరకు నిర్వహించిన వైద్య పరీక్షలు, ఆరోగ్య నివేదికలు, వారికి అందుతున్న వైద్య సేవలపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. గర్భిణీల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన వైద్య పరీక్షలు, మందులు, సూచనలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే చికిత్స కోసం ఆరోగ్య కేంద్రానికి వచ్చిన బాలికతో కలెక్టర్ మాట్లాడి ఆమెకు ఉన్న ఆరోగ్య సమస్యల వివరాలను బాలిక తల్లి తో అడిగి తెలుసుకున్నారు. ఆమెకు అందిస్తున్న చికిత్స, వైద్యుల సూచనలు, అవసరమైన మందుల వివరాలపై సంబంధిత వైద్యులను ప్రశ్నించారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల నుంచి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్యులు, వైద్య సిబ్బంది పనిచేయాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందుబాటులో ఉండేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలకు అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే మెరుగైన చికిత్స అందేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను ఓపికగా విని అవసరమైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని మందుల నిల్వలను కలెక్టర్ పరిశీలించారు. అందుబాటులో ఉన్న మందులు, వినియోగిస్తున్న మందులు, అత్యవసర మందుల నిల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరత ఏర్పడకుండా ముందస్తుగా అవసరాలను గుర్తించి సంబంధిత అధికారులకు నివేదించి అవసరమైన మందులను తెప్పించుకోవాలనిసూచించారు. అదేవిధంగా ఆరోగ్య కేంద్రంలో రోజువారీగా నిర్వహిస్తున్న ఓపీ వివరాలు, వైద్య సేవలు పొందుతున్న రోగుల సంఖ్య, అందిస్తున్న చికిత్స తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు. రికార్డులను క్రమపద్ధతిలో నిర్వహించాలని, ప్రతిరోజూ అందుతున్న వైద్య సేవలకు సంబంధించిన వివరాలను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు కీలకమైన వైద్య సేవల కేంద్రాలని, ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించడంలో వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి ఒక్కరికీ అవసరమైన వైద్య సేవలు అందేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట వైద్యులు, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.





## ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**గద్వాల బ్యూరో ఆగస్టు 11( నినాదం)** జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమీపంలో ఉన్న ఈవీఎం గోడౌన్ ను ఈవీఎంల నెలవారి సాధారణ తనిఖీలో భాగంగా మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి సూచించారు. సందర్శనలో భాగంగా తనిఖీ రిజిస్టర్ లలో కలెక్టర్ సంతకాలు చేశారు. ఈ తనిఖీలో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు మంజుల, ఎన్నికల ఉప తహసిల్దార్ ఉదయ్ కిరణ్, ఆర్ఐ వెంకటేశ్వర్ రెడ్డి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ధన్ పాల్ పరామర్శ



**నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 11 (నినాదం)** ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వద్ద ఇటీవల మృతి చెందిన యువకుడు అజీమ్ కుటుంబ సభ్యులను అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పరామర్శించారు. ఆటో నగర్ లోని వారి ఇంటికి వెళ్ళి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూకుటుంబానికి ఆసరాగా నిలిచిన నవయువకుడు మృతి చెందడం బాధాకరమన్నారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ వద్ద ఇరిగేషన్ శాఖ తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడం, లోతట్టు ప్రాంతాలకు అనుమతించకపోవడం చేయాలన్నారు. ఈ అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. అలాగే బాధిత కుటుంబాలకు తన వంతు సహకారం ఉంటుంది అన్నారు. ఎమ్మెల్యే వెంట బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు కైసర్, కార్పొరేటర్లు నాగోల్ల లక్ష్మీనారాయణ, బెల్లాల్ శశాంక్, రాము, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దూరవిద్యను సద్వినియోగం చేసుకోవాలి

## సార్వత్రిక విద్యతో ఉన్నత చదువులకు అవకాశం

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**గద్వాల బ్యూరో ఆగస్టు 11 (నినాదం )** చదువును మధ్యలో ఆపేసిన వారికి తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం దూరవిద్య విధానం ద్వారా తిరిగి చదువుకునే అవకాశాన్ని కల్పిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం (టాస్) 2026-2027 విద్యా సంవత్సరానికి సంబంధించి ఎస్ఎస్ సి, ఇంటర్ లో ప్రవేశాల గోడపత్రికలను జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి విడుదల చేశారు. ఎస్ఎస్ సి లో చేరేందుకు ఆగస్టు 31 నాటికి 14 సంవత్సరాల వయస్సు నిండిన వారు అర్హులని, ఎలాంటి విద్యార్హతలు అవసరం లేదన్నారు. ఇంటర్ కు సంబంధించి ఆగస్టు 31 నాటికి 15 సంవత్సరాల వయస్సు నుండి ఉండాలన్నారు. గుర్తింపు పొందిన బోర్డు నుండి పదవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని లేదా ఇతర బోర్డులలో ఇంటర్ ఫెయిల్ అయిన వారు కూడా అర్హులని తెలిపారు. రెండింటికి గరిష్ఠ వయో పరిమితి లేదన్నారు. టాస్ ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థులు వివిధ విశ్వవిద్యాలయాల ద్వారా ఉన్నత చదువులకు అవకాశం ఉందని తెలిపారు. ఆసక్తి గల వారందరూ మరిన్ని వివరాలకు తమ సమీపంలోని దూర విద్య కేంద్రం సమన్వయకర్తను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. సంబంధిత వెబ్సైట్ ద్వారా ఈనెల 17వ తేదీలోగా, జరిమానాతో ఈనెల 29వ తేదీ వరకు ఆన్లైన్లో ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయలక్ష్మి , టాస్ జిల్లా కోఆర్డినేటర్ సునీతమ్మ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31లోగా సీఎంఆర్ బియ్యం అందించాలి

## నిర్లక్ష్యం వహించిన వెల్లులపై కఠిన చర్యలు తప్పవు.... నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ బి చెన్నయ్య



**నాగర్‌కర్నూల్, ఆగస్టు 11 (నినాదం)** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సిఎంఆర్) కింద ప్రభుత్వం కేటాయించిన ధాన్యాన్ని మర ఆడించి, నిర్దేశిత బియ్యాన్ని ఆగస్టు 31, 2026లోగా ఎఫ్‌సీఐకి అందించాలని కలెక్టరేట్ లో మంగళవారం రైస్ మిల్లర్లతో నిర్వహించిన సమావేశంలో నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ బి చెన్నయ్య రైస్ మిల్లర్లను ఆదేశించారు. కేఎంఎస్ 2024–25కు సంబంధించి మిల్లులకు కేటాయించిన ధాన్యానికి సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని గడువులోగా అందించేందుకు మిల్లర్లు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి మిల్లుకు రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి, వాటి ప్రకారం బియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎంఆర్ బియ్యం కావలసిన పరిమాణంతో పాటు నిర్దేశిత నాణ్యత (ఎఫ్ ఏ క్యూ) ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. ధాన్యం కొరత, జేపీవీలో లోటు వంటి సమస్యలు ఉన్న మిల్లర్ల వివరాలను పరిశీలించి, నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్దేశిత గడువులోగా సీఎంఆర్ బియ్యం అందించకుండా నిర్లక్ష్యం వహించే మిల్లులపై చట్టపరమైన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఓ మొహమ్మద్ అవేజ్ డి ఎం రాజేందర్ రైస్ మిల్ యజమానులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వాహనాలకు నేడు వేలం పాట

## ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం)** కల్వకుర్తి ఎక్సైజ్ శాఖ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను బహిరంగంగా వేలం వేయనున్నట్లు ఎక్సైజ్ శాఖ సి ఐ వెంకట్ రెడ్డి తెలిపారు.నేడు నిర్వహించనున్న ఈ వేలం పాటలో ఆసక్తి ఉన్న వారు ఉదయం 11 గంటలకు పాల్గొని వాహనాలను వేలం ద్వారా కొనుగోలు చేసుకోవచ్చని ఎక్సైజ్ శాఖ సి ఐ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ బహిరంగ వేలంలో స్వాధీనం చేసుకున్న వాహనాలను నిబంధనల ప్రకారం వేలం వేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. వేలం ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వాహనాలను కొనుగోలు చేయదలచిన ఆసక్తి ఉన్న వ్యక్తులు వేలం నిబంధనలు, ఇతర వివరాలను సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులను సంప్రదించి తేలుసుకోవాలని సూచించారు. వేలంలో పాల్గొనే వారు శాఖ నిర్దేశించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



# సాంకేతిక పరిజ్ఞానంతో విద్యార్థులకు మెరుగైన బోధన

## జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్

**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) :** మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ బాలికల జూనియర్ కళాశాలలో జూనియర్ కళాశాల అధ్యాపకులకు రెండవ స్పెల్ రెండు రోజుల ఓరియంటేషన్ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ బుద్ధిరాజ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యనభ్యసిస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనారిటీ విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో బోధన అందించాలని సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే విధంగా అధ్యాపకులు బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవాలని అన్నారు. మారుతున్న విద్యా విధానాలకు అనుగుణంగా అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధనలో భాగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఇప్పటికే మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో శిక్షణ పొందిన రిసోర్స్ పర్సన్స్ ఈ రెండు రోజుల శిక్షణలో అధ్యాపకులకు బోధనా మెళకువలు, ఆధునిక బోధనా పద్ధతులపై శిక్షణ అందిస్తారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అధ్యాపకులు ఈ శిక్షణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, విద్యార్థులకు మరింత మెరుగైన బోధన అందించాలని ఆకాంక్షించారు. శిక్షణ తరగతుల్లో ఫిజికల్ సైన్స్, కామర్స్, బయాలజీ, హిస్టరీ తదితర సబ్జెక్టులకు చెందిన అధ్యాపకులు, జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అధ్యాపకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.


# మృతుడి కుటుంబానికి అండగా ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం)** వెల్దండ మండలం, చేర్యాకర్ గ్రామపంచాయతీకి చెందిన గుడే రాములు కుమారుడు మహేష్ ఇటీవల మృతి చెందిన విషయం గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సింగం విజయ్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు జోగయ్య,మాజీ వైస్ ఎంపీపీ అనిల్ కుమార్,గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసులు,మాజీ సర్పంచులు రామచంద్రయ్య, అంజి నాయక్,మైసయ్య,మాజీ ఎంపీటీసీ భీమయ్య,ఉప సర్పంచ్ కొండల్,మాజీ ఉప సర్పంచ్ నర్సింహా,వెంకటయ్య, అశోక్,అంజి మాస్టర్,వార్డు సభ్యులు కుమారస్వామి, సత్యం, అల్లే సందీప్, రాజు,జజాల రామచంద్రయ్య, వెంకటయ్య, నాగయ్య, జంగయ్య, సాయి,బర్కం గణేష్,దాసు,తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు అండగా జీవిత బీమా

## చెక్కు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉప్పల వెంకటేష్



**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం)** జీవితంలో ఎప్పుడు ఏ అనుకోని సంఘటన ఎదురవుతుందో చెప్పలేని పరిస్థితుల్లో కుటుంబ ఆర్థిక భద్రతకు జీవిత బీమా ఎంతో కీలకంగా మారుతోంది అని బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ అన్నారు.తలకొండ పల్లి మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన తిరుమణి శ్రీనివాస్ గౌడ్ ప్రమాదం లో రెండు సంవత్సరాల క్రితం మరణించడం జరిగింది. మృతుడు శ్రీరామ లైఫ్ ఇన్సూరెన్స్ లో ప్రమాద భీమా సంవత్సర కాలం చెల్లించడం జరిగింది. ఈ సందర్భంగా మృతునికి 35 లక్షల ప్రమాద భీమా మంజూరు కవడంతో శ్రీ రామ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారితో కలిసి కుటుంబ సభ్యులకు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కుటుంబంలో సంపాదించే వ్యక్తికి ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా జీవిత బీమా ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. జీవిత బీమా పాలసీ తీసుకోవడం ద్వారా పాలసీదారుడికి అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించిన సందర్భంలో నిబంధనల మేరకు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందుతుంది. దీంతో పిల్లల విద్య, కుటుంబ అవసరాలు, భవిష్యత్ ఖర్చులు వంటి వాటికి కొంతమేర ఆర్థిక భరోసా లభిస్తుంది అని ప్రస్తుతం వివిధ రకాల జీవిత బీమా పథకాలు అందుబాటులో ఉన్నాయి. ప్రతి ఒక్కరూ తమ ఆదాయం, కుటుంబ అవసరాలు, బాధ్యతలను దృష్టిలో పెట్టుకుని సరైన పాలసీని ఎంచుకోవడం అవసరం. పాలసీ తీసుకునే ముందు ప్రీమియం, బీమా మొత్తం, పాలసీ నిబంధనలు, మినహాయింపులు, క్లెయిమ్ ప్రక్రియ వంటి వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు అని ఉప్పల వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పాపి శెట్టి రామ్,శ్రీరామ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు,స్థానిక బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

## అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీడీవో జి. ముత్యాల రావు



**అశ్వాపురం, ఆగస్టు 11 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పెన్షన్ పథకానికి అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు అశ్వాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) జి. ముత్యాల రావు తెలిపారు. ఆగస్టు 11వ తేదీ నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, కల్లుగీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, డయాలసిస్ రోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అర్హత కలిగిన వారు నిర్ణీత గడువులోగా తమ సమీపంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం లేదా మండల పరిషత్ కార్యాలయంలో దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీవో ముత్యాలరావు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని చేయూత పెన్షన్ పథకం ద్వారా లబ్ధి పొందాలని ఆయన కోరారు.

# వెల్దండ బస్టాండ్‌ను సర్పంచ్‌తో కలిసి పరిశీలించిన డిపో మేనేజర్ శాలిని



**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం)** వెల్దండ బస్టాండ్ అభివృద్ధి లేకపోవడంతో ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ తో కలిసి డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. బస్టాండ్‌లో అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రయాణికులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని కోరారు.అలాగే బస్టాండ్ పరిసరాలను శుభ్రంగా ఉంచడం, ప్రయాణికులకు అవసరమైన సదుపాయాలు ఏర్పాటు చేయడం, బస్సుల రాకపోకలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ ప్రజలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు నిత్యం బస్సులపై ఆధారపడుతున్నందున బస్టాండ్ పునరుద్ధరణ ఎంతో అవసరమని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ పేర్కొన్నారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బస్టాండ్ పునరుద్ధరణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ శాలిని హామీ ఇచ్చినట్లు తెలిపారు. బస్టాండ్ అభివృద్ధితో వెల్దండ ప్రజలకు మరింత మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

### రేణుక ఎల్లమ్మ అమ్మవారిని
# దర్శించుకున్న ఎమ్మెల్యే



**హైదరాబాద్, ఆగస్టు 11 (నినాదం):** హయత్ నగర్ మండల కార్యాలయం ఆవరణలో ఉన్న శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు. ఇట్టి కార్యక్రమంలో హయత్ నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు చెన్నగోని శ్రీధర్ గౌడ్ దేవాలయ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ సహకారంతో జెర్మనీ టెక్నాలజీ తో వాటర్ ట్యాంక్ క్లీనింగ్



**కల్వకుర్తి ఆగస్టు 11 (నినాదం) :** తలకొండపల్లి మండలంలోని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు తలకొండపల్లి మండలంలోనీ రాశీపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో జర్మనీ సాంకేతిక పరిజ్ఞానంతో వాటర్ ట్యాంక్ ను ప్రత్యేక పద్ధతిలో శుభ్రపరిచారు. గ్రామ ప్రజలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా యువజన సంఘం ఉప అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,కాకి శివ,నిమ్మల కిరణ్ , తిక్కల గణేష్ , అర్జున్,యాదగిరి ,కృష్ణయ్య ,ఆధ్వర్యంలో, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వర్షకాలం సందర్భంగా ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టూ పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలి అని సూచించారు. ప్రతి ఒక్కరూ గ్రామంలోని తాగునీటి నిల్వ ట్యాంకును ఆధునిక జర్మన్ టెక్నాలజీతో పూర్తిస్థాయిలో శుభ్రపరచడం వల్ల నీటి నాణ్యత మెరుగుపడి, ప్రజలకు ఆరోగ్యకరమైన తాగునీరు అందుతుందని నిర్వాహకులు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతతో పాటు తాగునీటి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికులు అభినందిస్తూ, ఎల్లప్పుడూ ఆయనకు రుణపడి ఉంటామని రానున్న రోజుల్లో ఆయనకు మా సహాయ సహకారాలు ఉంటాయని వారు అన్నారు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని గ్రామాల్లో కూడా నిర్వహించాలని ఐక్యత ఫౌండేషన్‌ను చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడా మైదానంలో మెరిసిన ప్రత్యేక ప్రతిభ

**ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలు**



**చింతపల్లి, ఆగస్టు 11 (నినాదం):** ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభకు వేదికగా చింతపల్లి భవిత కేంద్రం నిలిచింది. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థులు పోటీల్లో ఎంతో ఉత్సాహంతో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. తమలోని ప్రతిభను చాటుకునే అవకాశం లభించడంతో విద్యార్థుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. వివిధ క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి చీ. అంజయ్య మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం సమగ్ర శిక్ష ప్రధాన లక్ష్యమని తెలిపారు. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీయవచ్చని అన్నారు. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులను ఇతర విద్యార్థులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. క్రీడా పోటీల్లో విద్యార్థుల ఉత్సాహం, పట్టుదల అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీదేవి, సారిక, కిరణ్, బుచ్చిరాములు, అనిత, ప్రకాష్, చి భవిత కేంద్రం రిసోర్స్ పర్సన్స్ వరదచారి, నర్సింహారావు, ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# గుండాల పీహెచ్‌సీలో జిల్లా వైద్యాధికారి తనిఖీ

**సిబ్బంది పనితీరు, వైద్య సేవలు, రికార్డుల పరిశీలన..**



**గుండాల, ఆగస్టు 11 (నినాదం):** గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డా. తుకారాం రాథోడ్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని సిబ్బంది పనితీరు, వివిధ రికార్డులను పరిశీలించారు. అలాగే ఎన్‌హెచ్‌ఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరు ప్రధాన కార్యక్రమాల ద్వారా గుండాల ప్రాంత గిరిజన ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పీహెచ్‌సీలోని ల్యాబ్, వార్డు, ఫార్మసీ, ప్రసూతి గదులను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి.. సిబ్బందికి, గుండాల వైద్యాధికారికి పలు సూచనలు, సలహాలు అందించారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధుల ప్రభావం దృష్ట్యా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మలేరియా, డెంగ్యూ వంటి దోమల ద్వారా వ్యాప్తి చెందే జ్వరాల నివారణకు గ్రామాల్లో ఫీల్డ్ సిబ్బంది విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రతి శుక్రవారం 'డ్రై డే' కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. గుండాల ప్రాంత ప్రజలు మహిళా వైద్యురాలి సేవలు అందుబాటులో ఉండాలని కోరుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే సిఫారసు మేరకు గుండాల పీహెచ్‌సీలో ప్రతి మంగళవారం మహిళా వైద్యురాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు డా. తుకారాం రాథోడ్ తెలిపారు. దీంతో మహిళలకు వైద్య సేవలు మరింత సులభంగా అందుబాటులోకి రానున్నాయని పేర్కొన్నారు. ఈ తనిఖీలో డిప్యూటీ డీఎంహెచ్ఓ, డీఐఓ డా. ప్రతాప్, డా. రామ్‌నాయక్, డా. రిషిత, హెచ్ఈఓ రాంప్రసాద్, సూపర్‌వైజర్ రాజు, భూలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

UNITY Small Finance Bank

## యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

5వ అంతస్తు, టవర్ 1, సీవుడ్స్ గ్రాండ్ సెంట్రల్, సెక్టర్-40, సీవుడ్స్, సీవుడ్స్ దరవె రైల్వే స్టేషన్ పైన, నవి ముంబయి-400706.

### డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("ది యాక్ట్") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ('ది రూల్స్') నిబంధనల క్రింద

సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(లు)లలోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసు(లు)లలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(లు)లను కోరియున్నారు. డిమాండ్ నోటీసు(లు)లను స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకముదారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. అందువలన నిబంధనల ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా ఈ నోటీసు అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(లు)ల సారాంశం దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు) పేరు | డిమాండ్ నోటీసు తేది & మొత్తం | సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి) |
|---|---|---|---|
| 1 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000010478** 1. అర్పుల కృష్ణ, తండ్రి అర్పుల లక్ష్మయ్య 2. విజయలక్ష్మి అర్పుల, తండ్రి ఈశ్వరయ్య సుంకు 3. అర్పుల శ్రీనివాస్, తండ్రి అర్పుల లక్ష్మయ్య క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: 3-42/1, కిష్టారెడ్డిపేట్, పటాన్‌చెరు మండలం, కృష్టారెడ్డిపేట్, మెదక్, సంగారెడ్డి, పటాన్‌చెరు, తెలంగాణ పిన్ 502319. క్ర.సం. 3 కొరకు చిరునామా: 2-79, పటాన్‌చెరు మం॥, కృష్టారెడ్డిపేట్, మెదక్, సంగారెడ్డి, తెలంగాణ, పిన్: 502319. | 02.07.2026 02.07.2026 నాటికి రూ. 75,16,270.00 (రూపాయలు డెబ్బై ఐదు లక్షల పదహారు వేల రెండు వందల డెబ్బై మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | తెలంగాణ, సంగారెడ్డి జిల్లా, అమీన్‌పూర్ మం॥, "కిష్టారెడ్డిపేట్ గ్రా॥" వద్ద ఇక్కడ జతచేయబడిన ప్రణాళికలో చూపిన విధంగా సర్వే నెంలు. 239/A, 241/A, 241/Aa, 241/A1, 241/A2, 241/E1, 241/E2, 243/Ee, 246, 247, 248/A, 248/Aa మరియు 249 లలో మొత్తం 218 చ॥గ॥ల విస్తీర్ణములో 86 చ॥గ॥లు దానికి సమానమైన 71.90 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన 132 చ॥గ॥లు దానికి సమానమైన 110.36 చ॥మీ॥ల విస్తీర్ణము గల నివాస ఖాళీ ప్లాట్ నెం. 35/భాగము మరియు 86 చ॥గ॥లు దానికి సమానమైన 71.90 చ॥మీ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 36/భాగముతో స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 34, **తూర్పు:** ఇతరుల భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం. 37, **పడమర:** 40' వెడల్పు రోడ్డు. |
| 2 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000003112** 1. ఉజ్జయిని మహాకాళి వెజిటబుల్స్ సప్లయర్స్ 2. పటేల్ విశాల్ వర్దన్ తండ్రి పటేల్ మురళీధర్ 3. పటేల్ మహేశ్వరి, తండ్రి పాండు కపాలై క్ర.సం. 1 కొరకు చిరునామా: ఇంటి నెం. 9-2-460/1, రెజిమెంటల్ బజార్, గ్రౌండ్ ఫ్లోర్, క్లాక్ టవర్, హైదరాబాద్, తెలంగాణ, పిన్ 500003. క్ర.సం. 2 & 3 కొరకు చిరునామా: ఇంటి నెం. 9-2-460/1, రెజిమెంటల్ బజార్, మేరీస్ కాలేజ్, హైదరాబాద్, తెలంగాణ, పిన్ 500003. | 02.07.2026 02.07.2026 నాటికి రూ. 61,83,425.00/- (రూపాయలు అరవై ఒక్క లక్షల ఎనభై మూడు వేల నాలుగు వందల ఇరవై ఐదు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మల్కాజ్‌గిరి సర్కిల్ మరియు మం॥ క్రింద గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హనుమాన్‌పేట వద్ద సర్వే నెంలు. 860 మరియు 861 క్రింద 116 చ॥అ॥లు లేదా 97 చ॥మీ॥ల విస్తీర్ణముతో ప్లాట్ నెం. 210 (భాగము) పై 1509 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (ఒక్కొక్క అంతస్తు 754.5 చ॥అ॥లు) కలిగి గ్రౌండ్ మరియు మొదటి అంతస్తులు కలిగిన నివాస ఇంటి నెం. 18-82/5/2 (పిటిఐ నెం. 1170502945) (పాత నెం. 18-82/12/1) గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 210 భాగము, **తూర్పు:** ప్లాట్ నెం. 205, **దక్షిణం:** ప్లాట్ నెం. 209, **పడమర:** 20' వెడల్పు రోడ్డు. |
| 3 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005016076** 1. వి గోల్డ్ జిమ్ 2. సయ్యదా బీబీ ఖదీజా హుస్సేనీ తండ్రి సయ్యద్ షా అలీ హుస్సేనీ 3. షకీరా బేగం, భర్త సయ్యద్ జమాల్ పాషా 4. సయ్యద్ అవేష్ పాషా తండ్రి సయ్యద్ జమాల్ పాషా క్ర.సం. 1 కొరకు చిరునామా: వి గోల్డ్ జిమ్, 3-3-106/4, 4వ అంతస్తు, జికె నెస్ట్ కాంప్లెక్స్, సిరిమల్ల నగర్, హైదర్‌గూడ, అటపుట్, రాజేంద్రనగర్, కెవి రంగారెడ్డి, తెలంగాణ పిన్ 500077. క్ర.సం. 2, 3 & 4 కొరకు చిరునామా: 8-13 మరియు 47/11, మైలార్‌దేవ్‌పల్లి, కాటేదాన్, రాజవేంద్రనగర్, కె వి రంగారెడ్డి, తెలంగాణ పిన్ 500077. | 02.07.2026 02.07.2026 నాటికి రూ. 58,05,675.29/- (రూపాయలు యాభై ఎనిమిది లక్షల ఐదు వేల ఆరు వందల డెబ్బై ఐదు మరియు పైసలు ఇరవై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | తెలంగాణ రాష్ట్రం, నాగర్‌కర్నూల్ జిల్లా, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ, నాగర్‌కర్నూల్ టౌన్ వద్ద సర్వే నెం. 377లో ఆర్‌సిసిలోని 318.88 చ॥గ॥ల విస్తీర్ణముతో 1140.00 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 6-61/2 (పాత ఇంటి నెం. 6-61/1) గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 6-61/1, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 3' సేరి, **పడమర:** 30' వెడల్పు రోడ్డు. |
| 4 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000010130** 1. కావ్య శ్రీ లేడీస్ టైలర్ 2. రవి కుమార్ మాతంగి తండ్రి వెంకటేశ్వరరావు మాతంగి 3. అనురాధ మాతంగి భర్త వెంకటేశ్వరరావు మాతంగి క్ర.సం. 1 కొరకు చిరునామా: 4-9-124, బృందావన్ కాలనీ, బాగ్ హయత్‌నగర్, రంగా రెడ్డి, హైదరాబాద్, తెలంగాణ పిన్ 501505. క్ర.సం. 2 & 3 కొరకు చిరునామా: 4-9-2-ఎస్ఎస్ఎన్/268, షిరిడి సాయి నగర్, వీరన గుట్ట, హయత్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ పిన్ 501505 | 02.07.2026 02.07.2026 నాటికి రూ. 47,82,185.00/- (రూపాయలు నలభై ఏడు లక్షల ఎనభై రెండు వేల నూట ఎనభై ఐదు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | హయత్‌నగర్ సర్కిల్‌లోని జిహెచ్ఎంసి పరిమితులలోని బ్లాక్ నెం. 9, వార్డు నెం. 4 క్రింద, రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, బాగ్ హయత్‌నగర్ గ్రా॥, వీరన్నగుట్ట కాలనీ వద్ద సర్వే నెం. 195/1లో 60 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమిలోని ప్లాట్ నెం. 268 గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 267, **తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** పి. నెం. 255. |
| 5 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005013635** 1. శాంత ఫుట్ వేర్ ప్రతినిధిగా యజమాని కళ్యాణి లోకేష్ 2. కళ్యాణి లోకేష్, తండ్రి వేరప్పా లోకేష్ 3. కళ్యాణి శాంతా దేవి, భర్త కళ్యాణి ఈరప్ప క్ర.సం. 1 చిరునామా: 21-3-852/1/ఏ, బండి కా అడ్డా, శంకర్ కోట, చార్‌కమాన్, సర్కిల్ 3, హైదరాబాద్, తెలంగాణ-500002. క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 4-44, శ్రీ రామ్ కాలనీ, జల్పల్లి, శ్రీ రామ్ రామ్ కాలనీ, బస్ స్టాప్, కె.వి. రంగారెడ్డి, తెలంగాణ-500005 | 01.07.2026 01.07.2026 నాటికి రూ. 9,88,600.00/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల ఆరు వందలు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | రిజిస్ట్రేషన్ ఎస్.ఆర్.ఓ. చంపాపేట్, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, జల్‌పల్లి మున్సిపాలిటీ క్రింద బాలాపూర్ రెవెన్యూ మం॥, జల్‌పల్లి గ్రా॥ వద్ద 60.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 50.16 చ॥మీ॥ల విస్తీర్ణముతో 100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా కలిగిన ఎ.సి.సి. షీట్స్‌తో నెం. 4-44 (పిటిఐఎన్ నెం. 1194001672) గల గృహములోని భాగము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఇంటి నెం. 4-45, **తూర్పు:** ఇంటి నెం. 4-44 భాగము, **దక్షిణం:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 4-43. |
| 6 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005016461** 1. పారిజాతమ్మ ఫ్లోర్ మిల్ అండ్ టైలర్ మరణించిన చట్టపరమైన వారసుడు ద్వారా ప్రతినిధిగా (వడ్ల పారిజాతమ్మ మరణించినారు) 2. వడ్ల పారిజాతమ్మ (మరణించిన) ప్రతినిధిగా ఆమె చట్టపరమైన వారసుడు వడ్ల బాలకృష్ణ 3. వడ్ల బాలకృష్ణ, తండ్రి వడ్ల పద్మయ్య క్ర.సం. 1 చిరునామా: కొత్త 10-81/1, విఘ్నేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001. క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా: కొత్త 10-81/1, (పాత-12-12/2), విఘ్నేశ్వర కాలనీ, మహబూబ్‌నగర్, తెలంగాణ-509001 | 13.07.2026 06.07.2026 నాటికి రూ. 3,84,133.62/- (రూపాయలు మూడు లక్షల ఎనభై నాలుగు వేల నూట ముప్పై మూడు మరియు పైసలు అరవై రెండు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 05.05.2026 | తెలంగాణ, మహబూబ్‌నగర్ జిల్లా, క్రిస్టియన్‌పల్లి హామ్లేట్ వద్ద బ్లాక్ నెం. 10, వార్డు నెం. 14, సర్వే నెం. 108లో 120.00 చ॥గ॥లు లేదా 100.33 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 1 భాగము యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ఖాళీ ప్లాటు, **తూర్పు:** ప్లాట్ నెం. 2, **దక్షిణం:** 18.0 అడుగుల రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 1 భాగము. |
| 7 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000011880** 1. శ్రీ పద్మావతి బిల్డింగ్ మెటీరియల్ సప్లయర్స్ 2. విక్రమసేన రెడ్డి ఏనుగు తండ్రి రామ్ రెడ్డి ఏనుగు 3. ఏనుగు పూజిత రెడ్డి తండ్రి మహిపాల్ రెడ్డి ఆశమ్మగారి క్ర.సం. 1 కొరకు చిరునామా: 9-53/2 నాదర్‌గుల్, రూరల్, సరూర్‌నగర్, రంగారెడ్డి, నా, తెలంగాణ పిన్ 501510. క్ర.సం. 2 & 3 కొరకు చిరునామా: ఇంటి నెం. 1-46, నాదర్‌గుల్, సరూర్‌నగర్, రంగారెడ్డి, నా, తెలంగాణ పిన్ 501510. | 13.07.2026 06.07.2026 నాటికి రూ. 1,01,76,147.20/- (రూపాయలు ఒక కోటి ఒక లక్ష డెబ్బై ఆరు వేల నూట నలభై ఏడు మరియు పైసలు ఇరవై మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ మం॥, నాదెర్‌గుల్ గ్రా॥ వద్ద సర్వే నెం. 75/2 (పాత సర్వే నెం. 75)లో 264 చ॥గ॥లు లేదా 220.73 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 22 గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 21 & 20, **తూర్పు:** ప్లాట్ నెం. 18, **దక్షిణం:** ప్లాట్ నెం. 23, **పడమర:** 66 అడుగుల వెడల్పు రోడ్డు (నాదెర్‌గుల్ నుండి ఆదిబట్ల మెయిన్ రోడ్) |
| 8 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000010881** 1. కాకి జ్ఞానేశ్వర్ గౌడ్ తండ్రి కాకి శ్రీనివాస్ గౌడ్ 2. కాకి శ్రీనివాస్ గౌడ్ తండ్రి కాకి శంకరయ్య గౌడ్ క్ర.సం. 1 & 2 ల కొరకు చిరునామా: 1-45, శేరిగూడ, ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి, నా, తెలంగాణ పిన్ 501510 | 13.07.2026 06.07.2026 నాటికి రూ. 93,04,735.00/- (రూపాయలు తొంభై మూడు లక్షల నాలుగు వేల ఏడు వందల ముప్పై ఐదు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | **షెడ్యూల్ 2 తనఖా ఆస్తి 1:** రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, ఇబ్రహీంపట్నం గ్రా॥, ఖల్సా వద్ద సర్వే నెంలు. 1224/2/2, 1225/2/2 మరియు 1226/9/5/2 లలో 2541 చ॥గ॥లు లేదా 2124.53 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ స్థలం గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** మంకాల రాములు భూమి, **తూర్పు:** మదాస్ ఫ్యామిలీ భూమి, **దక్షిణం:** కాకి జగన్ మోహన్ గౌడ్ భూమి, **పడమర:** రోడ్డు, అదుల్లా రామచంద్రా రెడ్డి & క్యామ శ్రీశైలం. **తనఖా ఆస్తి 2:** ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ క్రింద, రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మం॥, ఇబ్రహీంపట్నం గ్రా॥, శేరిగూడ హామ్లేట్ వద్ద 80 చ॥గ॥లు లేదా 66.88 చ॥మీ॥ల విస్తీర్ణముతో 280 చ॥అ॥ల కంట్రీ ప్లింత్ ఏరియా కలిగిన ఇంటి నెం. 1-45 (ఉత్తర భాగము) (పిటిఐఎన్ నెం. 1178000089) గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** మారిగంటి లక్ష్మారెడ్డికి చెందిన ఆస్తి, **తూర్పు:** మంగలి రాములు ఆస్తి, **దక్షిణం:** కాకి గణేశ్వర్ గౌడ్ కు చెందిన 6' కామన్ ప్యాసేజ్ మరియు కాకి సాయి ప్రసాద్ ఆస్తి, **పడమర:** తాళ్ళ అంజయ్య ఆస్తి. |
| 9 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005013015** 1. శ్రీనివాస ఎంటర్‌ప్రైజెస్ అడ్వర్టైజింగ్ 2. సూరేపల్లి శ్రీనివాస్, తండ్రి సూరేపల్లి నర్సింహా 3. సూరేపల్లి శోభ, తండ్రి నాగలయ్య గోసికా క్ర.సం. 1 చిరునామా: ప్లాట్ నెం. 8, ఇంటి నెం. 4-11-28/8, ఇన్ఫర్మేషన్ కాలనీ, శ్రీ దుర్గా నగర్, ఇంజాపూర్ రోడ్, అన్మగల్, హయత్ నగర్, కె వి రంగారెడ్డి, తెలంగాణ, పిన్ 501505. క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా: 4-11-28/8, ప్లాట్ నెం. 8, శ్రీ దుర్గా నగర్, అన్మగల్, ఇంజాపూర్ రోడ్, హయత్‌నగర్, కెవి రంగారెడ్డి, తెలంగాణ పిన్ 501505 | 13.07.2026 07.07.2026 నాటికి రూ. 90,60,875.59/- (రూపాయలు తొంభై లక్షల అరవై వేల ఎనిమిది వందల డెబ్బై ఐదు మరియు పైసలు యాభై తొమ్మిది మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | తెలంగాణ రాష్ట్రం, హయత్‌నగర్ ఉప జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి పరిధిలోని జిహెచ్ఎంసి లోని హయత్‌నగర్ సర్కిల్, బ్లాక్ నెం. 11, వార్డు నెం. 11 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మం॥, హయత్‌నగర్ గ్రా॥, అన్మగల్ వద్ద సర్వే నెం. 200/6లో 198 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 165.52 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 8 గల స్థిరాస్తి యావదాస్తి. చుట్టూ ఉన్న సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 7, **తూర్పు:** 30 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 15 అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** ప్లాట్ నెం. 9. |
| 10 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005014712** 1. సెవెన్త్ వెబ్ ప్రతినిధిగా కిరణ్ 2. కిరణ్ కుమార్ వజ్రాల తండ్రి వజ్రాల వెంకటప్ప రెడ్డి 3. గౌతమి వజ్రాల భర్త వజ్రాల కిరణ్ కుమార్ క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఫ్లాట్ నెం. 404, జయ క్లాసిక్, 36, 37 సిరి ఎన్‌క్లేవ్, నిజాంపేట్, కెవి రంగారెడ్డి, తెలంగాణ-500090 | 13.07.2026 06.07.2026 నాటికి రూ. 26,52,114.00 (రూపాయలు ఇరవై ఆరు లక్షల యాభై రెండు వేల నూట పద్నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | **షెడ్యూల్ 2 తనఖా ఆస్తి ఎ:** రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, నిజాంపేట గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 233/4లోని భాగములోని 346.89 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం. 36, 102.8 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం. 36/ఏ, 409.45 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం. 37 మరియు 33.64 చ॥గ॥ల విస్తీర్ణం కలిగిన ప్లాట్ నెం. 37/ఏ, మొత్తం 892.78 చ॥గ॥ల విస్తీర్ణము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి భూమి, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** 40' అడుగుల వెడల్పు రోడ్డు, **పడమర:** పొరుగువారి భూమి మరియు 40' అడుగుల వెడల్పు రోడ్డు. **తనఖా ఆస్తి బి:** రంగారెడ్డి జిల్లా, కుత్బుల్లాపూర్ మం॥, నిజాంపేట గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద సర్వే నెం. 233/4లోని భాగములో 892.78 చ॥గ॥లలో 27 చ॥గ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతోపాటు 80 చ॥అ॥లొక కార్ పార్కింగ్ స్థలం కలిగి 1250 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని)తో ప్లాట్ నెంలు. 36, 36/ఏ, 37 మరియు 37/ఏ లపై ఉన్న "శ్రీ జయ క్లాసిక్"లోని నాల్గవ అంతస్తులో గల సగం పూర్తైన ఫ్లాట్ నెం. 404 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్రత్యేక కారిడార్, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్. |
| 11 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000007471** 1. హెచ్ కె జి ఎన్ మటన్ అండ్ చికెన్ సెంటర్ ప్రతినిధిగా షేక్ రఫీక్ 2. షేక్ జిలేక కేరాఫ్ షేక్ రఫీక్ 3. షేక్ రఫీక్ తండ్రి లేట్ జహంగీర్ క్ర.సం. 1 చిరునామా: సర్వే నెం. 325 & 326, వెజిటబుల్ మార్కెట్, మున్సిపల్ ఆఫీస్ లేన్, యాదాద్రి భువనగిరి, మున్సిపల్ కార్యాలయము, నల్గొండ, తెలంగాణ, తెలంగాణ-508252. క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 1-51, తాళ్ళసింగారం, చౌటుప్పల్, యాదాద్రి భువనగిరి, ప్రభుత్వ పాఠశాల, నల్గొండ, తెలంగాణ-508252. | 13.07.2026 07.07.2026 నాటికి రూ. 18,17,360.00 (రూపాయలు పద్దెనిమిది లక్షల పదిహేడు వేల మూడు వందల అరవై మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | రిజిస్ట్రేషన్‌జిల్లా నల్గొండ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా చౌటుప్పల్ క్రింద, జిల్లా పరిషత్: యాదాద్రి భువనగిరి, మండల పరిషత్: చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మం॥, తాళ్ళసింగారం గ్రా॥ వద్ద మొత్తం ఏరియా: 196.66 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 164.40 చ॥మీ॥ల (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ ప్రదేశం ఏరియా కలుపుకొని)తో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్‌సిసి రూఫ్‌తో కవర్‌చేయబడి 476 చ॥అ॥ల బిల్టప్ ఏరియా, ఆర్‌సిసి రూఫ్ మరియు ఇటుక గోడలతో నిర్మించబడిన పిటిఐఎన్ నెం. 1256400055, ఇంటి నెం. 1-51 యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** 14' వెడల్పు రోడ్డు, **తూర్పు:** నాళ్ళ సత్తయ్య ఇల్లు, **దక్షిణం:** జంపాల కృష్ణ ఇల్లు, **పడమర:** దొనకొండ చంద్రయ్య ఇల్లు. |
| 12 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005015223 & USFBHYDLOAN000005008041** 1. ఆక్సీ విజన్ హోమ్ కేర్ 2. మిన్హాజ్ ఉల్లా ఖాన్ తండ్రి ఫరీద్ ఉల్లా ఖాన్ 3. అయేషా సిద్దిక్వా తండ్రి మొహమ్మద్ ఫకృద్దీన్ క్ర.సం. 1 చిరునామా: డి-23, పి అండ్ టి కాలనీ, సన్ సిటీ, రంగారెడ్డి, హైదరాబాద్, తెలంగాణ, పిన్ 500001. క్ర.సం. 1 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 5-4, దర్గా ఖలీజ్ ఖాన్, కిస్మత్‌పూర్, విటిసి, రాజేంద్రనగర్, పోస్ట్ డాన్ బాస్కోనగర్, రంగారెడ్డి, ఖలీజ్ ఖాన్ దర్గా దగ్గర, హైదరాబాద్, తెలంగాణ, పిన్ 500086. | 14.07.2026 13.07.2026 నాటికి రూ. 74,19,785.60 (రూపాయలు డెబ్బై నాలుగు లక్షల పంతొమ్మిది వేల ఏడు వందల ఎనభై ఐదు మరియు పైసలు అరవై మాత్రమే) & రూ. 69,23,353.00/- (రూపాయలు అరవై తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల యాభై మూడు ఎన్‌పిఏ తేది: 02.06.2026 | తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, గండిపేట మం॥, కిస్మత్‌పూర్ క్రింద, దర్గా ఖలిజ్ ఖాన్ గ్రా॥ వద్ద 688.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 575.1 చ॥మీ॥ల విస్తీర్ణము గ్రామ కంఠం లోపల 1220.00 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (ఆర్‌సిసి)తో నెం. 5-4 గల గృహము స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** పొరుగువారి ప్లాట్, **తూర్పు:** 20'-0" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 20'-0" వెడల్పు రోడ్డు, **పడమర:** దర్గా సరిహద్దు. |
| 13 | రుణ ఖాతా నెం(లు). **USFBWARLOAN000005007280** 1. భద్రు పౌల్ట్రీ ఫామ్ ప్రతినిధిగా యజమాని బోడ భద్రు 2 బోడ భద్రు తండ్రి బోడ వెంకన్న 3. భూక్య స్వాతి భర్త బోడ భద్రు 4. బోడ వలి భర్త వెంకటి క్ర.సం. 1 చిరునామా: 75/ఏఏ/1, గుండెంగ, గూడూరు, మహబూబాబాద్, వరంగల్, తెలంగాణ -506332. క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా: 9-75, అమ్రు తాండా, గూడూరు మం॥, వరంగల్, వాటర్ ట్యాంకు దగ్గర, వరంగల్, తెలంగాణ-506332. క్ర.సం. 4 చిరునామా: 9-75, బస్టాప్ దగ్గర, వరంగల్, తెలంగాణ-506332. | 17.07.2026 17.07.2026 నాటికి రూ. 27,25,714.00 (రూపాయలు ఇరవై ఏడు లక్షల ఇరవై ఐదు వేల ఏడు వందల పద్నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 03.12.2023 | జిల్లా రిజిస్ట్రార్ మహబూబాబాద్, సబ్ రిజిస్ట్రార్ గూడూరు కార్యాలయ పరిమితులలోని మహబూబాబాద్ జిల్లా, గూడూరు మం॥, గుండెంగ గ్రా॥ వద్ద సర్వే నెం. 75/^B/1 లో ఎ. 1.00 గుంటలు లేదా 0.40 హెక్టార్లు దానికి సమానమైన 4840 చ॥గ॥ల విస్తీర్ణము గల వ్యవసాయేతర భూమి ఆస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): **ఉత్తరం:** బానోతు మంద్య ఖాళీ భూమి, **దక్షిణం:** బోడ భద్రు సింగ్ ఖాళీ భూమి, **తూర్పు:** బోడ రాజ్య ఖాళీ భూమి, **పడమర:** బోడ వాలి ఖాళీ భూమి. |
| 14 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000008104** 1. కర్రె ఫార్మసీ 2. కమ్మరి కార్తీక్ తండ్రి సత్యనారాయణ కమ్మరి 3. అముల లత తండ్రి యాదగిరి అముల 4. కులకర్ణి అనిల్ రావు తండ్రి రంగారావు కులకర్ణి క్ర.సం. 1 చిరునామా: సర్వే నెం. 205, 206లోని ప్లాటు, మంజీరనగర్, ప్రభుత్వ ఐటిఐ దగ్గర, సంగారెడ్డి (మం॥), (గ్రా॥) సంగారెడ్డి, తెలంగాణ, పిన్ 502001. క్ర.సం. 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 9-33, గ్రామ పంచాయతీ ప్రక్కన, సంగారెడ్డి మం॥ ఇస్మాయిల్‌ఖాన్‌పేట మెదక్, సంగారెడ్డి, గ్రామపంచాయతీ, తెలంగాణ, పిన్ 502296. క్ర.సం. 4 చిరునామా: ఇంటి నెం. 10-26/42, టీచర్స్ కాలనీ, కొండాపూర్ మం॥ మల్కాపూర్ సంగారెడ్డి, తెలంగాణ పిన్ 502295. | 17.07.2026 02.07.2026 నాటికి రూ. 52,13,121.00 (రూపాయలు యాభై రెండు లక్షల పదమూడు వేల నూట ఇరవై ఒక్కటి మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2026 | తెలంగాణ రాష్ట్రం, సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి టౌన్ మరియు మం॥ పరిమితులలోని మున్సిపల్ సిటీ క్రింద సంగారెడ్డి, కల్వకుంట, మంజీర నగర్ వద్ద సర్వే నెం. 207/1లో 100 చ॥గ॥లు లేదా 83.6 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4/భాగము బి పై నిర్మించబడిన ఆర్‌సిసితో రూఫ్ కవర్‌చేయబడి 690 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో పిటిఐఎన్ నెం. 1112012500, ఇంటి నెం. 4-8-88/4 గల స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** రోడ్డు, **తూర్పు:** ఇతరుల ప్లాటు, **దక్షిణం:** ఎం.వై. ప్రభాకర్ ప్లాటు, **పడమర:** ప్లాట్ నెం. 4 భాగమె ఎ. |
| 15 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDLOAN000005017323** 1. వీరభద్ర ట్రేడర్స్ ప్రతినిధిగా దాని యజమాని గడ్డం ప్రదీప్ యాదవ్ 2. గడ్డం ప్రదీప్ యాదవ్ తండ్రి జి పాపయ్య యాదవ్ 3. బొల్లమైన విద్యా (సహ-రుణగ్రహీత) భర్త గడ్డం ప్రదీప్ యాదవ్. క్ర.సం. 1 చిరునామా: డి.నెం. 1-3-1027/1, మర్రిఓట్ హోటల్ వెనుకవైపు, కవాడిగూడ, సర్కిల్ 15, హైదరాబాద్; తెలంగాణ, పిన్: 500080. క్ర.సం. 2 చిరునామా: ప్లాట్ నెం. 34, జివెల్ యాదవ్ నగర్, సాయిబాబా కాలనీ, సీతారాంపురం, తిరుమలగిర్, సెయింట్ పీటర్స్ హై స్కూల్ ఎదురుగా, హైదరాబాద్, తెలంగాణ, పిన్: 500011. క్ర.సం. 3 చిరునామా: ప్లాట్ నెం. 34, జివెల్ యాదవ్ నగర్, సీతారాంపూర్, న్యూ బోయిన్‌పల్లి, సికింద్రాబాద్, సెయింట్ పీటర్స్ హై స్కూల్ ఎదురుగా, హైదరాబాద్, పిన్: 500011. | 17.07.2026 17.07.2026 నాటికి రూ. 1,51,33,663.00 (రూపాయలు ఒక కోటి యాభై ఒక్క లక్షల ముప్పై మూడు వేల ఆరు వందల అరవై మూడు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.02.2025 | తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, కవాడిగూడ వద్ద 54 చ॥గ॥లు లేదా 45.14 చ॥మీ॥ల విస్తీర్ణముతో గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా 486 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా 486 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో మున్సిపల్ నెం. 1-3-184 & 1-2-186 గల గృహము స్థిరాస్తి యావదాస్తి. సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం): **ఉత్తరం:** ఇంటి నెం. 1-3-187, **దక్షిణం:** ఇంటి నెం. 1-3-185, **తూర్పు:** 20' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇంటి నెం. 1-3-184 (భాగము). **షెడ్యూల్ 3 తనఖా ఆస్తి-బి:** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, ప్రస్తుతం కొత్తగా ఏర్పడిన అల్వాల్ మం॥, రంగారెడ్డి జిల్లా, అప్పుడు మల్కాజ్‌గిరిమం॥, అల్వాల్ సర్కిల్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, అల్వాల్& రగా॥, శ్రీ వెంకటేశ్వర నగర్ వద్ద సర్వే నెం. 407లో 111.11 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 92.88 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 35 భాగము (ఉత్తరం వైపు) పై ఉన్న 800 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో గ్రౌండ్ ఫ్లోర్, 800 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో మొదటి అంతస్తు మరియు హెడ్ రూమ్ 150 చ॥అ॥లు, మొత్తం ప్లింత్‌ఏరియా 1750 చ॥అ॥లతో పిటిఐఎన్ నెం. 1160138443 (పాత ఇంటి నెం. 1-30/35 భాగము), నెం. 1-30-400/2/1 గల నివాస గృహము యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ప్లాట్ నెం. 32, **దక్షిణం:** ప్లాట్ నెం. 35 భాగము (దక్షిణం వైపు), **తూర్పు:** ప్లాట్ నెం. 36 భాగము, **పడమర:** 25'-0" వెడల్పు రోడ్డు. |
| 16 | రుణ ఖాతా నెం(లు). **USFBWARLOAN000005006400 & USFBWARLOAN000005013580** 1. ఓం సాయి రామ్ పౌల్ట్రీ ఫామ్స్ ప్రతినిధిగా యజమాని పోలేపల్లి అమరేందర్ 2. అమరేందర్ పోలేపల్లి తండ్రి శ్రీనివాస్ రెడ్డి పోలేపల్లి 3. నల్ల దిలిష భర్త పోలేపల్లి అమరేందర్ క్ర.సం. 1, 2 & 3ల కొరకు చిరునామా: ఇంటి నెం. 3-130, కొత్తగట్టు, సింగారం, శ్యాంపేట, హన్మకొండ, వరంగల్, తెలంగాణ-506319. | 23.07.2026 20.07.2026 నాటికి రూ. 1,24,96,768.00 (రూపాయలు ఒక కోటి ఇరవై నాలుగు లక్షల తొంభై ఆరు వేల ఏడు వందల అరవై ఎనిమిది మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2024 | జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పర్కాల్ మరియు జిల్లా రిజిస్ట్రార్ హనుమకొండ రిజిస్ట్రేషన్ అధికారి పరిధిలోని హనుమకొండ జిల్లా, సాయంపేట మం॥, సింగారం (కొత్తగట్టు) రెవెన్యూ గ్రా॥ వద్ద కొత్త గట్టు సింగారం రెవెన్యూ గ్రా॥లోని సర్వే నెం. 114/ఏ/1/1/1లో 3630.00 చ॥గ॥లు (లేదా) 3035.14 చ॥మీ॥ల విస్తీర్ణముతో ఖాళీ భూఇమి యావదాస్తి. సరిహద్దులు: **ఉత్తరం:** ఇతరుల భూమి, **తూర్పు:** 60 అడుగుల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇతరుల భూమి, **పడమర:** ఇతరుల భూమి. |
| 17 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000012980** 1. కృష్ణమనేని శ్రీనివాస్ రావు తండ్రి శేషగిరి రావు కృష్ణమనేని 2. కృష్ణమనేని సంధ్య భర్త కృష్ణమనేని శ్రీనివాస్ రావు 3. కృష్ణమనేని శ్రావ్య తండ్రి కృష్ణమనేని శ్రీనివాస్ రావు క్ర.సం. 1, 2 & 3 ల కొరకు చిరునామా: ఇంటి నెం. 6-56/1, మచ్చవరం, మెదక్, ఏజివిపి బ్యాంక్ దగ్గర, తెలంగాణ-502109. | 23.07.2026 23.07.2026 నాటికి రూ. 1,01,67,703.64 (రూపాయలు ఒక కోటి ఒక లక్ష అరవై ఏడు వేల ఏడు వందల మూడు మరియు పైసలు అరవై నాలుగు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 03.07.2026 | **షెడ్యూల్ 2 తనఖా ఆస్తి-1** సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మెదక్, తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా మరియు మం॥, రాయలమడుగు గ్రా॥లోని హామ్లేట్, మాచవరం గ్రా॥ వద్ద ఆర్‌సిసి భవనము బిల్టప్ ఏరియా 661.95 చ॥అ॥లు లేదా 73.55 చ॥గ॥లు దానికి సమానమైన 61.49 చ॥మీ॥లు, ఖాళీ స్థలం ఏరియా 2038.05 చ॥అ॥లు లేదా 226.45 చ॥గ॥లు దానికి సమానమైన 189.34 చ॥మీ॥లు, మొత్తం ఏరియా విస్తీర్ణము 2700.00 చ॥అ॥లు లేదా 300.00 చ॥గ॥లు దానికి సమానమైన 250.83 చ॥గ॥లతో గ్రామపంచాయతీ ఇంటి నెం. 6-56 గల ఖాళీ స్థలం మరియు ఆర్‌సిసి భవనము యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): **ఉత్తరం:** యజమాని ఖాళీ స్థలం, **తూర్పు:** యజమాని ఖాళీ స్థలం, **దక్షిణం:** యజమాని ఖాళీ స్థలం, **పడమర:** యజమాని ఖాళీ స్థలం నుండి సిసి రోడ్డు వరకు. **తనఖా ఆస్తి-2:** సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మెదక్ మరియు రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా మెదక్, తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా మరియు మం॥, రాయలమడుగు, మాచవరం గ్రా॥, రెవెన్యూ గ్రా॥ వద్ద ఎం.టైల్స్ రూమ్ బిల్టప్ ఏరియా 90.00 చ॥అ॥లు లేదా 10.00 చ॥గ॥లు దానికి సమానమైన 8.36 చ॥మీ॥లు మరియు ఖాళీ స్థలం ఏరియా 3942.69 చ॥అ॥లు లేదా 438.07 చ॥గ॥లు దానికి సమానమైన 366.27 చ॥మీ॥లు, మొత్తం ఏరియా విస్తీర్ణము 4032.69 చ॥అ॥లు లేదా 448.07 చ॥గ॥లు దానికి సమానమైన 374.63 చ॥మీ॥లతో గ్రామ పంచాయతీ ఇంటి నెం. 3-53 గల ఖాళీ స్థలం & ఎం.టైల్స్ రూము యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): **ఉత్తరం:** ఇతరుల యొక్క ఖాళీ భూమి, **తూర్పు:** ఇతరుల యొక్క ఖాళీ భూమి, **దక్షిణం:** గ్రహీత ఇల్లు, **పడమర:** రోడ్డు. |
| 18 | రుణ ఖాతా నెం(లు). **USFBHYDMSME000001106** 1. జె. కిషోర్ 2. జె భారతి క్ర.సం. 1 చిరునామా: ఇంటి నెం. 22-185/2/1, ప్లాట్ నెం. 17/బి, రాఘవేంద్ర కాలనీ, రాళ్ళగూడ, శంషాబాద్, రంగారెడ్డి, తెలంగాణ, 501218. క్ర.సం. 2 కొరకు చిరునామా: ఇంటి నెం. 22-185/2/1, ప్లాట్ నెం. 17/బిరాఘవేంద్ర కాలనీ, రాళ్ళగూడ, శంషాబాద్, రంగారెడ్డి, తెలంగాణ-501218. | 23.07.2026 21.07.2026 నాటికి రూ. 52,04,044.96 (రూపాయలు యాభై రెండు లక్షల నాలుగు వేల నలభై నాలుగు మరియు పైసలు తొంభై ఆరు మాత్రమే) ఎన్‌పిఏ తేది: 02.06.2024 | రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ గ్రా॥ మరియు మున్సిపాలిటీ, రాళ్ళగూడ వద్ద వార్డు మరియు బ్లాక్ నెం. 22తో కవర్‌చేయబడిన సర్వే నెం. 231లో 105 చ॥గ॥లు లేదా 87.86 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 17/బి పై 945 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్, 945 చ॥అ॥ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా, మొత్తం ప్లింత్ ఏరియా: 1890 చ॥అ॥లు, ఆర్‌సిసి రూఫ్‌తో కవర్ చేయబడిన ఇంటి నెం. 22-185/2/1 (పిటిఐఎన్ నెం. 1199504477) యావదాస్తి. సరిహద్దులు (తనఖా/సేల్ డాక్యుమెంట్ ప్రకారం): **ఉత్తరం:** రోడ్డు, **తూర్పు:** వై. యాదమ్మ ఇల్లు, **దక్షిణం:** పొరుగువారి మరియు ఎం. హనుమంతు ఇల్లు, **పడమర:** జె. నారాయణ ఇల్లు. |

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు అనుగుణంగా అందులో తెలిపిన డిమాండ్ చేసిన మొత్తాన్ని మరియు విడిపించుకునే తేదీ వరకు వర్తించు వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ చార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత(లు) తమ యొక్క సెక్యూర్డ్ స్థిరాస్తులను సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **USFBL** కంపెనీ వద్ద తనఖా పెట్టి రుణము పొందియున్నారని గమనించగలరు. రుణగ్రహీత(లు) నిర్ణీత సమయములో బకాయి మొత్తం తిరిగి చెల్లించడములో విఫలమైనచో **USFBL** తమకు రావలసిన రుణ బకాయి మొత్తమును వసూలు చేసుకొనటానికి చట్టములోని సెక్షన్ 13(4) క్రింద గల అధికారాలను ఉపయోగించుకొని తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ స్థిరాస్తులను స్వాధీనము చేసుకొనడానికే పరిమితం కాకుండా అట్టి ఆస్తులను అమ్మడం ద్వారా బదిలీ చేయడానికి లేదా చట్టములోని ఏ ఇతర మార్గాన్నైన అనుసరించడానికి అధికారం కలిగి ఉంటుంది. అంతేకాకుండా సదరు ఆస్తి అమ్మడానికి లేదా బదిలీకి ముందే సెక్యూర్డ్ ఆస్తి(ల)ను **అటాచ్ మరియు/లేదా సీలు** చేయుటకు **USFBL** అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత తనఖాపెట్టిన ఆస్తుల విలువ **USFBL** వారికి చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి సరిపోకపోతే మిగిలిన బకాయిలను రాబట్టుకొనుటకు విడి చట్ట పరమైన చర్యలను ప్రారంభించుటకు **USFBLకు** హక్కు కలదు. ఈ పరిష్కారం ఏదేని ఇతర చట్టం క్రింద **USFBLకి** లభించు అన్ని ఇతర పరిష్కారాలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద రుణగ్రహీత(ల) అప్రమత్తతను ఆహ్వానించడమైనది. తదుపరిగా చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద **USFBL** వారి ముందస్తు వ్రాత పూర్వక అనుమతి లేకుండా సెక్యూర్డ్ ఆస్తి(ల)లో దేనినైన డిస్పోజింగ్ చేయుట, సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం ద్వారా బదిలీ చేయుట, లీజుకు ఇచ్చుట లేదా ఇతరత్రా (సాధారణ కార్యకలాపాలు మినహా) వ్యవహరించుట నుండి రుణగ్రహీత(లు) నిషేధించబడినారు/నిరోధించబడినారు. పై విషయాలను పాటించనట్లయితే సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హులు. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభించును మరియు రుణగ్రహీత(లు) కోరినట్లయితే వారు సాధారణ కార్యాలయ పనివేళలలో ఏదేని పనిదినమున దిగువ సంతకందారు నుండి వాటిని పొందవచ్చును.

ప్రదేశం: తెలంగాణ
తేది: 12.08.2026

సం/-
అధీకృత అధికారి,
యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

# గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో 'మన ఎమ్మెల్యే-మన బడి' ప్రారంభం..!

**ఏకలవ్య పాఠశాల వేదికగా ఎమ్మెల్యే హెచ్చరిక..!**
**విద్యాయాత్ర 'కు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే..**

**దమ్మపేట, ఆగస్టు 11(నినాదం):** అశ్వారావుపేట నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడమే ధ్యేయంగా అశ్వారావుపేట శాసనసభ్యుడు జారె ఆదినారాయణ సరికొత్త అడుగులు వేస్తున్నారు. మంగళవారం గండుగులపల్లి గ్రామంలోని తెలంగాణ ఏకలవ్య నమూనా నివాస పాఠశాలను సందర్శించి, విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిచ్చేలా వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. 'నేను సైతం చేయూత విద్యా అభివృద్ధి' పిలుపులో భాగంగా, అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందించిన "ఎమ్మెల్యే విద్యాయాత్ర - మన ఎమ్మెల్యే మన బడి" అనే నూతన కార్యక్రమాన్ని గండుగులపల్లి గ్రామంలో అధికారికంగా ప్రారంభించారు.

**మత్తుకు దూరం - చదువుకు ప్రాధాన్యత:** ఈ క్రమంలో పోలీస్ అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహించిన 'మత్తు పదార్థాల వ్యతిరేక వారోత్సవాల' అవగాహన సదస్సులో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర అత్యంత కీలకమని స్పష్టం చేశారు. "మత్తు రహిత అశ్వారావుపేట" నిర్మాణానికి ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ.. ఉన్నత ఆశయాలు, నాణ్యమైన చదువు, క్రీడలు, సృజనాత్మకతపై దృష్టి సారించాలని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంచేందుకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.




**సౌకర్యాల పరిశీలన.. అధికారులకు ఆదేశాలు:**
కేవలం ఉపన్యాసాలకే పరిమితం కాకుండా, ఎమ్మెల్యే స్వయంగా పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధనా విధానాన్ని, విద్యా ప్రమాణాలను నిశితంగా పరిశీలించారు. తరగతి గదులు, వసతి గృహాలు, తాగునీటి వ్యవస్థ, మరియు ఇతర మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే జారే సామాన్యుడిలా విద్యార్థుల మధ్య కూర్చుని ఆత్మీయంగా టిఫిన్ చేశారు. భోజన నాణ్యతను స్వయంగా పరిశీలిస్తూ, విద్యార్థుల సమస్యలు, చదువు ఎలా సాగు తోంది, భవిష్యత్తు ఆశయాల గురించి అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గం లోని ప్రతి ప్రభుత్వ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సిఐ నాగరాజు, స్థానిక సర్పంచ్ ఇదప్పు, డిప్యూటీ ట్రైని కలెక్టర్‌డమద్దినేని మురళి, ఎంపీడీవో రవీంద్ర రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జగపతి రావు, వృత్త నిరీక్షకుడు నాగరాజు, ఉప నిరీక్షకుడు రాజేష్, మాజీ సర్పంచ్ మడకం రాజేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కాక రమేష్, స్థానిక ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారి, ఇతర అధికారులు, పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎవరి కోసం వీరి ఆందోళనలు ?

పార్లమెంట్ సమావేశాలు ఆందోళనలో కొనసాగడం లేదు. విపక్షాలు వెల్‌లోకి దూసుకుని రావడం..ప్లకార్డులు ప్రదర్శించడం..వాయిదా పడడం షరామామూలుగా మారింది. ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు తమ ఆందోళనలతో ప్రజలను అవమానపరుస్తున్నారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావించకుండా తాము పట్టిన కుందేటికి మూడేకాళ్లు అన్న చందంగా అమిత్ షా క్షమాపణలు చెప్పలని అనడమో లేదా, ప్రధాని క్షమాపణలు చెప్పాల్సిందేనన్న డిమాండ్‌తో ఆందోళన చేస్తున్నారు. మంగళవారం కూడా లోక్‌సభ ప్రారంభం కాగానే ఇదే తరహా డ్రామా నడిచింది. పార్లమెంట్‌కు ఎన్నికైనవారు తాము ప్రజలకు జవాబుదారీ అన్నది మరిచి పోతున్నారు. నీట్ పేపర్ లీక్‌కు నిరసనగా విద్యార్థులు గత నెలలో చేపట్టిన చలో పార్లమెంటు ర్యాలీపై పోలీసుల బలప్రయోగంతో ఢిల్లీ రణరంగమైన ఉదంతాన్ని ఆసారా చేసుకుని అదేపనిగా పార్లమెంటులో గందరగోళం చేస్తున్నారు. సభ వాయిదా పడగానే బయటకు వచ్చి ఆందోళన చేస్తున్నారు. తాజాగా మంగళవారం అధికార ఎన్‌డిఎ ఎంపిలు కూడా విపక్షాల తీరును నిరసిస్తూ ఆందోళనకు దిగారు. వారు కూడా విపక్షాల తీరుపై ప్లకార్డులు ప్రదర్శించారు. ఇలా పోటాపోటీగా సభలో చర్చలు సాగాలి. కానీ సభను స్తంభింపచేయడమే పనిగా పెట్టుకుంటే ప్రజలు ఏం కావాలి. జార్ఖండ్‌లో కూడా ఢిల్లీ జంతర్‌మంతర్ ఘటననే రిపీట్ అయ్యింది. దీనిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. జంతర్‌మంతర్ ఘటన మరువకముందే.. ఝార్ఖండ్ రాజధాని రాంచీలో సోమవారం అలాంటి పరిణామం చోటుచేసుకుంది. ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలను నిరసిస్తూ అసెంబ్లీని ముట్టడించేందుకు ఝార్ఖండ్ విద్యార్థులు, ఉద్యోగార్థులు చేపట్టిన ర్యాలీ తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వారిని నిలువరించేందుకు పోలీసులు జల ఫిరంగులను ప్రయోగించారు. లాఠీఛార్జి కూడా చేశారు. దీంతో అనేక మంది గాయపడ్డారు. వారిలో పలువురు విద్యార్థినులూ ఉన్నారు. కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న ఝార్ఖండ్ ముక్తిమోర్చా (జేఎంఎం) నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాల్లో అక్రమాలపై విద్యార్థులు, ఉద్యోగార్థులు 17 రోజులుగా ఆందోళన చేస్తున్నారు. కానీ వారిని ఏనాడు రాహుల్, ప్రియాంకలు వెళ్లి పరామర్శించలేదు. ఇండియా కూటమి నేతలు ఎవ్వరూ జార్ఖండ్ గురించి మాట్లాడం లేదు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్ లీక్‌ను నిరసిస్తూ రాంచీలో అసెంబ్లీని ముట్టడించేందుకు వారు సోమవారం వేలాదిగా తరలివచ్చారు. పటిష్ఠ భద్రతా ఏర్పాట్లను దాటుకుంటూ.. శాసనసభకు దాదాపు 200 వి□టర్ల దూరం వరకు దూసుకొచ్చారు. వారిని నియంత్రించేందుకు పోలీసులు బాష్పవాయు గోళాలు, జలఫిరంగులు ప్రయోగించారు. లాఠీఛార్జి చేశారు. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలకు వ్యతిరేకంగా 9 రోజులుగా నిరాహార దీక్ష చేస్తున్న జేఎల్‌కేఎం నేత దేవేంద్రనాథ్ మహతో.. అంబులెన్సులో ఉండి అసెంబ్లీ ముట్టడి ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన ఝార్ఖండ్ మాజీ సీఎం శిబూ సోరెన్ చిత్రపటాన్ని చేతిలో పట్టుకొని కనిపించారు. తమ గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో ప్రస్తుతం చర్చలు జరపబోమని మహతో స్పష్టం చేశారు. ర్యాలీ అనంతరం ఆయన ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో ఆసుపత్రిలో చేర్పించారు. ఉద్రిక్తతల కారణంగా అసెంబ్లీ మధ్యాహ్నమే వాయిదా పడింది. నిజంగానే సమస్యలపై చిత్తశుద్ధి ఉంటే అసెంబ్లీలో హేమంత్ సోరెన్ ప్రకటన చేయాలి. ప్రకటన చేసేలా ఇండియా కూటమి నేతలు రాయబారం నడపాలి. ఢిల్లీ జంతర్‌మంతర్ ఎలాగో ఇక్కడా అలాగే పోలీసులు వ్యవహరించారు. శాంతిభద్రతలు మాకేంటని వారు మిన్నకుంటే అసెంబ్లీ వైపు ఆందోళనకారులు దూసుకుని వచ్చేవారు. లాఠీఛార్జ్ చేయవద్దని లేదా చేయాలని పోలీసులకు ఎవ్వరూ చెప్పరు. తమ విధులను నిర్వహించే పోలీసులను తప్పు పట్టడానికి లేదు. ఇకపోతే ఉద్యోగ నియామక పరీక్షల్లో అక్రమాలకు సంబంధించి.. ఝార్ఖండ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (జేపీఎస్సీ) మాజీ ఛైర్‌పర్సన్ ఎల్ ఖియాంగ్తేను రాష్ట్ర సీఐడీ సోమవారం అరెస్టు చేసింది. ఈయన 1988 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. జేపీఎస్సీ ఛైర్‌పర్సన్‌గా నిరుడు ఫిబ్రవరిలో నియమితులయ్యారు. గత నెల 22న ఆ పదవికి రాజీనామా చేశారు. జేపీఎస్సీలోని మొత్తం ముగ్గురు సభ్యులూ అజీతా భట్టాచార్య, ఎనీమా హన్స్‌దా, జమాల్ అహ్మద్ తమ పదవులకు ఆదివారమే రాజీనామా చేశారు. ఝార్ఖండ్ స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (జేఎస్ఎస్సీ) సీజీఎల్ పరీక్షలో అవకతవకలకు సంబంధించి సీఐడీ నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా రంగంలోకి దిగింది. ఈ వ్యవహారంలో నగదు అక్రమ చలామణి చట్టం (పీఎంఎల్ఏ) కింద దర్యాప్తు ప్రారంభించింది. ఉద్యోగ పరీక్షల్లో అవకతవకలపై సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే డిమాండ్‌తో ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ నివాసం ఎదుట భాజపా నేతలు సోమవారం ధర్నా చేశారు. దిల్లీలో ఆందోళనలను సమర్థించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ... ఝార్ఖండ్‌లో విద్యార్థుల నిరసనను ఎందుకు పట్టించుకోవటం లేదని భాజపా నిలదీసింది. విద్యార్థులపై పోలీసుల బలప్రయోగానికి నిరసనగా మంగళవారం రాష్ట్ర బంద్ పాటించాలని పిలుపునిచ్చింది. మొత్తానికి ఢిల్లీ, రాంచీ ఆందోళనలను పట్టించుకోవాలి. యువత జీవితాలను దెబ్బతీస్తున్న లీక్ వీరులను ఉరితీయాలి. గల్ఫ్ దేశాల్లో ఉన్న ఉరితీత శిక్షలు మనదగ్గరా అమలు చేస్తే తప్ప వ్యవస్థ చక్కబడదు. ఇదంతా ఒక ఎత్తయితే సమస్యలను చర్చించాల్సిన పార్లమెంట్‌లో గందరగోళం సృష్టించి సభను నడవకుండా చేయడం ద్వారా విపక్షాలు ప్రజలను అవమానిస్తున్నాయి. ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదు.

సంపాదకీయం

## భారత అంతరిక్ష ప్రయోగాలకు

# యువశక్తి ఊతం ఇవ్వాలి !

**(12 - 18 ఆగష్టు "భారతీయ అంతరిక్ష వారోత్సవాలు" సందర్భంగా)**

భారత అంతరిక్ష కార్యక్రమ పితామహుడు, భౌతిక శాస్త్రవేత్త, అంతరిక్ష పరిశోధకులు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ జన్మదినం 12 ఆగష్టు నుంచి వారం రోజుల పాటు, అనగా 18 ఆగష్టు వరకు దేశవ్యాప్తంగా "భారత అంతరిక్ష వారోత్సవాలు" లేదా "ఇండియా స్పేస్ వీక్" సంబరాలను నిర్వహించడం ప్రతి ఏట ఆనవాయితీగా వస్తున్నది. 2026 భారత అంతరిక్ష వారోత్సవాల ఇతివృత్తంగా "అంతరిక్ష విజ్ఞానం – పరిశోధనలు (స్పేస్ ఎడ్యుకేషన్ అండ్ రిసెర్చ్)" అను అంశాన్ని తీసుకొని పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. అంతరిక్ష శాస్త్రం, ఆవిష్కరణలు, ఉపగ్రహాల విజయవంతమైన ప్రయోగాలు, వివిధ గ్రహాలకు భారతీయ వ్యోమగాములను లేదా "ఆస్ట్రోనాట్స్"ను పంపించడం, ప్రజాహిత పరిశోధనలు కొనసాగించడం, యువతలో అంతరిక్ష ప్రయోగాల్లో అవగాహన కల్పిస్తూ వారిని అంతరిక్ష రంగంలోకి ఆకర్షించడం, అంతరిక్ష టెక్నాలజీ వైపు యువతను ఆకర్షించడం, దేశ అంతరిక్ష ప్రతిభను ప్రపంచ దేశాల ముందు సగర్వంగా నిలపడం, పలు రకాల అంతరిక్ష సంబంధ అంశాల్లో పోటీలు నిర్వహించడం లాంటి కార్యక్రమాలను వారం రోజుల పాటు నిర్వహస్తున్నారు.

భారత అంతరిక్ష సంస్థ ఇస్రో ప్రయోగాల ఘన చరిత్ర:

1963లో తొలి భారత అంతరిక్ష ప్రయోగంగా రాకెట్ లాంచ్‌ను "తుంబా అంతరిక్ష కేంద్రం", కేరళ నుంచి తొలి రాకెట్ ప్రయోగించడంతో అంతరిక్ష రంగంలో కార్యక్రమాలకు బీజాలు పడ్డాయి. 1980 – 1990ల్లో ఎస్ఎల్‌వి, ఇన్సాట్ శ్రేణి సాటలైట్ లాంచింగ్ వెహికిల్స్ ప్రయోగించడంతో దేశ కమ్యూనికేషన్స్, వాతావరణ హెచ్చరికలు, నీటి వనరుల అన్వేషణలు లాంటి ప్రయోగ ఫలితాలతో దేశ వ్యవసాయం, నీటి వనరుల అభివృద్ధి, విపత్తు నివారణ లాంటి అంశాలకు మార్గం సుగమం అయ్యింది. 2017లో ఒకే పిఎస్ఎల్‌వి–సి37 ప్రయోగంలో 104 ఉపగ్రహాలను అంతరిక్ష కక్ష్యలో విజయవంతంగా చేర్చి చరిత్ర సృష్టించింది మన ఇస్రో. 2008లో చంద్రయాన్–1తో చంద్రుడిపై నీటి ఉనికిని నిర్ధారించడం, 2014లో మంగళ్‌యాన్ ద్వారా "మార్స్"కు చేరడం, 2023లో చంద్రయాన్–3 ప్రయోగంతో చంద్రుడిపై ప్రయోగాలు చేయడం, 2024లో రెండు అంతరిక్ష ఉపగ్రహాలను అనుసంధానం లేదా "డాకింగ్"ను పూర్తి చేయడం జరిగింది. ఇటీవల భారత్‌కు చెందిన వ్యోమగామి శుభాంష్ శుక్లా 18 రోజులు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో పరిశోధనలు చేసి సురక్షితంగా తిరిగి రావడం ఒక అద్భుత అంతరిక్ష ఘట్టంగా చరిత్రలో చెరగని ముద్రను వేసింది. రానున్న సంవత్సరాల్లో చంద్రమండలానికి భారతీయ వ్యోమగాములను పంపడం, భూమికి దగ్గరగా "భారతీయ అంతరిక్ష కేంద్రం"ను ఏర్పాటు చేయడంతో పాటు 250కి పైగా ప్రైవేట్ సంస్థల ద్వారా అంతరిక్ష సాంకేతిక ప్రయోగాలను కొనసాగించడానికి పటిష్ఠ ప్రణాళికలు వేయడంలో ఇస్రో దృష్టిని కేంద్రీకరించడం హర్షదాయకం.

నేటి యువతను అంతరిక్ష శాస్త్రం వైపు ఆకర్షించడం:

నేటి భారతీయ యువశక్తిని అంతరిక్ష రంగం వైపుకు ఆకర్షించాలనే ఏకైక లక్ష్యంతో ఈ వారోత్సవాల్లో పలు పోటీలను నిర్వహించి పెద్ద ఎత్తున బహుమతులు అందించడానికి వేసిన ప్రణాళికలను అమలు చేయడం జరుగుతోంది. నేటి పాఠశాల, కళాశాలల యువతను "ఎస్‌టిఈఎం" లేదా "స్టెమ్" రంగం వైపు ఆకర్షించి అంతరిక్ష రంగానికి మరింత ఊపును తేవాలని కలలు కంటున్నది మన అంతరిక్ష సంస్థ ఇస్రో. భారత అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా 1,000 కన్న ఎక్కువ విద్యా సంస్థల్లో వ్యాస రచన, వక్తృత్వం,



పేయింటింగ్, డ్రాయింగ్, కలరింగ్, అంతరిక్ష డ్రెస్‌ల వేషధారణ, స్పేస్ సూట్ ఫ్యాషన్ షోలు, ఇస్రో వ్యవస్థాపక దినం, స్పేస్ టెక్నాలజీ లాంటి అంశాల్లో పలు పోటీలను నిర్వహిస్తున్నారు. వివిధ ఉన్నత విద్యా సంస్థల్లో అంతరిక్ష విద్యను ప్రారంభించడంతో పాటు యువతను ఆకర్షించి రేపటి అద్భుత అంతరిక్ష పరిశోధకులుగా తయారు చేయడం, పాలసీల రూపకల్పన, రేపటి తరానికి అంతరిక్ష చదువుల దారిని చూపడం నిరంతరం జరగాలని తెలపడానికి ఈ వారోత్సవాలను వేదికగా చేసుకోవడం గమనిస్తున్నాం.

భారతీయ తొలి ప్రైవేటు స్పేస్–చెక్ కంపెనీ – స్కైరూట్ ఏరోస్పేస్:

2018లో మాజీ ఇస్రో శాస్త్రవేత్తలు పవన్ కుమార్ చందన, నాగ్ భరత్ డాకా కలిసి "స్కైరూట్ ఏరోస్పేస్" అనే భారతీయ ప్రైవేటు స్పేస్–టెక్ కంపెనీని హైదరాబాద్ కేంద్రంగా ప్రారంభించి భారతీయ తొలి స్పేస్–టెక్ యూనికార్న్‌గా అవతరించి, 18 జూలై 2026 రోజు భారతదేశపు మొట్టమొదటి ప్రైవేటు ఆర్బిటర్–క్లాస్ రాకెట్ అయిన "విక్రమ్–1"ను శ్రీహరికోట సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి విజయవంతంగా ప్రయోగించి చరిత్ర సృష్టించారు. ప్రపంచ దేశాల్లో ప్రైవేట్ ఆర్బిటర్ ప్రయోగ సామర్థ్యం కలిగిన మూడవ దేశంగా భారత్ నిలవడం (అమెరికా, చైనాల తర్వాత) మనందరికీ గర్వకారణమని తెలుసుకోవాలి. ఒక భారతీయ ప్రైవేటు ఏరోస్పేస్ తయారీ, వాణిజ్య ప్రయోగ సేవల ప్రదాతగా నేడు మన హైదరాబాద్ మహానగరంలో "స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేటు లిమిటెడ్" కంపెనీ నిలిచి దేశానికి వన్నె తేవడం అభినందనీయం.

భారత అంతరిక్ష వారోత్సవాల సాక్షిగా రేపటి అంతరిక్ష పరిశోధనలకు నేటి స్కైరూట్ ఏరోస్పేస్ ప్రైవేటు లిమిటెడ్ లాంటి కంపెనీలు భారత యువత ఊతం ఇవ్వాలని, యువశక్తి ఇంధనంతో అంతరిక్ష కక్ష్యలోకి భారత ఉపగ్రహాలను పంపాలని, నేటి యువభారతం రేపటి అంతరిక్ష శాస్త్రవేత్తలుగా రూపాంతరం చెందాలని ఆశిద్దాం. రేపటి రోజున పలు గ్రహాలు, ఉపగ్రహాల ఉపరితలంపై భారతీయుల అడుగులు పడాలని కోరుకుందాం, నేటి బాలలను ఆ దిశగా నడిచి భరతమాత పేరును విశ్వవ్యాప్తం చేద్దాం, మరో అంతరిక్ష చరిత్రను రాద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# కొత్త యూట్యూబర్లకు కష్టకాలం

## మానిటైజేషన్ వాచ్‌టైమ్ పెంపు

న్యూఢిల్లీ :

కొత్త యూట్యూబర్లకు కష్టకాలం వచ్చింది. మానిటైజేషన్‌కు అవసరమైన వాచ్‌టైమ్‌ను ప్రముఖ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం యూట్యూబ్ రెట్టింపు చేసింది. క్రియేటర్లు వీడియోల ద్వారా డబ్బు సంపాదించడానికి వీలు కల్పించే యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్‌లో చేపట్టిన మార్పుల్లో భాగంగా ఈ చర్యలు తీసుకున్నట్లు యూట్యూబ్ బ్లాగ్‌పోస్ట్ వెల్లడించింది. ఇంతకు ముందు.. డబ్బు సంపాదించాలంటే కంటెంట్ క్రియేటర్లు గత 365 రోజుల్లో 4,000 వాచ్ అవర్స్ లేదా 10 మిలియన్ షార్ట్స్ వ్యూస్ ఉండాలి. అయితే.. కొత్త నిబంధనల ప్రకారం గత 365 రోజుల్లో 8,000 క్వాల్డి డ్ వాచ్ అవర్స్ లేదా గత 90 రోజుల్లో 20 మిలియన్ల షార్ట్స్ వీక్షణలు ఉండాలి. 1,000 మంది సబ్‌స్క్రై□బర్‌లు ఉండాలనే నియమంలో మాత్రం ఎటువంటి మార్పు లేదని తెలిపింది. అయితే ఇప్పటికే యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రోగ్రామ్ లో ఉన్న క్రియేటర్లపై ఈ ప్రభావం ఉండబోదని పేర్కొంది. ప్రోగ్రామ్‌లో ఇప్పటికే 3 మిలియన్లకు పైగా కంటెంట్ క్రియేటర్లు ఉన్నారు. ఈ నిబంధనలు 2027 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నట్లు యట్యూబ్ వెల్లడించింది. య ట్యూబ్ షార్ట్స్ ద్వారా వచ్చే ఆదాయం కోసం కూడా ఈ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫాం కొత్త నిబంధన ప్రవేశపెట్టింది. షార్ట్స్‌పై వచ్చే ప్రకటనలు, సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని పంచుకోవడానికి అర్హత పొందాలంటే క్రియేటర్లు 90రోజుల వ్యవధిలో 10 మిలియన్ల షార్ట్స్ వ్యూస్ కలిగి ఉండాలి. ఈ నిబంధన కొత్త క్రియోటర్లతో పాటు ఇప్పటికే ఉన్నవారికి కూడా వర్తిస్తుంది. వచ్చే ఏడాది ఫిబ్రవరి 1నుంచి ఇది అమల్లోకి వస్తుంది. యూట్యూబ్ ప్రీమియం అందుబాటులో ఉన్న అన్ని దేశాలకు ఈ ప్లాట్‌ఫామ్ ప్రీమియం లైట్ సేవలను విస్తరించింది. ఈ సబ్‌స్క్రిప్షన్ ద్వారా అందులోని కంటెంట్‌ను నిరంతరాయంగా చూడొచ్చు. ప్రీమియం లైట్ సేవలు భారత్‌లోనూ అందుబాటులో ఉన్నాయి. దీని ధర నెలకు రూ.89 కాగా, స్టాండర్డ్ ప్లాన్ ధర రూ. 149. దీనివల్ల క్రియేటర్లు అధిక ఆదాయాన్ని పొందే అవకాశం ఉందని పేర్కొంది. యూట్యూబ్ పార్ట్‌నర్ ప్రొగ్రామ్‌లో 2018 తర్వాత తొలిసారిగా భారీ మార్పులు చేయనున్నట్లు యూట్యూబ్ ప్రకటించింది. ‵లాట్‌ఫామ్‌లో క్రియేటర్ల సంఖ్య భారీగా పెరుగుతుండటంతో మానిటైజేషన్ నిబంధనలను కంపెనీ మరింత కఠినతరం చేసింది. షార్ట్స్, ప్రకటనలు, ప్రీమియం ఆదాయ భాగస్వామ్యానికి సంబంధించిన నిబంధనలను సవరించింది. యూట్యూబ్ షాపింగ్‌లో నిర్దిష్ట మైలురాళ్లు చేరిన వారికి బోనస్‌లు, బ్రాండ్ డీల్స్‌కు ప్రోత్సాహకాలు, ట్రెండింగ్ కంటెంట్ ప్రారంభించి అభివృద్ధి చేసే వారికి అదనపు ఆదాయ అవకాశాలు కల్పించనుంది.యూట్యూబ్ ప్రీమియం లైట్‌ను అందుబాటులో ఉన్న అన్ని దేశాలకు విస్తరించనున్నారు. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ ద్వారా వచ్చే నికర ఆదాయంలో 30 శాతం, ప్రీమియం లైట్ ద్వారా వచ్చే ఆదాయంలో 60 శాతం క్రియేటర్ల కోసం కేటాయిస్తారు. సభ్యులు చూసే సమయం, వీడియోల వ్యూస్ ఆధారంగా ఈ మొత్తాన్ని క్రియేటర్లకు పంపిణీ చేస్తారు. లాంగ్ ఫార్మ్ వీడియోలకు 55 శాతం, షార్ట్స్‌కు 45 శాతం రెవెన్యూ షేర్ లభిస్తుంది. అయితే యూట్యూబ్‌లో కొత్తగా మానిటైజేషన్ పొందాలనుకునే వారికి ఈ నిబంధనలు కాస్త సవాలుతో కూడుకున్నవే. ఇప్పటి వరకు ఉన్నదాని కంటే రెట్టింపు వాచ్‌టైమ్ సాధించడం అంత సులభమైన పని కాదు. కాబట్టి కేవలం వైరల్ కంటెంట్‌పై ఆధారపడకుండా ఒరిజినల్ కంటెంట్‌ను ఇస్తూ వ్యూస్ సాధించగలిగితే క్రియేటర్లకు భవిష్యత్తులో మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉంటుంది.

## పథకం కాగితంపై కాదు..

# పల్లె గడప దాటితేనే సార్థకం!

**ప్రభుత్వ పథకాలు గ్రామాలకు చేరుతున్నాయా? లేక.. కాగితాలకే పరిమితమా?**

**ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రకటిస్తోంది. పేదలకు ఇళ్లు, రైతులకు సహాయం, మహిళలకు ఆర్థిక తోడ్పాటు, విద్యార్థులకు విద్యా సదుపాయాలు, వృద్ధులకు పింఛన్లు, యువతకు ఉపాధి అవకాశాలు... ఇలా ప్రతి వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని పథకాలు అమలు చేస్తున్నామని ప్రభుత్వాలు చెబుతున్నాయి. అయితే అసలు ప్రశ్న ఒక్కటే—ఈ పథకాల ప్రయోజనం అర్హులైన ప్రతి కుటుంబం గడపకు చేరుతోందా?**

ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రకటించడం మొదటి అడుగు మాత్రమే. నిధులు కేటాయించడం రెండో అడుగు. మార్గదర్శకాలు రూపొందించడం మూడో అడుగు. కానీ ఆ పథకం అర్హుడైన వ్యక్తికి నిజంగా ప్రయోజనం చేకూరినప్పుడే దాని లక్ష్యం నెరవేరుతుంది. ఈ చివరి దశలోనే అనేక సమస్యలు ఎదురవుతున్నాయనే అభిప్రాయం ప్రజల్లో ఉంది.

అవగాహన లేక అర్హత ఉన్నా దూరమే

గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పథకాలపై పూర్తి సమాచారం ప్రతి కుటుంబానికి అందడం లేదు. పథకం ఉంది.. కానీ దరఖాస్తు ఎలా చేసుకోవాలి? అర్హత ఏమిటి? ఏ పత్రాలు కావాలి? ఎక్కడ దరఖాస్తు చేయాలి? ఎప్పుడు దరఖాస్తు చేసుకోవాలి? అనే విషయాల్లో చాలామందికి స్పష్టత ఉండదు.

ముఖ్యంగా వృద్ధులు, నిరక్షరాస్యులు, సాంకేతిక పరిజ్ఞానం తక్కువగా ఉన్నవారు ఆన్‌లైన్ దరఖాస్తులు, డిజిటల్ ధ్రువ పత్రాలు, వివిధ పోర్టళ్ల ప్రక్రియల వద్ద ఇబ్బందులు పడే అవకాశం ఉంది. డిజిటల్ పాలన ప్రజలకు సౌకర్యంగా మారాలి కానీ, డిజిటల్ అడ్డంకిగా మారకూడదు.

మధ్యవర్తుల అవసరం ఎందుకు వస్తోంది?

ప్రభుత్వ పథకం కోసం అర్హత ఉన్న వ్యక్తి అధికారిక కార్యాలయానికి వెళ్లి సరైన సమాచారం పొందలేకపోతే మధ్యవర్తులను ఆశ్రయించే పరిస్థితి ఏర్పడుతుంది. ఇది అవినీతికి, దళారుల వ్యవస్థకు అవకాశం కల్పిస్తుంది.

పథకం ఉద్దేశం పేదలకు సహాయం చేయడం అయితే.. ఆ సహాయం పొందేందుకు పేదవాడు అదనపు ఖర్చు చేయాల్సిన పరిస్థితి రాకూడదు. గ్రామస్థాయిలోనే స్పష్టమైన సమాచారం, సహాయక కేంద్రాలు, బాధ్యతగల సిబ్బంది అందుబాటులో ఉంటే మధ్యవర్తుల అవసరం తగ్గుతుంది.

ఎంపికలో పారదర్శకత కీలకం

అర్హుల ఎంపికలో పారదర్శకత లేకపోతే పథకం ఎంత మంచిదైనా ప్రజల్లో అనుమానాలు కలుగుతాయి. ఒకే గ్రామంలో ఒకరికి ప్రయోజనం అందగా, అదే అర్హత ఉన్న మరొకరికి ఎందుకు అందలేదనే ప్రశ్న తలెత్తుతుంది.

అందుకే లబ్ధిదారుల ఎంపికకు స్పష్టమైన ప్రమాణాలు ఉండాలి. ఎంపికైన వారి జాబితాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలి. అభ్యంతరాలు, ఫిర్యాదులకు సరళమైన వ్యవస్థ ఉండాలి. అర్హుడికి దక్కకపోవడం ఎంత తప్పో.. అనర్హుడికి దక్కడం కూడా అంతే తప్పు.

పర్యవేక్షణ లేకపోతే పథకం లక్ష్యం మారుతుంది

ఒక పథకం అమలు ప్రారంభమైన తర్వాత దాని ఫలితాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలి. కేవలం లబ్ధిదారుల సంఖ్యను చూపించడం కాకుండా, వారికి అందిన ప్రయోజనం వాస్తవంగా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచిందా అనే అంశాన్ని కూడా అంచనా వేయాలి.

ఉదాహరణకు ఇల్లు మంజూరైందా? నిర్మాణం పూర్తయ్యిందా? రైతుకు సహాయం అందిందా? విద్యార్థికి పథకం ప్రయోజనం అందిందా? మహిళా సంఘానికి రుణం లభించిందా? అనే ప్రశ్నలకు సమాధానాలు క్షేత్రస్థాయిలోనే తెలుస్తాయి.

గ్రామ సభలకు మరింత ప్రాధాన్యం

ప్రభుత్వ పథకాల అమలులో గ్రామ సభలు కీలక పాత్ర పోషించాలి. గ్రామంలో ఎవరికి ఏ పథకం అవసరం, ఎవరు అర్హులు, ఎక్కడ సమస్య ఉంది అనే సమాచారం స్థానిక ప్రజలకే ఎక్కువగా ఉంటుంది.

ప్రతి పథకం వివరాలను గ్రామ సభల ద్వారా ప్రజలకు వివరించడం, లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించడం, ఫిర్యాదులను అక్కడికక్కడే స్వీకరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని పెంచవచ్చు.

గణాంకాలు కాదు.. మారిన జీవితాలే విజయానికి కొలమానం

ప్రభుత్వాలు పథకాల విజయాన్ని లబ్ధిదారుల సంఖ్య, విడుదలైన నిధులు, పూర్తయిన దరఖాస్తుల సంఖ్యతో మాత్రమే కొలవకూడదు. ఆ పథకం వల్ల ఎన్ని కుటుంబాల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చింది? అనేదే అసలు ప్రమాణం కావాలి.

ఒక పేద కుటుంబానికి ఇల్లు లభిస్తే అది ఒక సంఖ్య కాదు——ఒక కుటుంబానికి భద్రత. ఒక విద్యార్థికి విద్యా సహాయం అందితే అది ఒక లబ్ధిదారుడి సంఖ్య కాదు——ఒక భవిష్యత్తుకు అవకాశం. ఒక రైతుకు సరైన సమయంలో సహాయం అందితే అది కేవలం ప్రభుత్వ వ్యయం కాదు——ఒక కుటుంబానికి ఆర్థిక భరోసా.

అందుకే ప్రభుత్వ పథకాలు ఫైళ్లలో పూర్తయ్యాయని కాకుండా.. ప్రజల జీవితాల్లో ఫలించాయని నిరూపించాలి.

చివరగా.. పాలనకు అసలు పరీక్ష పల్లెల్లోనే

హైదరాబాద్‌లో, జిల్లా కేంద్రాల్లో పథకాల అమలు విజయవంతంగా కనిపించవచ్చు. కానీ ఒక మారుమూల గ్రామంలో ఉన్న పేద కుటుంబానికి ఆ పథకం చేరకపోతే ప్రభుత్వ లక్ష్యం పూర్తయినట్లు కాదు.

ప్రజలకు పథకాల గురించి సమాచారం ఇవ్వడం, దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేయడం, మధ్యవర్తుల జోక్యాన్ని అరికట్టడం, అర్హుల ఎంపికలో పారదర్శకత పాటించడం, నిరంతరం క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయడం——ఇవే సంక్షేమ పాలనకు నిజమైన పునాదులు.

ప్రభుత్వ పథకం ప్రకటనతో వార్త అవుతుంది..

నిధుల కేటాయింపుతో ప్రభుత్వం గణాంకం చూపిస్తుంది..

కానీ అర్హుడి జీవితంలో మార్పు వచ్చినప్పుడే అది నిజమైన సంక్షేమంగా మారుతుంది.

పథకాలు కాగితాలపై కనిపించడం కాదు.. పల్లె గడప దాటి ప్రజల జీవితాల్లో కనిపించాలి. అదే ప్రజా పాలనకు అసలైన విజయ సూచిక.

**ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
**ఫ్రీలాన్స్ జర్నలిస్ట్**

# ఇరాన్ నుంచి పొంచివున్న ముప్పు

## సైనిక విమానంలో ట్రంప్ రహస్య ప్రయాణం

### 'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గత నెలలో టర్కీ పర్యటన ముగించుకుని తిరిగి వెళ్తున్నప్పుడు బ్రిటన్ కు అత్యంత రహస్యంగా ప్రయాణించినట్లు 'వాషింగ్టన్ పోస్ట్ ' ఒక సంచలన కథనాన్ని ప్రచురించింది. ఇరాన్ నుంచి ముప్పు పొంచి ఉందన్న హెచ్చరికల భయంతో ఆయన అందరూ భావించినట్లు ఎయిర్‌ఫోర్స్ వన్‌లో కాకుండా మరో సైనిక విమానంలో రహస్యంగా ప్రయాణించారని ఆ కథనం పేర్కొన్నది. వివరాల్లోకి వెళ్తే.. టర్కీ రాజధాని అంకారాలో నాటో సదస్సు ముగిశాక ట్రంప్.. కెమెరాల ముందు పాత ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం ఎక్కారు. అయితే ఆ తర్వాత ఆయనను ఒక ఎయిర్‌పోర్ట్ క్యాటరింగ్ ట్రక్కు ద్వారా రహస్యంగా మరోచోట ఉన్న చిన్న సైనిక విమానం (ఎయిర్‌ఫోర్స్ సి`32ఏ) వద్దకు తరలించారు. ఆ విమానంలోనే ఆయన బ్రిటన్‌కు చేరుకున్నారని అమెరికా అధికారులను ఉటంకిస్తూ వాషింగ్టన్ పోస్ట్ తెలిపింది. ట్రంప్ ప్రయాణిస్తున్నట్లు అందరూ భావించిన ఎయిర్‌ఫోర్స్ వన్ విమానం కూడా కొన్ని నిమిషాల తేడాతో అక్కడికి చేరుకుంది. పాత జ్ఞాపకాల కోసం ఈ విమానంలో ప్రయాణిస్తున్నట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల' ఖాతాలో పోస్ట్ చేసినప్పటికీ అసలు కారణం ఇరాన్ నుంచి పొంచి ఉన్న భద్రతా ముప్పేనని స్పష్టమవుతోంది. ఈ కథనంపై వైట్‌హౌస్ స్పందిస్తూ.. 'అధ్యక్షుడిపై అమెరికా శత్రువులు కన్నేశారు. వారి నుంచి రక్షణ కల్పించడానికి మా వద్ద ఉన్న అన్ని మార్గాలను ఉపయోగిస్తాం' అని కమ నికేషన్స్ డైరెక్టర్ స్టీవ్ చుంగ్ ఒక ప్రకటనలో తెలిపారు.



అయితే ఈ రహస్య ప్రయాణంపై పెంటగన్ ఇంకా స్పందించలేదు.


# ఆంక్షల వ్యసనంలో అమెరికా

## దౌత్య మార్గంలో విఫలంతో ఆంక్షల కొరడా

### ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘా

టెహ్రాన్ : తమ దేశంపై ఆంక్షలు విధించడం అమెరికాకు వ్యసనంగా మారిందని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘా విమర్శించారు. ఆంక్షలతో ఇరాన్‌ను 'ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాం' అని అమెరికా ఆర్థికశాఖ మంత్రి స్కాట్ బెసెంట్ చెప్పడంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దౌత్య మార్గంలో లక్ష్యాలను సాధించలేనప్పుడల్లా అమెరికా ఆంక్షలు విధిస్తోందని ఆరోపించారు. అవి ఫలించకపోతే మరింత తీవ్రత పెంచుతోందని పేర్కొన్నారు. ఇది ఒక అలవాటుగా, చివరకు వ్యసనంగా మారిందని ఎక్స్ వేదికగా ఆయన మండిపడ్డారు. ఆంక్షలతో ఇరాన్‌ను లొంగదీసు కోవడం సాధ్యం కాదని బఘా స్పష్టం చేశారు. దశాబ్దాలుగా ఇలాంటి ఆంక్షలను ఎదుర్కొంటూనే ఉన్నామన్నారు. అమెరికా నేతలు ఈ చెడు అలవాటును కొనసాగిస్తే.. సంక్షోభం నుంచి గౌరవప్రదంగా బయటపడే అవకాశాలను వారే దెబ్బతీసుకుంటారని హెచ్చరించారు. మరోవైపు ఇరాన్ ప్రభుత్వం డిజిటల్ ఆస్తులు, రహస్య బ్యాంకింగ్ నెట్‌వర్క్‌లపై ఆధారపడుతోందని స్కాట్ బెసెంట్ ఆరోపించారు. వారి అక్రమ ఆర్థిక నెట్‌వర్క్‌లను గుర్తించి ధ్వంసం చేస్తామని తెలిపారు. ఇరాన్ సైన్యంలో కీలక నియామకాలు జరిగాయి. సుప్రీం నేత మొజ్తబా ఖమేనీ ఈ మార్పులు చేశారు. మేజర్ జనరల్ అలీ అబ్దొల్లాహీని సాయుధ దళాల చీఫ్‌గా, కియుమర్స్ హైదారిని డిప్యూటీగా నియమించారు. అలాగే ఐఆర్‌జీసీ కమాండర్‌గా మేజర్ జనరల్ అహ్మద్ వాహిదీ, డిప్యూటీగా మోస్తఫా ఇజాదీ బాధ్యతలు చేపట్టారు. మొజ్తబా సుప్రీం నేతగా బాధ్యతలు చేపట్టిన తర్వాత సైన్యంలో చేసిన తొలి కీలక నియామకాలు ఇవే కావడం గమనార్హం.

## వ్యాయామంతో పాటు డైట్ పాటించినా షుగర్ రాకుండా ఆగదా?



**ఈ రోజుల్లో చాలా మంది షుగర్ వ్యాధితో బాధపడుతున్నారు. ముఖ్యంగా టైప్ -2 డయాబెటిస్‌తో సఫర్ అవుతున్నారు. అయితే, రక్తంలో షుగర్ లెవల్స్ అదుపు చేయడానికి వ్యాయామం, సరైన డైట్ ఫాలో అవ్వాలని నిపుణులు చెబుతారు. ఇవి ఇప్పటికీ అత్యంత ముఖ్యమైనవే అయినప్పటికీ, అందరికీ ఒకేలా రక్షణ ఇవ్వలేవని ఒక కొత్త అధ్యయనం చెబుతోంది. ఈ లైఫ్‌స్టైల్ అలవాట్లు పాటిస్తున్నప్పటికీ కొందరిలో టైప్ -2 డయాబెటిస్ వస్తూనే ఉందని పరిశోధకులు కనుగొన్నారు.**

టైప్-2 డయాబెటిస్ అనేది శరీరం తగినంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేకపోవడం లేదా ఉన్న ఇన్సులిన్‌ను సరిగ్గా ఉపయోగించుకోలేకపోవడం వల్ల వచ్చే ఆరోగ్య సమస్య. ఇన్నాళ్లూ టైప్-2 డయాబెటిస్‌ను నివారించడానికి సరైన పోషకాహారం తీసుకోవడం, రోజూ వ్యాయామం చేయడమే ఉత్తమ మార్గాలుగా భావిస్తూ వచ్చాం. ఇవి ఇప్పటికీ అత్యంత ముఖ్యమైనవే అయినప్పటికీ, అందరికీ ఒకేలా రక్షణ ఇవ్వలేవని ఒక కొత్త అధ్యయనం చెబుతోంది. ఎంతో కాలంగా జీవనశైలి మార్పులు పాటిస్తూ, బరువు తగ్గినప్పటికీ కొందరిలో టైప్-2 డయాబెటిస్ వస్తూనే ఉందని పరిశోధకులు గుర్తించారు. డయాబెటిస్ రావడానికి కేవలం ఆహారం, వ్యాయామం మాత్రమే కాకుండా జన్యువులు శరీరంలో కొవ్వు నిల్వ ఉండే విధానం వంటి అనేక ఇతర అంశాలు కూడా కారణమవుతాయని ఇది స్పష్టం చేస్తోంది. అయితే, డైట్, వ్యాయామం నిరుపయోగమని ఈ అధ్యయనం చెప్పడం లేదు. ఒకే రకమైన జీవనశైలి మార్పులకు వేర్వేరు వ్యక్తుల శరీరాలు వేర్వేరుగా స్పందిస్తాయని మాత్రమే తెలుపుతోంది. బరువు తగ్గిన తర్వాత చాలామందిలో బ్లడ్ షుగర్ కంట్రోల్, ఇన్సులిన్ సున్నితత్వం బాగా మెరుగుపడగా, మరికొందరిలో జీవక్రియల మార్పులు చాలా తక్కువగా కనిపిస్తాయి. అందువల్ల డయాబెటిస్ నివారణకు అందరికీ ఒకే రకమైన సూచనలు కాకుండా, ప్రతి ఒక్కరి శరీర తత్వాన్ని బట్టి వ్యక్తిగత సంరక్షణ అవసరమని ఈ అధ్యయనం సూచిస్తోంది.

**కొత్త అధ్యయనం ఏం చెప్పింది?**

దీర్ఘకాలిక బరువు తగ్గుదల, జీవనశైలి మార్పులపై వ్యక్తుల స్పందనను పరిశోధకులు అధ్యయనం చేశారు. ప్రతి ఒక్కరిలో జీవక్రియ మార్పులు ఒకేలా లేవని వారు కనుగొన్నారు. కొందరు ఇన్సులిన్ పట్ల ఎక్కువ సెన్సిటివిటీని పొంది, బ్లడ్ షుగర్‌ను సమర్థవంతంగా నియంత్రించగలిగారు. మరికొందరు బరువు తగ్గి, ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించినప్పటికీ, వారిలో ఇన్సులిన్ నిరోధకత కొనసాగి, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు తేలింది. 'డయాబెటిస్' జర్నల్‌లో ప్రచురితమైన ఈ అధ్యయనం ప్రకారం కేవలం బరువు తగ్గడం మాత్రమే మెటబాలిక్ ఆరోగ్యాన్ని పూర్తిస్థాయిలో వివరించలేదు.

నిపుణులు ఏమంటున్నారు?

ఈ అధ్యయన ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ నార్బర్ట్ స్టెఫాన్ మాట్లాడుతూ "ప్రమాదకరమైన 'రిస్క్ క్లస్టర్ 5'లో ఉన్న వ్యక్తులు 9 సంవత్సరాల సుదీర్ఘ కాలంలో ఏకంగా 8% వరకు బరువు తగ్గి, దానిని అలాగే నిలబెట్టుకున్నప్పటికీ... వారిలో గ్లూకోజ్ స్థాయిలు పెరగడం, ఇన్సులిన్ ఊరే ప్రక్రియ తగ్గడం, డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటం మమ్మల్ని తీవ్ర ఆశ్చర్యానికి గురిచేసింది" అని పేర్కొన్నారు.

ఇన్సులిన్ రెసిస్టెన్స్ అంటే ఏంటి?

ఇన్సులిన్ అనేది రక్తంలోని గ్లూకోజ్ (షుగర్)ను శక్తి కోసం శరీర కణాల్లోకి పంపడానికి సాయపడే ఒక హార్మోన్. శరీర కణాలు ఇన్సులిన్‌కు సరిగ్గా స్పందించకపోతే, శరీరం మరింత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయాల్సి వస్తుంది. ఈ పరిస్థితినే ఇన్సులిన్ నిరోధకత అంటారు. కాలక్రమేణా, ప్యాంక్రియాస్ (క్లోమం) శరీరం కోరేంత ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయలేక సమర్థత కోల్పోతుంది. దీంతో రక్తంలో షుగర్ స్థాయిలు పెరిగి, టైప్-2 డయాబెటిస్‌కు దారితీస్తుంది. బయటికి ఎలాంటి లక్షణాలు కనిపించకుండానే, డయాబెటిస్ నిర్ధారణ కావడానికి కొన్నేళ్ల ముందే ఈ ఇన్సులిన్ నిరోధకత మొదలవుతుంది. ప్రతి ఒక్కరి శరీరం ప్రత్యేకమైంది. జీవనశైలి మార్పుల వల్ల వచ్చే ఫలితాలు వేర్వేరుగా ఉండటానికి కారణాలు:

**జన్యువులు:** వంశపారంపర్యంగా వచ్చే కొన్ని జన్యువులు ఇన్సులిన్ నిరోధకత ప్రమాదాన్ని పెంచుతాయి.

**కొవ్వు వ్యాప్తి:** చర్మం కింద ఉండే కొవ్వు కంటే, అంతర్గత అవయవాల (ఆర్గాన్స్) చుట్టూ పేరుకుపోయే కొవ్వు చాలా ప్రమాదకరం.

**ఇన్సులిన్ ఉత్పత్తి:** వయస్సు పెరిగేకొద్దీ కొందరిలో సహజంగానే ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గుతుంది.


## వర్షాకాలపు బద్ధకం, నిద్రమత్తును తరిమికొట్టే..

### ఏ ఫుడ్స్ తింటే యాక్టివ్‌గా ఉంటారో తెలుసా?

**వర్షాకాలంలో చాలా మందికి పగటి పూట నిద్రమత్తు ఎక్కువగా ఉంటుంది. అంతేకాకుండా చాలా అలసటగా, నీరసంగా అనిపిస్తోంది. ఇలా ఎందుకు జరుగుతుందో చాలా మందికి తెలియదు. శరీరంలో ఏదైనా ఉందా అన్న సందేహం ఉంటుంది. అయితే, దీనిపై ఫుల్ క్లారిటీ ఇచ్చారు డాక్టర్ పూజా పిళ్ళై**

**వర్షాకాలంలో వచ్చే అలసట నిజమైన ఆరోగ్య సమస్యేనా? లేదా అది మానసిక భావన మాత్రమేనా? అని చాలా మందిలో సందేహం ఉంటుంది. అయితే, వర్షాకాలంలో వచ్చే ఈ అలసట కేవలం మానసిక భావన కాదు, ఇది నిజమైన శారీరక సమస్యే. అయితే, దీనిని ఒక ప్రత్యేక వ్యాధిగా పరిగణించరు.**

**వర్షాకాలంలో వాతావరణ మార్పులు, సూర్యకాంతి తగ్గడం, గాలిలో తేమ పెరగడం, ఉష్ణోగ్రతల హెచ్చుతగ్గుల వల్ల మన శరీరంలో నిద్ర-మెలకువల చక్రం హార్మోన్ల స్థాయిలు దెబ్బతింటాయి.**



దీనివల్ల నీరసం, శక్తి తగ్గడం వంటివి జరుగుతాయి. వైరల్ ఇన్ఫెక్షన్లు, అలర్జీలు, శరీరంలో నీటిశాతం తగ్గడం సరిగ్గా నిద్ర లేకపోవడం, వ్యాయామం తగ్గడం కూడా ఈ అలసటకు కారణమవుతాయి. దీని గురించి మరింత సమాచారాన్ని డాక్టర్ పూజా పిళ్ళై అందించారు.

వర్షాకాలంలో ప్రజలు అంతగా అలసిపోయినట్లు, నిద్రమత్తుగా ఎందుకు ఉంటారు? హార్మోన్ల హెచ్చుతగ్గులు: సూర్యకాంతి తగ్గడం వల్ల శరీరంలో ఉత్సాహాన్నిచ్చే 'సెరటోనిన్' తగ్గి, నిద్రను పుట్టించే 'మెలటోనిన్' హార్మోన్ పెరుగుతుంది. దీనివల్ల పగటిపూట కూడా నిద్రమత్తుగా ఉంటుంది.

అధిక తేమ: గాలిలో తేమ వల్ల శరీరం తన ఉష్ణోగ్రతను సమతుల్యంగా ఉంచుకోవడానికి ఎక్కువ శ్రమపడాల్సి వస్తుంది. దీనివల్ల త్వరగా శక్తి క్షీణిస్తుంది.

లైఫ్‌స్టైల్: వర్షాల వల్ల బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండటం, వ్యాయామం తగ్గడం, నూనె పదార్థాలు ఎక్కువగా తినడం వల్ల బద్ధకం పెరుగుతుంది. ఇతర కారణాలు: దోమల తాకిడి వల్ల నిద్రకు అంతరాయం కలగడం, దాహం వేయక నీళ్లు సరిగా తాగకపోవడం, తరచూ వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్లు కూడా నీరసానికి కారణమవుతాయి.



**ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి?**

నిరంతరం అలసటగా అనిపించడం, పగటిపూట విపరీతమైన నిద్రమత్తు ఉత్సాహం లేకపోవడం, పనిపై ఏకాగ్రత కుదరకపోవడం, బద్ధకం ఒళ్లు నొప్పులు, తలనొప్పి, చిరాకు, మూడ్ స్వింగ్స్ ఆకలి మందగించడం, తేలికగా తలతిరగడం, శారీరక శ్రమ చేసే శక్తి తగ్గడం వర్షాకాలంలో సాధారణ అలసట సహజమే. కానీ ఈ నీరసం రెండు వారాలకు పైగా ఉంటే లేదా జ్వరం, బరువు తగ్గడం, ఆయాసం, తీవ్రమైన బలహీనత వంటి లక్షణాలు ఉంటే తప్పనిసరిగా వైద్యుడిని సంప్రదించాలి. శక్తిని పెంచుకోవడానికి ఎలాంటి ఆహార మార్పులు చేసుకోవాలి? శక్తిని పెంచుకోవడానికి ఎలాంటి ఆహార మార్పులు చేసుకోవాలి?

**సమతుల్య ఆహారం:** తాజాగా వండిన పప్పు ధాన్యాలు, తృణధాన్యాలు, ప్రోటీన్లు, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలి. ఐరన్, విటమిన్ జ, విటమిన్ దీ పుష్కలంగా ఉండే ఆహారాలు శక్తినిస్తాయి.

**ద్రవ పదార్థాలు:** దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు, పప్పుచారు, వెచ్చని సూప్‌లు, మజ్జిగ లేదా కొబ్బరిబోండాలు తాగాలి.

ఆరోగ్యకరమైన స్నాక్స్: వేయించిన నూనె పదార్థాలకు బదులుగా గుప్పెడు పప్పులు/నట్స్ (బాదం, జీడిపప్పు, వేయించిన శనగలు) లేదా తాజా పండ్లు తినాలి. ఒకేసారి ఎక్కువగా తినకుండా, తక్కువ మొత్తంలో ఎక్కువ సార్లు తింటే రోజంతా శక్తి స్థిరంగా ఉంటుంది.

**డీప్ ఫ్రై, జంక్ ఫుడ్:** నూనెలో వేయించిన పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది, దీనివల్ల కడుపు బరువుగా అనిపించి బద్ధకం పెరుగుతుంది.

చక్కెర పదార్థాలు: ఎక్కువ తీపి పదార్థాలు, కూల్ డ్రింక్స్ వల్ల శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు ఒక్కసారిగా పెరిగి మళ్లీ అంతే వేగంగా పడిపోతాయి, దీనివల్ల తీవ్రమైన నీరసం వస్తుంది.

**నిల్వ ఉంచిన/స్ట్రీట్ ఫుడ్:** వర్షాకాలంలో బ్యాక్టీరియా వేగంగా వ్యాపిస్తుంది. కాబట్టి బయట కట్ చేసి ఉంచిన పండ్లు, సలాడ్లు, నిల్వ ఉంచిన ఆహారం తినకూడదు.

కాఫీ, టీ, ఆల్కహాల్: పరిమితికి మించి టీ, కాఫీలు తాగడం వల్ల డీహైడ్రేషన్ సమస్య వచ్చి నిద్రకు భంగం కలుగుతుంది.

వర్షాకాలపు అలసటను జయించడానికి రోజువారీ చిట్కాలు

వర్షాకాలపు అలసటను జయించడానికి రోజువారీ చిట్కాలు

రోజూ 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర ఉండేలా చూసుకోండి.

బయటకు వెళ్లలేకపోయినా ఇంట్లోనే యోగా, తేలికపాటి వ్యాయామాలు లేదా నడక సాధన చేయండి.

మేఘాలు విడిపోయి ఎండ వచ్చినప్పుడు కాసేపు సహజమైన సూర్యకాంతిలో గడపండి. ఆహార పరిశుభ్రత, చేతుల పరిశుభ్రత పాటించడం వల్ల ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా ఉండొచ్చు.

## ముఖంపై మొటిమలు , నల్ల మచ్చలు తగ్గడానికి తులసి...

**ముఖంపై మొటిమలు, వాటి తర్వాత మిగిలే నల్లటి మచ్చలు తగ్గించు కోవడానికి ఖరీదైన స్కిన్‌కేర్ ఉత్పత్తుల కోసం వెతుకుతున్నారా? అయితే మీ ఇంట్లోనే పెరిగే తులసి మొక్కను ఒకసారి గుర్తు చేసుకోండి. భారతీయ సంప్రదా యంలో పవిత్రమైన మొక్కగా భావించే తులసికి ఆరోగ్య ప్రయోజనాలతో పాటు చర్మ సంరక్షణ లోనూ ప్రత్యేక స్థానం ఉంది. మొటిమలు, డార్క్‌స్పాట్స్ కోసం తులసితో ఎలాంటి ఫేస్ ప్యాక్‌లు వేసుకో వచ్చు? వాటిని ఎలా ఉపయోగించాలి? అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుం దాం...**

తులసిలోని ఔషధ గుణాలు చర్మానికి ఇన్‌స్టెంట్ గ్లో ఇస్తుంది. ముఖ్యంగా మొటిమలు, అధిక జిడ్డు, చర్మంపై పేరుకుపోయే మురికి వంటి సమస్యలను నివారించడా నికి తులసి సహాయపడుతుందని అధ్య యనం పేర్కొంది. ముఖ్యంగా మొటిమలు, అధిక జిడ్డు, చర్మంపై పేరుకుపోయే మురికి వంటి సమస్యల కోసం తులసి పొడి లేదా ఆకులతో తయారు చేసే ఫేస్ ప్యాక్‌లు ఇంటి చిట్కాగా చాలామంది ఉపయోగి స్తారు. ఒక బౌల్‌లో టేబుల్ స్పూన్ తులసి పొడి, 2-3 టేబుల్ స్పూన్ల పాలు వేసి పేస్ట్‌లా చేసి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేయిండి. దీన్ని 10 నుంచి



1 5 నిమిషాల
పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని

నీటితో శుభ్రం చేసుకోండి. ఈ ప్యాక్ మీ ముఖాన్ని కాంతివంతంగా మారుస్తుంది. ఈ ప్యాక్ చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. జిడ్డు చర్మం ఉన్నవారికి, మొటిమల సమస్యతో బాధపడుతున్న వారికి ఈ ప్యాక్ చాలా బాగా హెల్ప్ అవుతుంది. మీరు నిరంతరం మొటిమలు, మచ్చలు మరియు నిర్జీవమైన చర్మంతో బాధపడుతుంటే తులసి, వేప ఫేస్ ప్యాక్ మీకు ఎంతో సహాయపడుతుంది. ఈ ప్యాక్ మీకు ఖచ్చితంగా కాంతివంతమైన మెరుపును ఇస్తుంది. ముఖం నుంచి అధిక నూనెను తగ్గిస్తుంది. ఒక గిన్నెలో 2 టేబుల్ స్పూన్ల తులసి పొడి తీసుకుని కొన్ని వేప ఆకులను కలపండి. మెత్తని పేస్ట్ లాగా అయ్యేవరకు రెండింటినీ మిక్సీలో వేసి పేస్ట్ చేయిండి. తరువాత 2 లవంగాలను వేసి మళ్లీ పేస్ట్‌లా చేయండి. తర్వాత ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేయండి.

**ముల్తానీ మట్టి, తులసి ఫేస్ ప్యాక్**

ఈ ప్యాక్ చర్మంలోని అధిక నూనెను పీల్చుకుంటుంది. ఇది మీ చర్మాన్ని మృదువుగా, సున్నితంగా ఉంచుంది. ఈ మాస్క్ మీ చర్మాన్ని కాంతివంతంగా మారుస్తుంది. ఒక గిన్నెలో, ఒక టేబుల్ స్పూన్ తులసి పొడి తీసుకుని, దానికి మరో టేబుల్ స్పూన్ ముల్తానీ మట్టి కలపండి. 4-5 చుక్కల రోజ్ వాటర్ సహాయంతో కలపండి.

## జెనోమ్ వ్యాలీలో 'యామ్జెన్' అతి పెద్ద పరిశోధన కేంద్రం

**హైదరాబద్, బ్యూరో (నినాదం):** గ్లోబల్ దిగ్గజ బయోటె క్నాలజి సంస్థ 'యామ్జెన్' జెనోమ్ వ్యాలీలో అత్యాధునిక పరిశోధన, ఆవిష్కరణల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. ఈ మేరకు మంగళవారం నాడు సచివాలయంలో ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సమక్షంలో ప్రభుత్వంతో ఎంఓయు చేసుకుంది. అంతకు ముందు శ్రీధర్ బాబుతో బేటీ అయిన యామ్జెన్ ఇండియా ప్రతినిధులు హైదరాబాద్ కేంద్రంగా తమ కార్యకలాపాల విస్తరణపై చర్చించారు. సమావేశానంతరం యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, తెలంగాణా ప్రభుత్వ పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్యలు ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. జెనోమ్ వ్యాలీలో ఏర్పాటు చేస్తున్న ఈ పరిశోధన కేంద్రంలో స్థానిక ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని శ్రీధర్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. యామ్జెన్ ఇటీవల 3 వేల మంది ఉద్యోగులతో అతి పెద్ద జీసిసి ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఔషధ రంగ దిగ్గజ కంపెనీలు తెలంగాణా పట్ల అపార విశ్వాసం కనబర్చడం తమ ప్రభుత్వానికి దక్కిన గౌవరమని ఆయన అన్నారు. లైఫ్ సైన్సెస్ కంపెనీలకు రాష్ట్రం ఒక ముఖ్యమైన వేదికగా మారడం పట్ల శ్రీధర్ బాబు సంతోషం వ్యక్తం చేసారు. ఉద్యోగ అవకాశాల్లో ఇక్కడి యువతకు ప్రాధాన్యతనిచ్చి నియామకాలు జరపాలని యామ్జెన్ యాజమాన్యానికి ఆయన సూచించారు. నైపుణ్యం కలిగిన మానవ వనరులు, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, జీనోమ్ వ్యాలీ వంటి అభివృద్ధి చెందిన ఎకోసిస్టమ్ కారణంగా తెలంగాణ ప్రపంచ లైఫ్ సైన్సెస్ సంస్థలకు కీలక గమ్యస్థానంగా ఎదుగుతోందని ఆయన అన్నారు. దాదాపు 100 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న యామ్జెన్ క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులు, ఎముకల ఆరోగ్యం, ఇన్ఫ్లమేషన్, శ్వాసకోశ వ్యాధులు, అరు దైన వ్యాధులు తదితర తీవ్రమైన అనారోగ్య సమస్యలకు వినూత్న చికిత్సలను అభివృద్ధి చేస్తోంది. ఎంఓయు కార్యక్రమంలో పరిశ్రమల ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, యామ్జెన్ ఇండియా ఎండీ నవీన్ గుళ్లపల్లి, ఇడి శ్రీను కొసరాజు, అనుమిత తదితరులు పాల్గొన్నారు.






## ప్లాస్టిక్ నోట్లు వచ్చేస్తున్నాయ్.. కేంద్రం గ్రీన్ సిగ్నల్

మన దేశంలో ప్లాస్టిక్ నోట్లకు మార్గం సుగమం అయింది. ఫీల్డ్ ట్రయల్స్‌లో భాగంగా చలామణిలోకి రూ. 10, రూ. 20 పాలిమర్ నోట్లను తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అతి త్వరలో ఎంపిక చేసిన నగరాల్లో ఈ నోట్లను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ క్రమంలో పాత నోట్లు రద్దు చేస్తారా? అనే ప్రశ్న తలెత్తుతోంది. మరి దానికి సమాధానం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం రండి. భారత దేశంలో త్వరలోనే ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు చలామణిలోకి రానున్నాయి. రూ. 10, రూ. 20 విలువ కలిగిన పాలిమర్ నోట్లను ఫీల్డ్ ట్రయల్స్ (క్షేత్రస్థాయి పరిశీలన) ప్రాతిపదికన ప్రవేశపెట్టేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చేసిన ప్రతిపాదనకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌కు లిఖితపూర్వకంగా సమాధానం ఇచ్చారు. ఈ క్రమంలో ప్లాస్టిక్ నోట్లకు సంబంధించిన వివరాలు, పేపర్ నోట్లు రద్దు వంటి అంశాలను తెలుసుకుందాం. దేశంలో కరెన్సీ నోట్లకు సంబంధించి కీలక మార్పులు రానున్నాయి. రూ. 10, రూ. 20 విలువ గల పాలిమర్ నోట్లకు కేంద్రం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. క్షేత్రస్థాయి పరిశీలన కోసం ఈ రెండు నోట్లను చెరో 100 కోట్ల నోట్ల చొప్పున (2 బిలియన్ నోట్లు) చలామణిలోకి తీసుకురావడానికి ఆమోదం తెలిపినట్లు తెలిపారు.

## సడెన్ షాకిచ్చిన ప్రభుత్వ బ్యాంక్

### 12 నుంచి వడ్డీ రేట్ల పెంపు

**దేశంలోని అతిపెద్ద బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా తమ కస్టమర్లకు సడెన్ షాకిచ్చింది. వివిధ రుణాలకు లింక్ అయి ఉండే బెంచ్ మార్క్ వడ్డీ రేట్లు మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ లెండింగ్ రేటును ఏకంగా 10 బేసిస్ పాయింట్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఆగస్టు 12వ తేదీ నుంచే పెంచిన వడ్డీ రేట్లు అమలులోకి రానున్నాయి. దీంతో ఈఎంఐల భారం పెరగనుంది. ఆ వివరాలు తెలుసు కుందాం.**

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా (ధ్రుఅనాట ధ్రుతీశీఝ) తమ రుణ గ్రహీతలకు సడెన్ షాక్ ఇచ్చింది. ఫండ్స్ ఆధారిత మార్జినల్ కాస్ట్ లెండింగ్ రేటును పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రత్యేకించి 3 నెలల కాల పరిమితి గల ఎంసీఎల్ఆర్ (వీజూ=) రేటును సవరించింది. 3 నెలల ఎంసీఎల్ఆర్ రేటును 10 బేసిస్ పాయింట్ల మేర పెంచడంతో ఈ రేటు 8.30 శాతానికి పెరిగినట్లు తెలిపింది. పెంచిన ఈ వడ్డీ రేట్లు ఆగస్టు 12, 2026 నుంచి అమలులోకి వస్తాయని బ్యాంక్ తెలిపింది.




కొత్త వడ్డీ రేట్లు ఇవే

బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రస్తుతం కేవలం 3 నెలల ఎంసీఎల్ఆర్ రేటును 8.20 శాతం నుంచి 8.30 శాతానికి పెంచుతున్నట్లు తెలిపింది. మిగిలిన కీ ఎంసీఎల్ఆర్ రేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు తెలిపింది. దీంతో ఓవర్‌నైట్ ఎంసీఎల్ఆర్ రేటు 7.85 శాతం వద్ద స్థిరంగా ఉంది. అలాగే నెల రోజుల ఎంసీఎల్ఆర్ రేటు 7.95 శాతం, ఆరు నెలల ఎంసీఎల్ఆర్ రేటు 8.50 శాతం, ఏడాది ఎంసీఎల్ఆర్ రేటు 8.75 శాతం వద్ద ఎలాంటి మార్పు చేయలేదు.


కస్టమర్లపై ప్రభావం

3 నెలల ఎంసీఎల్ఆర్ బెంచ్ మార్క్‌తో ముడిపడి ఉండే గృహ, వాహన, వ్యక్తిగత రుణాలపై ఈ వడ్డీ పెంపు ప్రభావం పడనుంది. ఆయా రుణ గ్రహీతల రీసెట్ తేదీ రాగానే వారి నెలవారీ ఈఎంఐ లేదా రుణకాల పరిమితి స్వల్పంగా పెరిగే అవకాశం ఉంది. మీ రుణం ఎంసీఎల్ఆర్ ఆధారిత వడ్డీ రేటుతో లింక్ అయి ఉందోలేక ఆర్‌బీఐ రెపో రేటు ఆధారిత ఈబీఎల్ఆర్/ఆర్ఎల్ఎల్ఆర్ తో లింక్ అయి ఉందో బ్యాంక్ అకౌంట్ స్టేట్మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలి. దీని ద్వారా ఈ మార్పు మీ లోన్ పై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలుసుకోవచ్చు. అయితే, ఈ వడ్డీ రేట్ల మార్పు అనేది ఫ్లోటింగ్ రేట్ వడ్డీ ఎంచుకున్న వారికి, కొత్తగా రుణాలు తీసుకునే వారికి వర్తిస్తుంది. ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో తీసుకున్నవారిపై ఎలాంటి ప్రభావం ఉండదని గమనించాలి. ఏదైనా సందేహం ఉంటే వెంటనే రుణం ఇచ్చిన బ్యాంక్ బ్రాంచీకి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకోవచ్చు.

### గుడ్‌న్యూస్..

## తగ్గిన బంగారం ధరలు

**పసిడి ప్రియులకు శుభవార్త. దేశీయ మార్కెట్లో బంగా రం ధరలు తగ్గాయి. అయితే, వెండి రేట్లు మాత్రం స్థిరంగానే ఉన్నాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు, అమెరికా ఫెడ్ వడ్డీ రేట్ల పెంపు అంచనాలు, డాలర్ విలువ వంటివి పసిడి రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. రెండు రోజులు స్థిరంగా కొనసాగిన తర్వాత ఇవాళ ధరలు దిగిరావడం గమనార్హం. ఈ క్రమంలో ఆగస్టు 11వ తేదీన హైదరాబాద్, విజయవాడ మార్కెట్లలో గోల్డ్, సిల్వర్ రేట్లు తెలుసుకుందాం.**



బంగారం కొనుగోలు చేయాలనుకుంటున్న వారికి అదిరే శుభవార్త. గత వారంలో వరుసగా పెరుగుతూ బెంబేలెత్తించిన పుత్తడి ఈవారం కాస్త ఊరట కల్పిస్తోంది. ఈ వారం ప్రారంభంలోనే పసిడి పరుగులకు బ్రేక్ పడింది. ఈరోజు దేశీయంగా బంగారం ధరలు స్వల్పంగా దిగివచ్చాయి. అంతర్జాతీయంగా ఉద్రిక్తతలు పెరగడం, హార్ముజ్ జల సంధిపై అనిశ్చితు కొనసాగడం, అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్ల అంచనాలు, డాలర్ విలువ వంటి కీలక అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. డాలర్ విలువ పెరిగి, బాండ్ ఈల్డ్స్ పెరగడంతో ఇన్వెస్టర్లు పసిడి నుంచి అటువైపు మళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బంగారం ధరలు తగ్గాయి. అయితే వెండి స్థిరంగానే ఉంది. హైదరాబాద్, విజయవాడ బులియన్ మార్కెట్లలో ఆగస్టు 11వ తేదీన బంగారం, వెండి రేట్లు తెలుసుకుందాం.

అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు

అంతర్జాతీయ బులియన్ మార్కెట్ల పసిడి ధరలు తగ్గినట్లే తగ్గి మళ్లీ పెరిగాయి. ఈరోజు స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఏకంగా 70 డాలర్లు పెరిగింది. దీంతో ఔన్స్ బంగారం రేటు 4411 డాలర్ల వద్దకు చేరుకుంది. ఇక స్పాట్ సిల్వర్ రేటు ఔన్సుకు 3.65 శాతం మేర పెరిగి 66 డాలర్ల స్థాయికి చేరుకుంది.

## చెవి సమస్యను నిర్లక్ష్యం చేస్తే వినికిడి శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం

**మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్ టీ సర్జన్ డా. అలోక్ ఎన్. రాఠి**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం):** చెవిలో చీము కారడం, తరచూ చెవి నొప్పి రావడం, వినికిడి తగ్గ డం వంటి లక్షణాలను సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేయకూడదని మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్‌కు చెందిన ఈ ఎన్ టీ సర్జన్ డా. అలోక్ ఎన్. రాఠి సూచించారు. చెవిలో చీము కారడం వెనుక ఇన్ఫెక్షన్, మధ్య చెవిలో ఇన్ఫెక్షన్, చెవిపొరలో రంధ్రం లేదా ఇతర చెవి సంబంధిత సమస్యలు ఉండవచ్చని ఆయన తెలిపారు. ముఖ్యంగా సమస్య పదేపదే వస్తున్నా లేదా చాలా కాలంగా కొనసాగుతున్నా తప్పనిసరిగా ఈ ఎన్ టీ నిపుణుడిని సంప్రదించి చెవిని పరీక్షించించుకోవా లని సూచించారు. చెవిలో చీము కారుతున్న సమయంలో వైద్యుల సలహా లేకుండా నూనె, చెవి డ్రాప్స్ లేదా ఇతర పదార్థాలు వేయడం వల్ల సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందన్నారు. సరైన కారణాన్ని గుర్తించిన తర్వాతే తగిన చికిత్స తీసుకోవాలని సూచించారు. మెడికవర్ హాస్పిటల్స్, నిజామాబాద్‌లో చెవి, ముక్కు, గొంతు సంబంధిత సమస్యలకు ఆధునిక వైద్య సదుపాయాలతో సమగ్ర సేవలు అందు బాటులో ఉన్నాయని డా. అలోక్ ఎన్. రాఠి తెలిపారు. రోగి సమస్యను బట్టి వివరమైన ఈ ఎన్ టీ పరీక్షలు, వినికిడి పరీక్షలు, ఆధు నిక డయాగ్నస్టిక్ సదుపాయాలు అవ సరమైన శస్త్రచికిత్సా చికిత్సలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అవ సరమైన రోగులకు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, ఐ సి యూ, క్రిటికల్ కేర్, 24 గంటల అత్యవసర వైద్య సేవలు అందు బాటులో ఉండటం వల్ల సంక్లిష్ట మైన కేసులకు కూడా సమగ్ర వైద్యం అందించే అవకాశం ఉందన్నారు.

**చెవిలో చీము కారడం చిన్న విషయం కాదు**

చెవిలో చీము కారడం, వినికిడి తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయకుండా ఈ ఎన్ టీ నిపుణుడిని సంప్రదించాలి. తొలిదశలోనే సమస్యను గుర్తించి చికిత్స అందిస్తే వినికిడి సమస్యలు మరింత తీవ్రం కాకుండా నివారించే అవకాశం ఉంటుంది" అని ఆయన తెలిపారు.

**పిల్లల విషయంలో మరింత అప్రమత్తత అవసరం**

పిల్లలకు తరచుగా చెవి ఇన్ఫెక్షన్లు రావడం, చెవిలో చీము కారడం, పిలిచినా స్పందించకపోవడం, టీవీ లేదా మొబైల్ శబ్దాన్ని ఎక్కువగా పెట్టడం వంటి లక్షణాలు కనిపిస్తే తల్లిదండ్రులు వెంటనే వైద్యులను సంప్రదించాలని డా. అలోక్ సూచించారు. పిల్లల వినికిడి సమస్యలను ముందుగానే గుర్తించడం వారి మాట్లాడే సామర్థ్యం, చదువు సాధారణ అభివృద్ధికి ఎంతో ముఖ్యమన్నారు.

## సూరారం వార్డులో వన్ డే – వన్ వార్డ్

**హాజరైన కమీషనర్ సృజన, జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్**



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం):** గాజులరామారం సర్కిల్ సూరారం వార్డు లో వన్ డే – వన్ వార్డ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన ఐఏఎస్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ పింకేష్ కుమార్ ఐఏఎస్ తో కలిసి మంగళవారం గాజులరామారం సర్కిల్–57 పరిధిలోని సూరారం వార్డు (293)లో పర్యటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్లో స్థానిక కాలనీ సంక్షేమ సంఘాల (ఆర్ డబ్ల్యూ ఎ ఎస్) ప్రతినిధులతో కలిసి ఒక ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్థానిక నివాసితులు తమ ప్రాంతాల్లోని పలు ప్రజాసమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా సి.సి రోడ్లు, బి.టి రోడ్ల నిర్మాణం,ఫుట్‌పాత్‌ల అభివృద్ధి, పార్కుల ఆధునీకరణ, వీధి దీపాల మరమ్మతులు, కొత్త విద్యుత్ స్తంభాల ఏర్పాటు, వర్షపు నీటి కాలువల నిర్మాణం, భవన నిర్మాణ అనుమతులు, ఆక్రమణల తొలగింపు వంటి కార్యక్రమాలు చర్చించారు. కాలనీల్లో క్రమం తప్పకుండా ఊడ్చడం, పారిశుధ్య పనుల నిర్వహణ, వర్షాకాలాన్ని పురస్కరించుకుని దోమల నివారణకు ఫాగింగ్, యాంటీ లార్వా ఆపరేషన్లు చేపట్టడం, స్థానికుల వినతులపై కమిషనర్ సానుకూలంగా స్పందించారు. ప్రజలు సమర్పించిన అన్ని అభ్యర్థనలను క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైన చోట త్వరితగతిన తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం సర్కిల్ ఉప కమిషనర్ యు.వెంకట్ రాములు,ఏ. ఎం. సి ప్రమీల, డిప్యూటీ ఈ ఈ (ఎస్ డబ్ల్యూ ఎం) నిఖిల్ రెడ్డి, ఎసీపీ సుమిత్ర, డిప్యూటీ ఈ ఈ (ఇంజనీరింగ్) మహదేవ్ అనురాగ్, ప్రాజెక్టు ఆఫీసర్ మల్లికార్జున, సంబంధిత అధికారులు హాజరు అయ్యారు .

# రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగొద్దు

- పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి కరెంటు కష్టాలపై ఎమ్మెల్యే జిఎంఆర్ సీరియస్
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే



**పటాన్చెరు, ఆగస్టు 11(నినాదం):** పటాన్చెరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విద్యుత్ సమస్యలు తలెత్తి రోగులు ఇబ్బందులు పడుతున్న ఘటనపై పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగ కుండా అన్ని వసతులను అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. మంగళవారం ఉదయం తన క్యాంపు కార్యాలయంలో ఆసుపత్రి ఆర్ఎంఒ శ్రీనివాస్, వైద్యులు, ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యులతో ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రత్యేకంగా సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం ఆసుపత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు జనరేటర్ పనిచేయకపోవడం వల్ల రోగులు, వారి సహాయకులు ఎదుర్కొన్న ఇబ్బం దులపై ఆయన అధికారులను ఆరా తీశారు. "ఆసుపత్రిలో విద్యుత్ సమస్య తలెత్తినా, జనరేటర్ పనిచేయకపోయినా ఈ విషయం నా దృష్టికి ఎందుకు తీసుకురాలేదు?" అంటూ అధికారులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు అందించే సమయంలో విద్యుత్ అంతరాయం ఏర్పడటం, ప్రత్యామ్నాయంగా ఉండాల్సిన జనరేటర్ కూడా పనిచేయకపోవడం ఏమాత్రం సమర్థనీయం కాదని ఆయన స్పష్టం చేశారు. ఆసుపత్రి మొత్తం విద్యుత్ వైరింగ్‌ను మార్చేందుకు సుమారు రూ.4 లక్షలు అవసరమవుతాయని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్.. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు ఫోన్ చేసి ఆసుపత్రి వైరింగ్ పనుల కోసం అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమస్య తీవ్రతను దృష్టిలో ఉంచుకుని వెంటనే నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. నిధులు మంజూరైన వెంటనే పనులను ప్రారంభించి, ఆసుపత్రిలో విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ఇకపై ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కరోనా మహమ్మారి సమయంలో సీఎస్ఆర్ నిధులతో ఆసుపత్రికి జనరేటర్ ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. అత్యవసర సమయాల్లో రోగులకు నిరంతరాయంగా వైద్య సేవలు అందించేందుకు జనరేటర్‌ను పూర్తిస్థాయిలో అందు బాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి చేపట్టాల్సిన పనులు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు కల్పించాల్సిన మౌలిక వసతులపై చర్చించేందుకు త్వరలోనే ఆసుపత్రి అభివృద్ధి సలహా కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్యం, నాణ్యమైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అంశాల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- ఇందిరమ్మ ఇళ్ళ మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే



**వికారాబాద్, ఆగస్టు 11(నినాదం ):** ప్రభుత్వం పేదల కోసం ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం కృషి చేస్తున్న నేపథ్యంలో అర్హులకు మంజూరైనా ఇళ్ళ మంజురీ పత్రాలను మంగళవారం చేవెళ్ళ ఎమ్మెల్యే కాలె యాదయ్య నవాబు పేట మండల కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి భద్రత కల్పించడంతో పాటు, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆయన తెలిపారు. అర్హులకు ఇల్లు మంజూరైన నేపథ్యంలో ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కాలె యాదయ్య లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎం పి డి వో అనురాధ, ఏ ఎం సి చైర్మన్ గీతాసింగ్, సీనియర్ నాయకులు చిట్టెపు మల్ రెడ్డి, సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు బలవంత్ రెడ్డి, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష మందితో సంగారెడ్డిలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**సంగారెడ్డి సీఎం బహిరంగ సభ ఏర్పాట్లపై సెక్రటేరియట్‌లో సమీక్ష**



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 11 (నినాదం):** ఈనెల 15న సంగారెడ్డిలో నిర్వహించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లపై సచివాలయంలోని తన ఛాంబర్‌లో నీటిపారుదల, పౌర సరఫరా శాఖల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నత స్థాయి రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణ్‌ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కాగా, మంత్రి దామోదర రాజనర్సింహ వైరల్ ఫీవర్‌తో బాధపడుతుండటం వల్ల ఈ సమావేశానికి హాజరుకాలేకపోయారు. ఈ సందర్భంగా సభకు భారీ జన సమీకరణ, వేదిక ఏర్పాట్లపై సుదీర్ఘంగా చర్చించారు. ఆగస్టు 15న మధ్యాహ్నం 2 గంటలకు సీఎం రేవంత్ రెడ్డి సంగారెడ్డికి చేరుకుంటారని, సాయంత్రం 4 గంటల వరకు సంగారెడ్డి లో ఉంటారని నేతలు వెల్లడించారు. సీఎం సభను ప్రతిష్టాత్మకంగా తీసుకుని విజయవంతం చేయాలని, జన సమీకరణ, భద్రత, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్, జగ్గారెడ్డి అధికారులకు సూచించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల నుండి నియోజకవర్గానికి ఒకరు చొప్పున, మొత్తం పది మంది లబ్దిదారులకు సీఎం రేవంత్ రెడ్డి సభా వేదికపైనే స్వయంగా కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తారని మంత్రి తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు సూచించారు. సుమారు లక్ష మంది జనంతో ఈ భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, జగ్గారెడ్డి స్పష్టం చేశారు.

## ఆషాడ మాస బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ వెజిటబుల్ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో షాపూర్ మార్కెట్ సమీపంలోని నల్ల పోచమ్మ తల్లి ఆలయంలో ఆషాడ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం షాపూర్ మార్కెట్ కమిటీ సభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నేతలు కూన రాఘవేందర్ గౌడ్, కమిటీ సభ్యులు గుమ్మడి వెంకటేష్, షేక్ అజ్జు, రవి, నాని, మరియు జగన్, విజయ్, ప్రభాకర్ రెడ్డి ఆలయ నిర్వాహకులు, భక్తులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పరిశోధన ప్రచురణ నైతికతపై గీతం ప్రొఫెసర్ మార్గదర్శనం




**పటాన్చెరు, ఆగస్టు 11(నినాదం):** హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, స్కూల్ ఆఫ్ సీఎస్ఈ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ ప్రీతి అంబరీష్ పర్వేకర్ కొల్హాపూర్ (మహారాష్ట్ర)లోని డి వై పాటిల్ వ్యవసాయ, సాంకేతిక విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణ నైతికత అనే అంశం నిర్వహించిన ఒకరోజు అధ్యాపక వికాస కార్యక్రమం (ఎఫ్.డీ.పీ)లో ముఖ్య వక్తగా పాల్గొని, ఉపన్యసించారు. న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ సొసైటీ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐఎస్టీఈ) సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆమె సదస్యులకు మార్గదర్శనం చేసినట్టు మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. నైతిక పరిశోధన, విద్వత్ ప్రచురణల ప్రాముఖ్యతపై డాక్టర్ పర్వేకర్ దృష్టి సారించినట్టు తెలిపారు. పరిశోధన సమగ్రత, ప్రచురణ నైతికత, సాహిత్య చోరీ నివారణ, పీర్ రివ్యూ, బాధ్యతాయుతమైన పరిశోధన ప్రవర్తన, నాణ్యమైన పరిశోధనను ప్రచురించడానికి ఉత్తమ పద్ధతులు వంటి కీలక అంశాలను ఆమె ప్రముఖంగా ప్రస్తావించినట్టు పేర్కొన్నారు. అధ్యాపక సభ్యులు, పరిశోధనా పండితులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, విద్యా పరిశోధనలో ఉన్నత నైతిక ప్రమాణాలను పాటించడంపై వారు వక్తతో చురుకుగా సంభాషించినట్టు తెలిపారు. ఈ ముఖాముఖి కార్యక్రమం, శాస్త్రీయ ప్రచురణలలో సమగ్రత, పారదర్శకత, జవాబుదారీతనం ప్రాముఖ్యతను నొక్కి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సంగ్రామ్ పాటిల్, నిర్వాహక కమిటీతో పాటు అందులో పాల్గొన్న వారందరికీ డాక్టర్ పర్వేకర్ ధన్యవాదాలు తెలియజేసిందన్నారు. ఇటువంటి ఎఫ్.డీ.పీ.లు నైతిక పరిశోధన పద్ధతులను బలోపేతం చేస్తాయని, జ్ఞాన వినిమయాన్ని ప్రోత్సహిస్తాయని, సహకార అభ్యాసం ద్వారా విద్యా నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని ఆమె అభిప్రాయపడినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కల్లుగీత కార్మికుల చైతన్య యాత్ర

**ట్యాంక్ బండ్ పై సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం ప్రతిష్టించాలి**

**గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించాలి**



**చేర్యాల ఆగస్టు 11 (నినాదం):** కల్లుగీత కార్మికుల చైతన్య యాత్ర ఆగస్టు 2న మొదలుకొని 18 వరకు జరుగును గీతకార్మికులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా హైదరాబాదులో ట్యాంక్ బండ్ పైన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ప్రతిష్ట ప్రభుత్వం నిర్వహించకపోతే తెలంగాణ గీత కార్మికులమే సర్దార్ సర్వాయి పాపన్న విగ్ర ప్రతిష్ట నిర్వహిస్తామని గీత కార్మికులు డిమాండ్ చేశారు అమరుల యాదిలో గీత కార్మి కుల చైతన్య యాత్ర ఈరోజు సిద్దిపేట జిల్లా చేర్యాల పట్టణంలో చుంచనకోట రోడ్డు నుండి గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ తీయడం జరిగినది కల్లుగీత గీత కార్మికుల ఐక్యత వర్దిల్లాలి నినాదాలు చేసిన తర్వాత 50 సంవత్సరాలు నిండిన కల్లు గీత కార్మికులకు పెన్షన్ మంజూరు చేస్తామని చెప్పిన ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని ప్రతి గీత కార్మికునికి ?4,000 పెన్షన్ వెంటనే ఇవ్వాలని ఎక్స్రేషియా ఐదు లక్షల నుండి 10 లక్షల ఇస్తామన్న హామీలు వెంటనే నెరవేర్చాలని లేని పక్షంలో మా గీత కార్మికులుఅసెంబ్లీ ముట్టడిస్తామని నినాదాలు చేసినారు తదానంతరం కొమురవెల్లి మండల కేంద్రానికి చేరుకొంది. కొమురవెల్లిలో కార్మికుల చైతన్య యాత్రకు మాజీ మంత్రి వర్యులు శ్రీనివాస్ గౌడ్ సంఘీభావం తెలిపారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించి, మల్లికార్జున స్వామి దర్శనం చేసుకోవడం జరిగింది.

# గీతన్నల చైతన్యరాష్ట్ర బస్సుయాత్రను జయప్రదం చేయండి

- కల్లు గీతా కార్మికసంగం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్



**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 11 (నినాదం):** కల్లుగీత కార్మికసంఘం సంగారెడ్డి జిల్లా కమిటీ సమావేశం మంగళవారం ప్రజాసంఘాల భవనంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా లికల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ జిల్లాప్రధానకార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ ఆగస్టు రెండో తేదీన మహబూబాబాద్ లో ప్రారంభమైన అమరవీరుల యాధిలో గీతన్నల చైతన్య రాష్ట్ర బస్సు యాత్ర రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలు తిరుగుతూ13వ తేదీగురువారము , సంగారెడ్డి జిల్లాకు వస్తుంది. నర్సాపూర్ నుండి ఉదయం ఎనిమిది గంటలకు హత్నూర మండలం దౌల్తాబాద్ కు వచ్చి అక్కడనుండి సంగారెడ్డికి 10 గంటలకుచేరుకుంటుంది . బస్సు యాత్ర సందర్భంగా సంగారెడ్డిలో పాత బస్టాండ్ హనుమాన్ విగ్రహం నుండి భారీ బైక్ ర్యాలీతో బస్సుయాత్రకు స్వాగతం పలికి అక్కడనుండి పాపన్న గౌడ్ విగ్రహం బైక్ ర్యాలీనిర్వహించి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అక్కడనుండి బైపాస్ రోడ్డు పైన ఎక్సైజ్కార్యాలయం పక్కన ఉన్న నాలుగో తరగతి ఉద్యోగుల భవనం లో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఇందులో జిల్లాలోని కల్లుగీత కార్మికులు గౌడ సోదరులు వృత్తిశ్రేయోభి లాషులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు, రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు గౌడ సోదరులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, కల్లు గీత వృత్తి సంక్షేమం కోసం బడ్జెట్లో 5000 కోట్లుకేటాయిం చాలని, కోరుతూ కల్లుగీత కార్మికులందరూ వన మహోత్సవంలో ఈత తాటి చెట్ల పెంపకాలుచేపట్టాలని గీత కార్మికులను, చైతన్యం చేయడం కోసం జరుగుతుందని వారు తెలిపారు. . ఈ యాత్ర ఈనెల 18 వరకు కొనసాగి హైదరాబాద్ ట్యాంక్ బాండ్ వద్ద ముగుస్తుందని వారు అన్నారు ఈకార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్ సంగారెడ్డి మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ జిల్లా కమిటీ సభ్యులు వెంకటేశం గౌడ్ యాద గౌడ్. కృష్ణ గౌడ్ రామా గౌడ్. తదితరులు పాల్గొన్నారు.

## సమస్యపై స్పందించిన బీజేపీ నాయకుడు



**వికారాబాద్, ఆగస్టు 11(నినాదం ):** జిల్లా కేంద్రం ఎల్లమ్మ తోట కాలనీలో మురుగు నీటి సమస్యకు ఉందని తెలిసిన వెంటనే స్థానిక బీజేపీ నాయకుడు వడ్ల నందు స్పంధించి తక్షణమే సమస్య ను పరిష్కారం చేయించడం విశేషం. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఎల్లమ్మ తోట కాలనీలో రోడ్డుపై మురుగు నీరు పారుతూ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని మంగళవారం సమాచారం అందిన వెంటనే బీజేపీ వికారాబాద్ అసెంబ్లీ కో ఆర్డినేటర్ వడ్ల నందు స్వయంగా కాలనీని సందర్శించారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితిని పరిశీలించిన అనంతరం వెంటనే సకింగ్ మెషిన్ ఏర్పాటు చేసి డ్రైనేజీని శుభ్రం చేయించి, రోడ్డుపై పారుతున్న మురుగు నీటిని తొలగించే చర్యలు చేపట్టారు. ప్రజల ఆరోగ్యం మరియు పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణ చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు సమస్య పరిష్కారానికి వెంటనే స్పందించిన వడ్ల నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎల్లమ్మ తోట కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసి అవసరమైన చర్యలు చేపడతామని వడ్ల నందు పేర్కొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి

- బిజెపి ఆధ్వర్యంలో శాంతియుత నిరసన ర్యాలీ





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 11(నినాదం) :** గత కొన్ని సంవత్సరాలుగా మల్లంపేట గ్రామ ప్రజలు ఎదుర్కొం టున్న రోడ్డు, ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ ప్రజలతో కలిసి బిజెపి నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. గత పదేళ్లుగా అధికారాన్ని చేతిలో పెట్టుకొని బీఆర్ఎస్, ప్రస్తుత మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రజలను వంచించి మోసం చేస్తూ ప్రజలకు తీరని అన్యాయం చేస్తు ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదని బిజెపి నాయకులు పేర్కొన్నారు. మల్లంపేట్ లో గత మూడు నాలుగు సంవత్సరాల నుండి ట్రాఫిక్ విపరీతంగా పెరగడం, దాన్ని 100 ఫీట్ల రోడ్డు ప్రతిపాదన చేయడం దాన్ని మళ్లి 30 ఫీట్ల రోడ్డు వేసి అందులో డివైడర్ ఏర్పాటు చేయడంతో స్థానిక ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. వెంటనే ఓల్డ్ హైదరాబాద్ రోడ్డు, హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ రోడ్లు ఓపెన్ చేస్తే సమస్యకు పరిష్కారం దొరుకుతుందని దీనిపై దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అప్పటి వరకు ప్రస్తుతం మధ్యలో పెట్టిన డివైడర్ల వలన యు టర్న్ కాజిపల్లి చౌరస్తా నుండి రావాల్సి వస్తుంది. మల్లంపేట్ బస్ స్టాప్ అవతల బాచుపల్లి నుండి వచ్చే వాహనాలు కాజిపల్లి రోడ్డు వైపు దారి మళ్లించి బౌరంపేట్, రింగ్ రోడ్డు నుండి వచ్చే వాహనాలు వన్వే చేసి మధ్యలో డివైడర్లు తొలగిస్తే ప్రధాన సమస్య కొంత స్వస్తి చెప్ప వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. 100 ఫీట్ల రోడ్లో ఎవరివైతే ఇండ్లు కోల్పోతున్నారో ఆ ఇంటి యజమానులే గతంలో ఔటర్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోయారు స్థానికులైన వారు నాడు రింగ్ రోడ్ లో భూములు పోయి ప్రస్తుతం ఉన్న ఇల్లు కూడా పోయి రోడ్డున పడే పరిస్థితి వస్తుంది . కావున అదే మల్లంపేట గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిలో ఈ రోడ్లో ఎవరివైతే ఇండ్లు కోల్పోతున్నారు వారికి ఆ ప్రభుత్వ భూములలో స్థలం కేటాయించాలని అధికారులకు అధికార పార్టీకి విజ్ఞప్తి ఆ యొక్క ప్రభుత్వ భూములు కొంతమంది దళారులు చిన్నచిన్న ప్లాట్లు చేసి పేదలకు అమ్ముకొని సొమ్ములు దండుకుంటున్న కబ్జారాయుళ్ల అలాంటి వారి నుండి ఆ భూమిని రక్షించి ఇలాంటి రోడ్డుకు నష్టపోయిన వారికి కేటాయిస్తే ప్రధానమైన ప్రజా సమస్య తీరుతుందని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో గౌరవంపేట్ డివిజన్ బిజెపి అధ్యక్షులు పిసరి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు ఎంబర్ ఆంజనేయులు ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు డి ప్రభాకర్ రెడ్డి,ఆర్ నర్సింహా చారి,దళిత మూర్చ నాయకులు ఎస్ నర్సింగ్ రావు, తలారి రాము,డివిజన్ ప్రధాన కార్యదర్శి దమ్మగారి సీతారాంరెడ్డి, లక్ష్మారెడ్డి, గణేష్,యువ మోర్చా నాయకులు సారా నవీన్, కొండ శ్రీకాంత్, సందీప్, కె గణేష్ గౌడ్, బీజేపీ నిర్వహించిన కార్యమానికి మద్దతుగా గ్రామ బీఆర్ఎస్ నాయకులు ఆవుసుల యాదయ్య, ఆవుసుల అంజయ్య, ఎండీ ఉస్మాన్, వడ్ల నర్సింహా తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి

**ఆగస్టు మొదటి వారం నుంచే కాలువల ద్వారా రైతులకు సాగునీరు**

**నిరంజన్‌రెడ్డితో రండి.. ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధం**



**రేవల్లి, ఆగస్టు 11 (నినాదం) :** బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఏదుల మండల కాంగ్రెస్ నాయకులు సూచించారు. వాకిటి శ్రీధర్ ఇటీవల నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో వాస్తవాలు లేని ఆరోపణలు చేశారని విమర్శించారు. ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించిన తర్వాత ఏమి మాట్లాడాలో తెలియక తప్పుడు ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురించి మాట్లాడే ముందు గతంలో బీఆర్ఎస్ నాయకులు నిరంజన్‌రెడ్డి, హరీశ్‌రావు సభాముఖంగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైతే ఆ వీడియోలను కూడా ప్రజల ముందుకు తీసుకువస్తామని తెలిపారు. ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల కారణంగా శ్రీశైలం జలాశయానికి నీరు వచ్చిందని, ఆ నీరు సముద్రంలో కలిసిపోకుండా ప్రభుత్వం జూలై 25వ తేదీ నుంచే కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని నింపిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. అనంతరం ఆగస్టు మొదటి వారం నుంచి కాలువల ద్వారా రైతులకు సాగునీటి విడుదల ప్రారంభించిందన్నారు. ఈ వాస్తవాలు తెలిసినా 'మా వల్లే నీళ్లు వచ్చాయి' అంటూ తప్పుడు ప్రచారం చేయడం రాజకీయ అవకాశవాదమని విమర్శించారు. వనపర్తి జిల్లా రైతులు చైతన్యవంతులని, ఎవరు పనిచేశారో.. ఎవరు కేవలం ప్రచారం చేసుకుంటున్నారో వారికి బాగా తెలుసన్నారు. ఎమ్మెల్యేపైనా, ప్రభుత్వంపైనా నిరాధార ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. నిజంగా ధైర్యం ఉంటే బీఆర్ఎస్ నాయకుడు నిరంజన్‌రెడ్డితో రావాలని, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కూడా వస్తారని, ప్రజల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. నిజం ఎవరి వైపు ఉందో ప్రజలే తీర్పు చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏదుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పందెం సుఖేందర్‌రెడ్డి, ఏదుల సర్పంచ్ పరశురాం యాదవ్, చిర్కపల్లి సర్పంచ్ రవి, గోపాల్‌పేట్ మార్కెట్ యార్డు డైరెక్టర్ సురేందర్, ఏదుల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జమి మల్లేష్ యాదవ్, ఎన్ఎస్‌యూఐ గోపాల్‌పేట్ మండల అధ్యక్షుడు జానకిరామ్ యాదవ్, పేదల గ్రామ అధ్యక్షుడు రమేష్ యాదవ్, గొల్లపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కరరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రామచందర్, శేఖర్‌రావు, వార్డు సభ్యుడు రాముడు యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు శేఖర్‌రావు, నిరంజన్‌రావు, ప్రకాష్, చిర్కపల్లి అజయ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యక్తిగత గొడవలను బీజేపీకి ఆపాదించడం సరికాదు

## కిసాన్‌నగర్ ఘటనపై ఎమ్మెల్యే గంగుల వ్యాఖ్యలను ఖండించిన డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం)**
వ్యక్తిగత గొడవలు, తగాదాలను సాకుగా చేసుకుని భారతీయ జనతా పార్టీపై నిందలు వేయడం సరికాదని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగర డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్‌రావు అన్నారు. కిసాన్‌నగర్‌లో జరిగిన ఘటనను బీజేపీకి ఆపాదిస్తూ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సునీల్‌రావు మాట్లాడారు. గతంలో బీజేపీ కార్పొరేటర్ సోమిడి వేణుపై దాడి జరిగినప్పుడు, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆ ఘటనను వ్యక్తిగత దాడిగానే భావించామని, దానిని బీఆర్ఎస్ పార్టీకి ఆపాదించలేదని గుర్తుచేశారు. అదే విధంగా కిసాన్‌నగర్‌లో జరిగిన వ్యక్తిగత గొడవకు బీజేపీని బాధ్యురాలిగా చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన గంగుల కమలాకర్ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని




సూచించారు. ఎక్కడైనా గొడవలు జరిగినప్పుడు వాటిని సద్దుమణిగించే ప్రయత్నం చేయాలే తప్ప, రాజకీయ ప్రయోజనాల కోసం ఒక పార్టీపై నిందలు వేయడం సరికాదన్నారు. ఈ ఘటనలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ పేరును ప్రస్తావించడం దుర్మార్గమని అన్నారు. కరీంనగర్ నగర ప్రజలు అభివృద్ధిపై ఉన్న నమ్మకంతోనే బీజేపీకి అధిక స్థానాలు కట్టబెట్టి మేయర్ పీఠాన్ని అప్పగించారని సునీల్‌రావు పేర్కొన్నారు. బండి సంజయ్‌కుమార్ నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసమే ఇందుకు కారణమన్నారు. బీజేపీ పాలకవర్గం ఏర్పడి ఐదు నెలలు కూడా పూర్తికాక ముందే అసూయ, అక్కసుతో ఆరోపణలు చేయడం సరికాదన్నారు.బీజేపీకి అభివృద్ధే ప్రధాన ఎజెండా అని, దాడుల సంస్కృతి తమది కాదని స్పష్టం చేశారు. బీజేపీ కానీ, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ కానీ దాడులను ప్రోత్సహించే ప్రసక్తే లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నమోదైన పోలీసు కేసుల వివరాలను పరిశీలిస్తే వాస్తవాలు తెలుస్తాయని అన్నారు. రాజకీయాల్లో గెలుపోటములు సహజమని, ఓటమిని జీర్ణించుకోలేక గెలిచిన వారిపై నిందలు వేయడం మంచి పద్ధతి కాదన్నారు. బీజేపీ పాలకవర్గం నగర అభివృద్ధిపై కార్యాచరణ రూపొందిస్తుంటే, వ్యక్తిగత ఘటనలను రాజకీయాలకు ముడిపెట్టడం మానుకోవాలని గంగుల కమలాకర్‌కు హితవు పలికారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో నగర అభివృద్ధికి కృషి చేస్తామని సునీల్‌రావు తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ కార్పొరేటర్లు బండ రమణారెడ్డి, ఓంటెల సత్యనారాయణరెడ్డి, చొప్పరి జయశ్రీ, మాసం గణేష్, పొన్నం మొండయ్యగౌడ్, బండారి వేణు, కె.ఏపీపీ చంద్ర (టింకు), దేవసాని సత్యనారాయణ, నాంపల్లి శ్రీనివాస్, కర్రె అనిల్, తోట అనిల్, సహనామినేటెడ్ సభ్యులు కన్న కృష్ణ, చిగురు రవి, నాయకులు పండుగ నాగరాజు, వెంకట్‌రెడ్డి, శివ, చంద్రమౌళి, అనిల్, హమీద్ తదితరులు పాల్గొన్నారు.




## ఆనాడు బీఆర్ఎస్ కబ్జాలు...

# ఈనాడు బీజేపీ దాడులు

## ప్రశాంత కరీంనగర్‌ను పరేషాన్ చేస్తే చూస్తూ ఊరుకోం: సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం)**
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను గతంలో బీఆర్ఎస్‌కు అప్పగిస్తే కొందరు కార్పొరేటర్లు భూకబ్జాలకు పాల్పడ్డారని, ప్రస్తుతం బీజేపీకి అధికారం అప్పగిస్తే కొందరు దాడులకు పాల్పడుతున్నారని సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి ఆరోపించారు. ప్రశాంతంగా ఉన్న కరీంనగర్ ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.మంగళవారం ముఖరంపురలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ నాయకులు అనేక హామీలు ఇచ్చి ప్రజల నుంచి ఓట్లు పొందారని, ప్రస్తుతం కొందరు బీజేపీ కార్పొరేటర్లు దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. కబ్జాలు, దాడులకు పాల్పడే వారు ఏ పార్టీకి చెందిన వారైనా కాంగ్రెస్ ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు.స్థానిక ఎమ్మెల్యే అధికారిక క్యాంపు కార్యాలయంపై బీజేపీ కార్పొరేటర్లు దాడికి పాల్పడ్డారని ఆరోపించిన నరేందర్‌రెడ్డి, ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై జరిగిన లాఠీచార్జికి నిరసనగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్లిన కాంగ్రెస్ నాయకులపై కూడా దాడి జరిగిందన్నారు. తాజాగా కిసాన్‌నగర్‌లో బీజేపీ కార్పొరేటర్‌కు సంబంధించిన వ్యక్తులు కత్తులు, బీరు సీసాలతో దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ నగరంలో జరుగుతున్న దాడులపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కిసాన్‌నగర్ ఘటనలో పోలీసులు వెంటనే స్పందించి నిందితులను అరెస్ట్ చేశారని, ప్రజలు భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సమావేశంలో మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ తాజ్, కార్పొరేటర్లు వారాల నర్సింగం, పర్వతం మల్లేశం, కాంతాల జగన్‌రెడ్డి, గుండాటి శ్రీనివాస్‌రెడ్డి, లయిక్, దండి రవీందర్, కుర్ర పోచయ్య, ముక్క భాస్కర్, జీడి రమేష్, ఎండీ చాంద్, షబానా మహమ్మద్, తోట అంజయ్య, గుడిపాటి రమణారెడ్డి, బషీర్, భారీ, బత్తుల రాజ్‌కుమార్, ఖలీల్, మేకల నర్సయ్య, జాఫర్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పద్ధతిమార్చుకోకపోతే రాళ్ల దెబ్బలు తప్పవు

## హుజురాబాద్ అభివృద్ధికి అడ్డంకి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం)**
హుజురాబాద్ అభివృద్ధికి అడ్డంకిగా మారిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పద్ధతి మార్చుకోకపోతే రాళ్ల దెబ్బలు తప్పవని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు అన్నారు. జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలలో సుమారు 11 లక్షల రూపాయల విలువచేసే సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రణవ్ బాబు మాట్లాడుతూ కమలాపూర్ మండలంలో జరిగిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ మంత్రుల సమక్షంలో సజావుగా సాగుతున్న క్రమంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



కావాలనే వివాదాస్పదం చేయడంతో పాటు తన మాటలతో లబ్ధిదారులను సైతం ఇబ్బందులకు గురి చేశారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సోషల్ మీడియాలో హల్చల్ సృష్టించడం కోసం సైకోగా మాట్లాడుతూ కార్యక్రమానికి వచ్చిన మంత్రుల ఎదుట ప్రజల గురించి కాకుండా తన వ్యక్తిగత ఇమేజ్ కోసం మాట్లాడడం సరైనది కాదన్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే వైఖరి పట్ల నిధులు రాక ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి ఓర్వలేకనే మాట్లాడుతున్నారని, బిఆర్ఎస్ హయాంలో అప్పటి మంత్రిగా ఉన్న ఈటల, ఎమ్మెల్సీగా ఉన్న కౌశిక్ రెడ్డి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎందుకు పంపిణీ చేయలేదని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో హుజురాబాద్ జమ్మికుంట ఇల్లందకుంట మండల కేంద్రాలలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన నిరుపేదలందరికీ పంపిణీ చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బినాయకులు పరుశ రాములు, సాయిని రవి పొనగంటి మల్లయ్య, ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పుల్లూరి సదానందం, పిడుగు భాగ్యలక్ష్మి రాచపల్లి సాగర్ ఒగ్గు రమేష్ పర్లపల్లి నాగరాజు తో పాటు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్లకు ‘సువర్ణ అవకాశం’

## అర్హులైన ఏ ఒక్కరూ మిస్ కాకుండా గుర్తించాలి

## వారంలో సర్వే పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం)**
అర్హులైన పేదలకు చేయూత పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్న నేపథ్యంలో జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరూ పింఛన్‌కు దూరం కాకుండా పకడ్బందీగా గుర్తించాలని కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. గ్రామం, వార్డు వారీగా ఇంటింటి సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించి వారితో దరఖాస్తులు చేయించాలని సూచించారు. ఈ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేసేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో యుద్ధప్రాతిపదికన పనిచేయాలని ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో గ్రామీణాభివృద్ధి, సంక్షేమ, పట్టణ పేదరిక నిర్మూలన, పంచాయతీరాజ్, జిల్లా పరిషత్, మున్సిపల్ శాఖల అధికారులతో చేయూత పింఛన్ల దరఖాస్తులపై సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 31 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నందున ప్రతి గ్రామం, ప్రతి వార్డులో విస్తృతంగా అవగాహన కల్పించాలని తెలిపారు.తొలి దశలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు, ఫైలేరియా బాధితులు, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధి, హీమోఫీలియా వంటి రక్త సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న వారిలో అర్హులను గుర్తించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు.

**ఇంటింటి సర్వేతో అర్హుల గుర్తింపు..**
గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, ఇతర సిబ్బంది సహకారంతో ఇంటింటి సర్వే నిర్వహించాలని తెలిపారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వితంతువులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల కుటుంబాలను గుర్తించి దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు.అర్హులు అవసరమైన ధ్రువపత్రాలను



సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఒంటరి మహిళలు జనన ధ్రువపత్రం, పదో తరగతి ధ్రువపత్రం, ఓటరు గుర్తింపు కార్డు వంటి పత్రాలు, వితంతువులు భర్త మరణ ధ్రువపత్రం, దివ్యాంగులు సదరం ధ్రువపత్రం అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు అవగాహన కల్పించాలన్నారు.

**పట్టణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి...**
కరీంనగర్ నగరపాలక సంస్థతో పాటు చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల్లో అర్హుల గుర్తింపు ప్రక్రియను ప్రత్యేకంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజాప్రతినిధుల సహకారంతో అర్హులందరినీ గుర్తించి దరఖాస్తులు స్వీకరించాలని సూచించారు.అర్హుల గుర్తింపు నుంచి దరఖాస్తుల స్వీకరణ, ఆన్లైన్ నమోదు, క్షేత్రస్థాయి పరిశీలన, తుది జాబితా తయారీ వరకు ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. పేదలకు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అర్హులందరికీ చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, గ్రామీణాభివృద్ధి అధికారి గీత, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూపారాణి, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 17న ‘చలో కలెక్టరేట్’ను విజయవంతం చేయాలి

## కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్త ఆందోళన, బీడీ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మోత్కూరి సుధీర్ కుమార్

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం)**
భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో ఆగస్టు 17న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహించనున్న ‘చలో కలెక్టరేట్’ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీడీ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మోత్కూరి సుధీర్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కరీంనగర్‌లోని బీఎంఎస్ కార్యాలయంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.జార్ఖండ్ రాజధాని రాంచీలో జూలై 26 నుంచి 28 వరకు జరిగిన బీఎంఎస్ కేంద్ర కార్యకారిణి సమావేశంలో దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి, దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 17న భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించి




నట్లు తెలిపారు.అసంఘటిత రంగ కార్మికులు, బీడీ కార్మికులు, బ్యాంకులు, ఎల్ఐసీ, ఈపీఎస్-95 పింఛనుదారులు, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన పథకం, ఆశా కార్యకర్తలు, భవన నిర్మాణ కార్మికులు, గిగ్, రవాణా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ పోరాటం చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈఎస్ఐసీ అర్హత వేతన పరిమితిని రూ.21 వేల నుంచి రూ.42 వేలకు పెంచాలని, ఈపీఎఫ్ కనీస పింఛన్‌ను రూ.1,000 నుంచి రూ.7,500కు పెంచి కరువు భత్యాన్ని అనుసంధానించాలని డిమాండ్ చేశారు. ఉచిత ఈఎస్ఐ, ఆయుష్మాన్ భారత్ వైద్య సదుపాయాలు కల్పించాలని, ఈపీఎఫ్ వేతన పరిమితిని రూ.15 వేల నుంచి రూ.30 వేలకు, కనీస వేతనాన్ని రూ.30 వేలకు పెంచాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమావేశంలో బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పపుల సురేష్, జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్, కార్యదర్శి తొర్తి శ్రీనివాస్, గోంటి సురేందర్, రేణిగుంట శంకర్, ఆవదుర్తి రవి, ప్రసాద్, మధుకర్, మురళి పాల్గొన్నారు.

# కోతిరాంపూర్‌లో ఘనంగా మైసమ్మ తల్లి బోనాలు

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం)**
జిల్లా కేంద్రంలోని కోతీరాంపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో వెలసిన మైసమ్మ తల్లి బోనాల వేడుకలు మంగళవారం వైభవంగా నిర్వహించారు. సరస్వతినగర్, గిద్దెపెరుమాండ్ల కాలనీవాసులు, మాజీ కార్పొరేటర్ జంగిలి ఐలందర్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కాలనీవాసులు ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌కు ఘన స్వాగతం పలికి, తిలకం దిద్ది, మంగళహారతి ఇచ్చి శాలువాతో సత్కరించారు. అనంతరం



ఆయన అమ్మవారి బోనం ఎత్తుకుని ఆలయం వరకు నడిచి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసత్తుల పూనకాలతో వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య కోలాహలంగా సాగాయి. ఈ సందర్భంగా అమ్మవారి పూనకం వచ్చిన మహిళా భక్తురాలు శాశ్వత ఆలయం నిర్మించాలని కోరగా, స్పందించిన గంగుల కమలాకర్ వచ్చే దసరా నాటికి ప్రజల సహకారంతో నూతన ఆలయాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఎల్లమ్మ తల్లి కలలో కనిపించి స్థానిక పెంటకుప్పలో వెలిశానని తెలిపిందని, దీంతో కాలనీవాసులు అమ్మవారిని ప్రతిష్ఠించుకున్నారని నిర్వాహకులు

## దసరా నాటికి నూతన ఆలయం నిర్మిస్తాం... ఎమ్మెల్యే గంగుల కమలాకర్

తెలిపారు. భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.కార్యక్రమంలో మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు ఎడ్ల అశోక్, దురిశెట్టి అనూప్ కుమార్, బీఆర్ఎస్ నాయకులు మిడిదొడ్డి నవీన్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, జీపీ స్వామి తదితరులతో పాటు కాలనీవాసులు, మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పునరుద్ధరించాలి

## ఉద్యోగుల ఆర్థిక, వైద్య సమస్యలను తక్షణమే పరిష్కరించాలి.. టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి

**కరీంనగర్, ఆగస్టు 11(నినాదం)**
కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి, ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు, ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి చైర్మన్ దారం శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కరీంనగర్‌లోని టీఎన్జీవోల సంఘ భవనంలో నిర్వహించిన సంఘం జిల్లా కార్యవర్గ అత్యవసర సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై సమావేశంలో చర్చించారు. పదవీ విరమణ అనంతరం ఉద్యోగులకు ఆర్థిక భద్రత కల్పించేందుకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రస్తుతం అమలులో ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం మార్కెట్ ఆధారిత పెట్టుబడులపై ఆధారపడటంతో భవిష్యత్తులో లభించే పెన్షన్‌పై స్పష్టమైన భరోసా ఉండటం లేదని నాయకులు పేర్కొన్నారు.ఉద్యోగులకు రావాల్సిన వేతన సవరణ బకాయిలు, కరువు భత్యం బకాయిలతో పాటు ఇతర ఆర్థిక ప్రయోజనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.



ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నందున వారి హక్కైన ఆర్థిక ప్రయోజనాలను ఆలస్యం చేయడం సరికాదన్నారు.

**ఆరోగ్య పథకాన్ని సరళీకృతం చేయాలి**
ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న ఉద్యోగుల ఆరోగ్య పథకం సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సమావేశం డిమాండ్ చేసింది. కుటుంబ సభ్యులు, ఆధారపడిన వారి వివరాల నమోదు, ధ్రువీకరణలో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను తొలగించి, అవసరమైన చోట ప్రత్యక్ష దరఖాస్తు సదుపాయం కల్పించాలని కోరారు. పెన్షనర్ల కోసం ప్రత్యేక సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి, దరఖాస్తులను నిర్ణీత కాలపరిమితిలో పరిష్కరించాలని సూచించారు.అత్యవసర వైద్యం, గుండె, నరాలు, క్యాన్సర్, మూత్రపిండాలు, ఎముకలు, జీర్ణకోశం, మూత్ర సంబంధిత వ్యాధులకు చికిత్స అందించే ప్రముఖ ప్రైవేటు, కార్పొరేట్, ప్రత్యేక వైద్యశాలలను ఉద్యోగుల ఆరోగ్య పథకం పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో ఉద్యోగులు, పెన్షనర్లు సులభంగా వైద్య సేవలు పొందేలా ఆసుపత్రుల సంఖ్యను పెంచాలని కోరారు. ఉద్యోగులు, పెన్షనర్ల సంఘాలతో ప్రభుత్వం తక్షణమే సమావేశమై ఆరోగ్య పథకంలోని సమస్యలను గుర్తించి, కాలపరిమితితో కూడిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని నాయకులు సూచించారు.ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉద్యోగులు, సంఘ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి స్ఫూర్తిని చాటాలని సమావేశం పిలుపునిచ్చింది. అలాగే జిల్లాలో టీఎన్జీవోల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించి, ప్రతి ప్రభుత్వ ఉద్యోగిని సంఘంతో అనుసంధానం చేయాలని నిర్ణయించారు. ఉద్యోగుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని, ప్రభుత్వం సానుకూలంగా స్పందించి డిమాండ్లను త్వరితగతిన పరిష్కరించాలని దారం శ్రీనివాసరెడ్డి కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్‌రావు, కోశాధికారి కిరణ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీంధర్ సింగ్, ప్రభాకర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, తిమ్మాపూర్ పోలు కిషన్, మహిళా చైర్మన్ ఇరుమల్ల శారద, సునీత, సరిత, సుస్మిత, జిల్లా నాయకులు గంగారపు రమేష్‌గౌడ్, పవన్ కుమార్, అజ్గర్ అలీ, కమలాకర్, కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా నవీన్

**జమ్మికుంట, ఆగస్టు 11 (నినాదం)**
జమ్మికుంట పట్టణ పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన కృష్ణా పాన్ షాప్ యజమాని శ్రీరాముల నవీన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగిన సమావేశంలో పాన్ షాప్ యజమానులు అందరు కలిసి నవీన్ ను అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా రావుల అనిల్ కోశాధికారిగా ఎండి రఫీక్ సలహాదారుగా కట్కూరి వెంకన్నను సభ్యులు అనుకున్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 38 మంది షాపుల యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పాన్ షాప్ ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్న సహచర మిత్రులకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని సంఘం సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ అందరికీ అందుబాటులో ఉంటానని ఈ అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాజ్యాంగ హక్కుల బాధ్యతలను ప్రతిఒక్కరూ అవగాహన కలిగిఉండాలి

- వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత



**హన్మకొండ, ఆగస్టు 11, (నినాదం):** రాజ్యాంగం కల్పించిన హక్కులతో పాటు పౌరులుగా మన బాధ్యతలను కూడా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత అన్నారు. మంగళవారం హనుమకొండ లోని కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీ బీ సీ )వరంగల్ ఫీల్డ్ కార్యాలయం ఆధ్వర్యంలో 'హర్ ఘర్ తిరంగా' పై రెండు రోజుల ఇంటిగ్రేటెడ్ కమ్యూనికేషన్ అండ్ ఔట్రీచ్ ప్రోగ్రాం (ఐ సీ ఓ పీ), ఫోటో ఎక్సిబిషన్ ను పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఫొటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం వరంగల్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ తరుణ్ కుమార్ బోడా సీబీసీ రూపొందించిన జాతీయ పతాకం యొక్కప్రస్థానం, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల పై ఫోటో ఎగ్జిబిషన్‌లోని అంశాలను వివరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి పోలీస్ కమిషనర్ ప్రసంగిస్తూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడటంతో పాటు దేశ అభివృద్ధిలో యువత క్రియాశీలకంగా భాగస్వాములు కావాలని సూచించారు. మన రాజ్యాంగంలో రాసుకున్న హక్కులు, బాధ్యతలు ఏవైతే ఉన్నాయో పౌరులుగా మన బాధ్యత ఏంటి అనేవి ఇలాంటి కార్యక్రమాలు మనకి గుర్తు చేస్తాయన్నారు. ఎప్పుడూ మనం హక్కుల కోసం పోరాడడం అనేది ఒక నాణేనికి ఒక వైపు మాత్రమే. ఇంకోవైపు మన బాధ్యత ఏముంది అనేది తప్పనిసరిగా తెలుసుకోవాలన్నారు. మనకి దక్కిన స్వాతంత్ర్యానికి మనం గౌరవం, విలువ ఇస్తూ, భవిష్యత్తు తరాలకి ఎటువంటి సమాజాన్ని అందిస్తామో అనేది మనపైనే ఆధార పడి ఉంటుందన్నారు. దేశాభివృద్ధి, భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందన్నారు. మిమ్మల్ని మీరు ఎలా మలుచుకుంటారు అనేది మీ చేతుల్లోనే ఉంటుందని యువతను ఉద్దేశించి అన్నారు. మీ జీవితాలు మీరు ఎలా మలుచుకుంటారు అనేది వందకి వంద శాతం మీ చేతుల్లోనే ఉంటుందని, కష్టపడి మన జీవితాన్ని మనమేమెరుగుపరచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూలి కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. అలాగే క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో విద్యార్థులు చాలామంది ఉత్సాహంగా పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. భారత స్వాతంత్ర్య పోరాటం, స్వాతంత్ర్యం కోసం జరిగిన త్యాగాలు, పోరాటాల జ్ఞాపకాలు ఎప్పటికీ గుర్తుంచుకోవాలన్నారు. స్వతంత్ర భారతదేశంలో జన్మించడం మన అదృష్టం అని అన్నారు. ఇంత గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను వారసత్వంగా పొందడం మనకు లభించిన గొప్ప అవకాశమని తెలిపారు. మన రాజ్యాంగాన్ని పొందడం మన అదృష్టం అని పేర్కొన్నారు. ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు మనకు ఉన్నాయని అన్నారు. దేశ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీని, జనవరి 26వ తేదీని ఎంతో ఘనంగా జరుపుకుంటామని, ఇలాంటి కార్యక్రమాలను కూడా ప్రతి సంవత్సరం స్వాతంత్ర్యం వెనుక ఎంతటి కృషి, త్యాగం, పోరాటం దాగి ఉందో మనం ఎప్పటికీ మరచిపోకూడదనే ఉద్దేశంతో నిర్వహిస్తుంటామని అన్నారు. మనం ఈరోజు చూస్తున్న జాతీయ పతాకం ఒక్క రోజులో రూపుదిద్దుకున్నది కాదు అని దాని వెనుక ఎన్నో సంవత్సరాల కృషి, ఎన్నో పోరాటాలు ఉన్నాయని తెలిపారు. మనం పొందిన స్వేచ్ఛను, మనకు లభించిన ఈ ప్రజాస్వామ్య వ్యవస్థను ఎంతో కృతజ్ఞతతో గుర్తుంచుకోవాలని అన్నారు. మనకు లభించిన ఈ స్వేచ్ఛను కాపాడుకోవడంతో పాటు, భవిష్యత్ తరాలకు మరింత బలమైన ప్రజాస్వామ్యాన్ని అందించేందుకు మన వంతు కృషి చేయాలన్నారు. కాకతీయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర సమాచార శాఖ ఆద్వర్యం లో నిర్వహించిన 'హర్ ఘర్ తిరంగా' పై పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అన్నారు. విద్యార్థులలో దేశం పట్ల బాధ్యత పెంపొందించటానికి ఇటువంటి కార్యక్రమాలు అవసరం అన్నారు. ఈ కార్యక్రమం లో కళా బృందాలు 'హర్ ఘర్ తిరంగా' పై ప్రదర్శించిన యక్షగానం విద్యార్థులను ఆకట్టుకుంది. క్విజ్, వక్తృత్వ, వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పోలీస్ కమిషనర్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ రజనీ లత,ప్రోగ్రామ్ ఇన్చార్జి సమత, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుపతిలో అలరించిన 'రావణ' పద్యనాటకం



- మిర్యాలగూడ కళాకారులకు ఘన సత్కారం

**మిర్యాలగూడ, ఆగస్టు 11 (నినాదం ):** స్థానిక మహతి కళాక్షేత్రంలో అంగరంగ వైభవంగా జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర నాట్యకళా పరిషత్తు 72వ వార్షిక జాతీయ స్థాయి పౌరాణిక నాటక పోటీల్లో భాగంగా ఈనెల 3 నుండి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం కళాకారులు ప్రదర్శించిన 'రావణ' పద్య నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. నేడు జరిగిన నాటక ప్రదర్శనల్లో కళాకారులు తమ అద్భుతమైన పద్య పఠనం, హావభావాలు మరియు సంభాషణలతో మహతి కళాక్షేత్రాన్ని పద్య నాటక సౌరభాలతో ముంచెత్తారు. రావణాసురుడి పాత్రలో నటులు చూపిన గాంభీర్యం, ఆహార్యం సభలోని నాటక ప్రియులను, పండితులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రాచీన పద్య నాటక వైభవాన్ని ప్రతిబింబిస్తూ కళాకారులు ఆలపించిన పద్యాలు ఆహూతుల నుంచి ఈలలు, చప్పట్లతో ప్రశంసలు అందుకున్నాయి. పౌరాణిక వాతావరణాన్ని తలపించేలా తీర్చిదిద్దిన రంగస్థలాలంకరణ, నేపథ్య సంగీతం నాటకానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం నటీనటులు తమ అనుభవజ్ఞతను చాటుకుంటూ ప్రతి పాత్రకూ ప్రాణప్రతిష్ఠ చేశారు. ప్రదర్శన అనంతరం పరిషత్తు నిర్వాహకులు మిర్యాలగూడ కళాకారులను దుశ్శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాట్యకళా పరిషత్తు ప్రతినిధులు, ప్రముఖ రంగస్థల నటులు, బాలల పౌరాణిక నాటికల విభాగానికి చెందిన కళాకారులు మరియు పెద్ద సంఖ్యలో నాటక ప్రేమికులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులతో సమావేశం



**కోదాడ,ఆగస్టు 11(నినాదం):** ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వరికి ప్రత్యామ్నాయ పంటల సాగుపై కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ ఆధ్వర్యంలో రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించారు. వరికి బదులుగా కంది, మినుము, పెసలు, బొబ్బర్లు వంటి పంటలను సాగు చేయాలని ఆర్డీవో సూచించారు. రైతుల పొలాలను పరిశీలించి, ప్రత్యామ్నాయ పంటలతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ పాలికి సురేష్, తహసీల్దార్ సంతోష్‌కిరణ్, ఆర్ఐ జగదీష్, జీపీఓ జబ్బార్, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సాగునీటిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి



**మిర్యాలగూడ ఆగస్టు 11 ( నినాదం):** వర్షాభావం వల్ల రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై ఖరీఫ్ సాగుపై అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏర్పడిన పరిస్థితులపై ఈనెల 13వ తేదీన జరిగే కృష్ణ నది మేనేజ్మెంట్ బోర్డులో వివరించాలని ఆయన కోరారు. ఇ శ్రీశైలం ప్రాజెక్టుకు 23 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారని శ్రీశైలం లో 182 టీఎంసీలు నీరు చేరిందని తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నుండి విద్యుత్ ఉత్పత్తి ద్వారా నాగార్జునసాగర్ కు 25 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఆయన తెలిపారు. శ్రీశైలం నుండి పోతిరెడ్డిపాడు ద్వారా 30 వేల క్యూసెక్కుల నీటిని రాయలసీమకు పంపుతున్నారని తెలిపారు. డ్యాములన్ని నిండిన తర్వాతనే సాగరకు నీటిని విడుదల చేస్తామండటం అన్యాయమని అన్నా రు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి పరశురాములు పట్టణ కమిటీ కార్యదర్శి భావండ్ల పాండు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఉప్పుతల్ల మహేష్



**మిర్యాలగూడ ఆగస్టు 11 (నినాదం ):** ఉపసర్పంచ్ల ఫోరం నల్గొండ జిల్లా అధ్యక్షుడు గాదె రాజశేఖర్ రెడ్డి గారి ప్రతిపాదన మేరకు రాష్ట్ర అధ్యక్షులు గౌరవ బొట్ల కార్తీక్ మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామం ఉపసర్పంచ్ ఉప్పుతల్ల మ హేష్ ను ఏకగ్రీవంగా నల్లగొండ జిల్లా జనరల్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, ఎంతో నమ్మకంతో జిల్లా బాధ్యతను తనాపై పెట్టినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గౌరవ ఉపసర్పంచ్ల సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఫోటో కాల్ ప్రకారం ఉపసర్పంచ్ల సమస్యలు పరిష్కారం జరిగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

# అండర్ డ్రైనేజీ పనుల్లో నాణ్యత ఏదీ?

పారిశుద్ధ్య లోపంతో పట్టణం అస్తవ్యస్తం
నూతన కాంట్రాక్టర్‌తో పనులు పునరుద్ధరించాల్సిందే...
స్పందించకపోతే న్యాయపోరాటం, ప్రత్యక్ష ఆందోళన
22వ వార్డులో యు జి డి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే బొల్లం





**కోదాడ,ఆగస్టు 11(నినాదం):** కోదాడ పట్టణంలో జరుగుతున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూజీడీ) పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కోదాడ 22వ వార్డులో యూజీడీ పనులను ముఖ్య నాయకులతో కలిసి పరిశీలించి, పనుల వల్ల ఎదుర వుతున్న సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. పనుల కోసం తవ్విన గుంతల్లో వర్షపు నీరు నిలిచి పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయని, దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. అంతర్గత రహదారులు గుంతలమయంగా మారడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొందన్నారు. యూజీడీ పైపులు వేసి నెలలు గడుస్తున్నా రోడ్ల పునరుద్ధరణలో జాప్యం జరుగుతోందని, దీంతో విద్యుత్, మిషన్ భగీరథ పైపులు దెబ్బతిని ప్రజలకు తాగునీటి ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. అభివృద్ధి పనులకు తాము వ్యతిరేకం కాదని, అయితే నాణ్యత ప్రమాణాలను పక్కన పెట్టి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సమర్థనీయం కాదన్నారు. డిఫాల్ట్ కాంట్రాక్టర్ స్థానంలో సమర్థుడైన కాంట్రాక్టర్‌ను నియమించి శాస్త్రీయ పద్ధతుల్లో యూజీడీ పనులు పూర్తి చేయాలని కోరారు. కలెక్టర్ వెంటనే జోక్యం చేసుకుని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజల సమస్యల పరిష్కారం కోసం న్యాయపోరాటంతో పాటు ప్రత్యక్ష ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎస్కే నయీమ్, గొర్రె రాజేష్, కరీముల్లా బాబా, ఉపేందర్‌గౌడ్, మల్లయ్యగౌడ్, తాజ్‌బాబా, చలిగంటి వెంకట్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి మాస కళ్యాణం



**సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 11 (నినాదం):** జిల్లా కేంద్రంలోని బొడ్రాయి బజార్ లో గల శ్రీవేదాంత భజన మందిరంలోని సీతారామ చంద్రస్వామి వారి పునర్వసు జన్మ నక్షత్ర సందర్భంగా మంగళవారం స్వామివారి మాస కళ్యాణంను దేవాలయ అర్చకులు దరూరి సింగరాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి ఉత్సవ విగ్రహములకు పంచామృత అభిషేకం నిర్వహించారు. పట్టు వస్త్రాలు అలంకరింపజేసి, వివిధ రకాల పూలతో అలంకారం చేసి వివిధ రకాల పండ్లతో నైవేద్యం సమర్పించారు. శాస్త్రోక్తంగా కళ్యాణతంతును నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవేదాంత భజన మందిరం అధ్యక్షులు రాచర్ల వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి నకర కంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్,ఈగ వెంకటేశ్వర్లు, షీలా శంకర్, సోమ సుమన్, వాసా కృష్ణ,చి0త వెంకన్న, అర్చకులు ధరూరి రాఘవాచార్యులు, మందిర మహిళా మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ,ఆగస్టు 11 (నినాదం):** మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. మంగళవారం 3వ డివిజన్‌లోని మహిళలకు అరెపల్లిలోని వికె గార్డెన్స్ లో ఇందిర మహిళా శక్తి చీరాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరల్లో నాణ్యత లోపం ఉండడంతో ఆడపడుచులు వాటిని ఉపయోగించలేకపోయారనీ, మన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మంచి నాణ్యతతో కూడిన, ఉపయోగపడే చీరలను తయారు చేయించి మహిళలకు అందిస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యతతో కూడిన కానుకను అందజేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. మహిళలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు అరుణకర్,మాజీ కార్పొరేటర్ జన్ను అనిల్ శిభారాణి, సొసైటీ చైర్మెన్ బుద్దే పెద్దన్న, సీనియర్ నాయకులు అభిషేకం,సంపత్, సుధాకర్,రవికుమార్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## రాజీమార్గమే.. ఉత్తమ పరిష్కారం

కేసుల పరిష్కారంతో సమయం, ఖర్చు ఆదా చేసుకోవచ్చు
సోమనపల్లి కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో న్యాయ అవగాహన సదస్సు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, ఆగస్టు 11(నినాదం):** కేసుల పరిష్కారంలో రాజీ, మధ్యవర్తిత్వం ఉత్తమ మార్గాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పుప్పాల శ్రీనివాస్ అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మొబైల్ వ్యాన్ ద్వారా జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి గ్రామంలోని కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్‌లో న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమస్యలు తలెత్తినప్పుడు కోర్టులను ఆశ్రయించే ముందు, ఇప్పటికే నమోదైన కేసుల్లోనూ ఇరుపక్షాల సమ్మతితో రాజీ, మధ్యవర్తిత్వం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం ఉత్తమమన్నారు. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు ఇరుపక్షాలకు ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కే. అక్షయ, సూపరింటెండెంట్ రఘురామ్ మాట్లాడుతూ.. ప్రజలు కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అంకుశపురం, టేకుమట్ల, చిట్యాల గ్రామాల్లోనూ న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్సై అమూల్య, అంకుశపురం సర్పంచ్ తోట సాగర్, స్థానిక నాయకులు పోతనవేణి ఐలయ్య, బొల్లపెల్లి శ్రీనివాస్, థౌటం నవీన్, మారాపెల్లి మల్లేష్, ఎలుకటి రాజయ్య, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది దేవేందర్, కే. మహిత, రమ్య, అలేఖ్య, కే. వెంకటేష్, ఎం. రాజ్‌కుమార్, గౌతమి, మీడియేటర్ అంబాల ఆనందం, పారా లీగల్ వాలంటీర్లు రమేష్, తిరుపతి, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



# 31లోగా దరఖాస్తులు సమర్పించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం):** చేయూత సామాజిక భద్రత పింఛన్ల మంజూరుకు ఆగస్టు 31లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కలెక్టర్ చాంబర్ లో సామాజిక భద్రత పింఛన్లు మంజూరుకు దరఖాస్తుల అంశంపై డీఆర్డీఓతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేయూత సామాజిక భద్రత పింఛన్ల పథకంలో భాగంగా అర్హులైన కొత్త లబ్ధిదారులకు పింఛన్లు మంజూరుకు దరఖాస్తులు స్వీకరించాలని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, కల్లు గీత కార్మికులు, చేనేత కార్మికులు, బోదకాలు, తలసేమియా, సికిల్ సెల్ డిసీజ్, హిమోఫిలియా వంటి రక్త రుగ్మతలతో బాధపడుతున్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక 99 రోజుల గ్రామసభలు, ప్రజావాణి కార్యక్రమాల్లో ఇప్పటికే అవసరమైన ఆధారాలతో దరఖాస్తు చేసుకున్న వారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. అర్హులైన వారు అవసరమైన ధృవీకరణ పత్రాలతో తమ దరఖాస్తులను ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్ల వద్ద సమర్పించి తప్పనిసరిగా రసీదు పొందాలని కలెక్టర్ సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా అవసరమైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డీఓ బాలకృష్ణ, డిపిఎం రవి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ నిలువలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- అధికారులను ఆదేశించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు



**హనుమకొండ,ఆగస్టు 11 (నినాదం):** రిజర్వాయర్ విలువలపై ప్రత్యేక దృష్టి సారించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు అధికారుల ఆదేశించారు. హన్మకొండ జిల్లా చింతగట్టులోని చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో దేవాదుల ప్రాజెక్టు నీటి నిర్వహణ వినియోగంపై మంగళవారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వర్ధన్నపేట ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు,తాగునీటి ఎత్తిపోతలు, పంపుహౌస్‌ల పనితీరు, రిజర్వాయర్ల నిల్వలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షాలు లేక రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతులకు సరిపడ నీటిని కాలువల ద్వారా అందజేయాలన్నారు. ముఖ్యంగా పర్వతగిరి రిజర్వాయర్ లో నీటిని విడుదల చేయాలని, వాటి వల్ల ఎంతో మంది రైతులకు లబ్ది కలుగుతుందన్నారు. సౌత్,లెఫ్ట్ కెనాల్ ద్వారా నీటిని 15 రోజుకు నిరంతరం విడుదల చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పారదర్శకంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రీహరి ,యశస్వినిరెడ్డి, గండ్ర సత్యనారాయణ రావు,ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ చేయూత పెన్షన్లు



**ఆలేరు, ఆగస్టు,11(నినాదం):** చేయూత పథకం ద్వారా నూతన పెన్షన్ల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పరిశీలించారు. మంగళవారం యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని ఆయన సందర్శించి, పెన్షన్ కోసం వచ్చిన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలు, పరిస్థితులను అడిగి తెలుసుకుని దరఖాస్తుల స్వీకరణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అయిలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత ఉన్న ఏ ఒక్కరూ పెన్షన్ పొందకుండా మిగిలిపోకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి గ్రామాల్లో సర్పంచులు, గ్రామశాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండి చేయూత పథకం కింద నూతన పెన్షన్లకు అర్హులైన వారి దరఖాస్తుల స్వీకరణకు సహకరించాలని ఆయన కోరారు. అర్హులైన వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, ఇతర లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

# మండల అభివృద్ధికి సమష్టిగా కృషి చేయాలి

**సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు**





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11 (నినాదం) :** మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో సమష్టిగా కృషి చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు సూచించారు. కౌటాల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళ వారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర అంశాలపై సమీక్షించారు. గ్రామాల్లో ప్రజలు, సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పరిష్కరించాలని వారు సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టాలని పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. ప్రజాప్రతినిధులు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు. ప్రతి గ్రామానికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్సీ దండే విఠల్, ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు కోరారు. ప్రజా సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ శాఖ లో చిన్నారులు, వృద్ధుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి

**కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులను సమర్థవంతంగా నిర్వహించాలి**
**వంటశాలలు, వసతి గదులు, పరిసరాల పరిశుభ్రతపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలి**
**సుల్తానాబాద్ మండలంలోని సంక్షేమ సంస్థలు, బాల రక్ష భవన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**





**సుల్తానాబాద్ , ఆగస్టు-11(నినాదం):** సంక్షేమ శాఖ లో వసతి పొందుతున్న చిన్నారు లు, వృద్ధులకు మెరుగైన సౌకర్యాలు, భద్రత, అవసరమైన సంరక్షణ అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సుల్తానాబాద్ మండలం లోని క్యాడర్ దివ్యాంగుల పాఠశాల, వృద్ధాశ్రమం, బాల సదనం పాఠశాల, మండల విద్యా వనరుల కేంద్రాన్ని, అలాగే పెద్దపల్లిలోని రంగంపల్లి బాల రక్షకభవన్ ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా సంస్థల్లోని వసతి సౌకర్యాలు, సిబ్బంది విధుల నిర్వహణ, చిన్నారులు, వృద్ధులకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వంట శాలలు, డార్మిటరీలను జిల్లా కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వంట శాలల్లో పరిశుభ్రత, ఆహార నాణ్యత, పరిసరాల నిర్వహణ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకు న్నారు. వసతి గదుల్లో పరిశుభ్రత, తగిన సౌకర్యాలు, చిన్నారులు, వృద్ధుల భద్రతకు తీసుకుంటున్న చర్యలను పరిశీలించి, అవసరమైన చోట తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. సిబ్బంది విధుల నిర్వహణపై ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రతి ఉద్యోగి నిర్ణీత సమయానికి విధులకు హాజరై, తమకు కేటాయించిన బాధ్యతలను పూర్తి స్థాయి బాధ్యతతో, సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా సంస్థల నిర్వహణపై సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. చిన్నారులు, వృద్ధుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వారి ఆరోగ్యం, భద్రత, ఆహారం, వసతి తదితర అంశాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, వారి అవసరాలను గుర్తించి తక్షణమే పరిష్కరించే విధంగా అధికారులు, సిబ్బంది పనిచేయాలని ఆదేశించారు.

**బాల రక్షక భవన్‌లో..**

చిన్నారుల సంరక్షణ, రక్షణకు సంబంధించిన అంశాలను సమీక్షించారు. అక్కడ పనిచేస్తున్న ప్రతి సిబ్బంది తమకు కేటాయించిన జాబ్ చార్ట్ ప్రకారం విధులను తప్పనిసరిగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సిబ్బంది బాధ్యతలను స్పష్టంగా నిర్వర్తించేలా సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. అనంతరం పోక్సో కేసులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాలలపై లైంగిక వేధింపులు, హింస వంటి ఘటనలు చోటుచేసుకున్నప్పుడు బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, అవసరమైన సహాయం, కౌన్సెలింగ్ తదితర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాల రక్షక వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేసేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. భరోసా కేంద్రాలను కూడా పరిశీలించి బాలల రక్షణ, సంరక్షణకు సంబంధించిన కేసులను సున్నితంగా పరిగణించి, బాధితులకు అవసరమైన సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలల సంరక్షణకు సంబంధించిన ప్రభుత్వ సేవలు, రక్షణ వ్యవస్థలపై గ్రామస్థాయి నుంచి ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాలలపై జరిగే హింస, వేధింపులు, నిర్లక్ష్యం వంటి ఘటనలను గుర్తించి సంబంధిత వ్యవస్థల దృష్టికి తీసుకువచ్చేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, తద్వారా అవసరమైన ప్రతి కేసు అధికారుల దృష్టికి వచ్చి బాధిత చిన్నారులకు సకాలంలో రక్షణ, సహాయం అందించేందుకు అవకాశం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు, సంస్థల నిర్వాహకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో అసిస్టెంట్ కుకింగ్ పోస్ట్

**ఎంఈఓ వాసాల ప్రభాకర్**

**కాగజ్ నగర్, ఆగస్ట్11(నినాదం):** స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో ఖాళీగా ఉన్న ఒక అసిస్టెంట్ కుక్ పోస్టు భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని 18 నుండి 45 సంవత్సరాల వయస్సు గల అర్హులైన మహిళా అభ్యర్థులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. అభ్యర్థులు కనీసం 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని ఎంఈఓ తెలిపారు. ఆసక్తి గలవారు తమ 7వ తరగతి మార్కుల మెమో, నివాస ధ్రువీకరణ పత్రం, ఇతర విద్యా అర్హతల సర్టిఫికెట్ల రెండు సెట్ల జిరాక్స్ ప్రతులపై గజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించి, ఈనెల 17వ తేదీ సాయంత్రం 4:00 గంటల లోగా మండల విద్యా వనరుల కేంద్రం లో సమర్పించాలని సూచించారు. దరఖాస్తు నమూనా మరియు ఇతర పూర్తి వివరాల కోసం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన తెలిపారు

# ఈ హెచ్ ఎస్ అమలు ఇంకెప్పుడు

**టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దర్శనం దేవేందర్**



**నిర్మల్ ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం):** ప్రభుత్వం అమలు చేస్తానన్న ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ ఇప్పటివరకు, పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం చాలా బాధాకరమని, మూడు నెలల నుండి ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతంలో నుండి కోత విధించి నప్పటికీ ఇంకా హెల్త్ కార్డ్స్ ఇష్యూ చేయక పోవడం సమంజసం కాదని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దర్శనం దేవేందర్, గడ్డం భూమన్న లు పేర్కొన్నారు. మంగళవారం నాడు తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా సారంగాపూర్ మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా బీరవెల్లి ఉన్నత పాఠశాలలో జిల్లా బాధ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన అనేకమైన సమస్యలు పెండింగ్లో ఉన్నాయని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు మరియు పెన్షనర్లకు రావాల్సిన పిఆర్సిని వెంటనే మంజూరు చేయాలని, పెండింగ్ లో ఉన్న ఆరు డీఏలను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయులకు పదోన్నతులతో కూడిన బదిలీలను చేపట్టాలని, ఉమ్మడి సర్వీసు రూల్స్ సమస్యను అధిగమించి అర్హులైన ఉపాధ్యాయులకు జేఎల్ లుగా పదోన్నతులు కల్పించాలని, సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. పై అంశాల సంబంధించి త్వరలోనే ఉద్యమ కార్యాచరణను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పుట్ట రవి కిరణ్, తాళ్ల చిన్నయ్య మొదలగువారు పాల్గొన్నారు.

# మహిళా సంఘం భవనం ప్రారంభం





**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 11(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం నజ్రూల్‌నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సంఘం భవనాన్ని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు భవనాన్ని పరిశీలించి మహిళా సంఘాల సభ్యులతో మాట్లాడారు. మహిళా సంఘాలను మరింత బలోపేతం చేయడంతో పాటు మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలకు అందుతున్న ఉపాధి, శిక్షణ అవకాశాలను వినియోగించుకుని అన్ని రంగాల్లో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. గ్రామంలో నిర్మించిన మహిళా సంఘం భవనం మహిళల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. మహిళల అభ్యున్నతితో పాటు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సేంద్రీయ పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి రామకృష్ణ





**కాగజ్‌నగర్, ఆగస్ట్11( నినాదం ) :** కాగజ్‌నగర్ మండలం కోసిని గ్రామంలో రైతు వెంకటేశ్వరరావు చేపడుతున్న సేంద్రీయ సాగును మంగళవారం మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ పరిశీలించారు. పొలంలో జీవామృతం తయారీ విధానం, సహజ వ్యవసాయ పద్ధతులను పరిశీలించి, నేల సారం పెంపొందించడంపై రైతుకు సూచనలు చేశారు. రసాయనాల వినియోగం తగ్గించి సేంద్రీయ పద్ధతులు పాటించడం వల్ల ఆరోగ్యకమైన పంట దిగుబడితో పాటు దీర్ఘకాలిక ఆర్థిక ప్రయోజనాలు లభిస్తాయని చెప్పారు. సేంద్రీయ సాగు చేసే రైతులకు ప్రభుత్వ పరంగా సాంకేతిక మార్గదర్శకత్వం, అవసరమైన ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు సృజన, శ్రీనివాస్, ఏటీఎమ్ శ్రీనివాస్ మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి ప్రతిపాదనపై క్షేత్ర పరిశీలన

**కేంద్ర అటవీ శాఖ అధికారి పర్యటన**



**లక్ష్మీదేవిపల్లి ఆగస్టు 11 (నినాదం):** జాతీయ రహదారి అభివృద్ధికి అటవీ, పర్యావరణ అనుమతుల ప్రక్రియలో భాగంగా కేంద్ర అటవీ శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎస్. యువరాజ్, ఐఎఫ్ఎస్ మంగళవారం జిల్లాలో పర్యటించి ప్రతిపాదిత రహదారి మార్గాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్‌హెచ్-930పీ పరిధిలో నెహ్రూనగర్--కొత్తగూడెం సెక్షన్‌లో కిలోమీటర్ 178.500 నుంచి 230.580 వరకు రహదారిని రెండు/నాలుగు లేన్లుగా అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించారు. ఇందుకోసం 78.1804 హెక్టార్ల అటవీ భూమిని డైవర్షన్‌కు ప్రతిపాదించారు. రహదారి అలైన్‌మెంట్, అటవీ ప్రాంతాలు, వృక్ష సంపద, పర్యావరణ అంశాలను కేంద్ర అధికారి పరిశీలించారు. తెలంగాణ అటవీ శాఖ అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన రికార్డులు, మ్యాపులు, వివరాలను అందించారు. అభివృద్ధి పనులకు సహకరిస్తూనే అటవీ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో సీసీఎఫ్ డాక్టర్ డి. భీమా నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఏసీఎఫ్ కరుణాకరాచారి, ఎఫ్ఆర్ఓలు, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనం ఎత్తిన ఎస్సై.. భక్తి చాటిన ఖాకీ!

**విధుల్లో కఠినత్వం.. భక్తిలో మానవత్వం**



**మంచిర్యాల, ఆగస్టు 11 (నినాదం):** ఖాకీ అంటే కేవలం క్రమశిక్షణ.. విధి నిర్వహణ.. నేరస్తులపై కఠిన చర్యలు మాత్రమే కాదు. అవసరమైనప్పుడు ప్రజలతో మమేకమై, వారి విశ్వాసాలు.. సంప్రదాయాలకు గౌరవం ఇవ్వడమూ పోలీసు బాధ్యతలో భాగమేనని మందమర్రి ఎస్సై నరేష్ చాటిచెప్పారు. పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తూనే భక్తుడిగా మారి అమ్మవారికి బోనం ఎత్తిన ఆయన తీరు స్థానికులను ఆకట్టుకుంది. మందమర్రిలో నిర్వహించిన బోనాల వేడుకల్లో ఎస్సై నరేష్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. పోలీస్ దుస్తుల్లో బోనం ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు. పోలీసు అధికారి అయి ఉండి కూడా ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా సాధారణ భక్తుడిలా వేడుకల్లో పాల్గొనడం అక్కడి ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రజలతో పోలీసుల అనుబంధానికి ప్రతీకసాధారణంగా పోలీసులను ప్రజలు విధులు, కేసులు, తనిఖీలు, బందోబస్తు వంటి అంశాలతోనే చూస్తుంటారు. అయితే సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో పోలీసు అధికారులు ప్రజలతో కలిసిమెలిసి పాల్గొంటే పోలీసు శాఖపై ప్రజల్లో మరింత సాన్నిహిత్యం ఏర్పడుతుంది. ఎస్సై నరేష్ బోనం ఎత్తడం కూడా అదే సందేశాన్ని అందించిందని స్థానికులు పేర్కొన్నారు.

**ఖాకీ వెనుక ఓ భక్తుడు..** విధి నిర్వహణలో కఠినంగా కనిపించే ఖాకీ దుస్తుల వెనుక కూడా ఓ సాధారణ మనిషి ఉంటాడనే విషయాన్ని ఈ ఘటన మరోసారి గుర్తుచేసింది. ప్రజల విశ్వాసాలను గౌరవిస్తూ వారి పండుగలో భాగస్వామ్యం కావడం ద్వారా ఎస్సై నరేష్ తనలోని మానవీయ కోణాన్ని చాటుకున్నారు.

**పోలీసు.. ప్రజలు.. ఒకే బాటలో..**

పోలీసులు ప్రజలకు దూరంగా కాకుండా వారితో కలిసి నడిచినప్పుడే స్నేహపూర్వక పోలీసింగ్‌కు మరింత బలం చేకూరుతుంది. పండుగల్లో ప్రజలతో కలిసి పాల్గొనడం, వారి సమస్యలను తెలుసుకోవడం, భరోసా కల్పించడం ద్వారా పోలీసు-ప్రజల మధ్య నమ్మకం మరింత పెరుగుతుంది. మందమర్రిలో ఎస్సై నరేష్ బోనం ఎత్తిన దృశ్యం ఆ అనుబంధానికి ప్రతీకగా నిలిచింది.

# కోశాధికారి గా ఎన్నిక ఐన నరసింహారావును అభినందించిన పోలీస్ కమిషనర్



**తల్లాడ, ఆగస్టు 11(నినాదం ) :** ఖమ్మం పోలీస్ అసోసియేషన్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి, నూతన కార్యవర్గంగా ఎన్నికైన పోలీసు అధికారులకు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించారు. ఈ సందర్భంగా తల్లాడ మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ తడికమళ్ల నరసింహారావు కోశాధికారిగా ఎన్నికల కావడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం పోలీస్ కమిషనర్ ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూపోలీస్ శాఖ గౌరవాన్ని మరింత పెంచేలా వ్యవహరించాలని, పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసేలా తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# రైలు మార్గం ద్వారా మహారాష్ట్రకు తరలిస్తున్న పీడీఎస్ బియ్యం పట్టివేత



**కాగాజ్ నగర్: ఆగస్ట్ 11(నినాదం):** సిర్పూర్-టి రైల్వే స్టేషన్‌లో మంగళ వారం ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అధికారి రాజ్ కుమార్ తో కలిసి సింగరేణి రైల్లో తనిఖీలు నిర్వహించరు ఈ తనిఖీల్లో సుమారు 15 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం. పట్టుకొన్నారు. సంబంధిత వ్యక్తులు బియ్యాన్ని వదిలి పరార య్యారు. స్వాధీనం చేసుకున్న బియ్యా న్ని సీజ్ చేసి కేసు నమోదు చేసి, సంబంధిత వ్యక్తులను గుర్తించేందు కు విచారణ చేపట్టమని ప్రభుత్వ రాయితీ పీడీఎస్ బియ్యాన్ని అక్రమం గా తరలించడం, నిల్వ చేయడం లేదా దుర్వినియోగం చేయడం చట్టరీత్యా నేరం. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. అధికారులు అన్నారు

# అల్లపల్లి పీహెచ్‌సీ సమస్యలపై డీఎంహెచ్ఓ సమీక్ష

**నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం**



**ఆళ్లపల్లి, ఆగస్టు11(నినాదం):** అల్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో (పీహెచ్‌సీ) ఎదురవుతున్న వివిధ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ తుకారం రాథోడ్ మంగళవారం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్ర సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి స్థానిక సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రిలోని పలు రికార్డులను, సిబ్బంది హాజరు పట్టికను, ఉచిత మందుల నిల్వలను సమగ్రంగా పరిశీలించారు. వర్షా కాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు (ఋతుపవన వ్యాధులు) ప్రబలకుండా చేపట్టాల్సిన ముందస్తు ప్రణాళికలు, క్రిమిసంహారక చర్యలపై సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ఆసుపత్రి ఆవరణలో పారిశుధ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అర్హులందరికీ త్వరితగతిన అందేలా చూడాలని పిలుపునిచ్చారు.

**కార్యక్రమంలో పాల్గొన్నవారు..** ఈ సమీక్షా సమావేశంలో జిల్లా ఉప వైద్యాధికారి (డిప్యూటీ డిఎమ్‌హెచ్ఓ) డాక్టర్ ప్రతాప్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ గోపాల్, ఆరోగ్య బోధకురాలు రమాదేవి, మధ్యస్థాయి ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు (ఎమ్ఎల్‌హెచ్‌పీ), కనిష్ఠ సహాయకులు (జూనియర్ అసిస్టెంట్), ఏఎన్ఎంలు, ఆరోగ్య సహాయకులు (హెల్త్ అసిస్టెంట్స్), ప్రయోగశాల సాంకేతిక నిపుణులు (ల్యాబ్ టెక్నీషియన్), ఔషధ విక్రేత (ఫార్మాసిస్ట్), ఆసుపత్రి సహాయకులు (ఎఫ్ఎన్ఓ) తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 200 మీటర్ల త్రివర్ణంతో సుల్తానాబాద్‌లో దేశభక్తి వెల్లువ

**2 వేల మంది విద్యార్థులతో బీజేపీ ఘన తిరంగా ర్యాలీ**





**సుల్తానాబాద్, ఆగస్టు 11(నినాదం):** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సుల్తా నాబాద్ మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. మండల బీజేపీ అధ్యక్షులు కందుల శ్రీనివాస్, హ ర్ ఘర్ తిరంగా కన్వీనర్ ఉషణ అన్వేష్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ ర్యాలీలో సుమారు 2 వేల మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సుమారు 200 మీటర్ల పొడవైన భారీ జాతీయ జెండాను విద్యార్థులు చేతబట్టి పట్టణ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించగా, దేశభక్తి నినాదాలతో సుల్తానాబాద్ మార్మోగింది. కార్యక్ర మానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి, రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్‌రెడ్డి, ఉ మ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు మీసా అర్జున్‌రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సంద ర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ జాతీయ జెండా దేశ సార్వభౌమత్వం, ఐక్యత, త్యాగాలకు ప్రతీక అన్నారు. దేశభక్తి స్ఫూర్తిని ప్రతి ఇంటికీ చేర్చడమే హర్ ఘర్ తిరంగా లక్ష్యమన్నారు. మండల అధ్య క్షులు కందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొని ర్యాలీని విజయవంతం చేయడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ధ్యేయం

**ఎమ్మెల్యే రాందాస్ నాయక్**



**వైరా, ఆగస్టు 11,(నినాదం ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కొనియాడారు. మంగళవారం క్యాంప్ కార్యాలయంలో నిరు పేద లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, మున్సిపాలిటీ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. పేదలకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, వృద్ధులకు పెన్షన్లు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత విద్యుత్తు, రైతులకు రైతు భరోసా, రెండు లక్షల రూపాయల రుణమాఫీ, సబ్సిడీపై యంత్ర పరికరాలు,మహిళలకు వడ్డీలేని రుణాలు అందించారని అన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాలని అధికారులను కోరారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే చేతుల మీదుగా యూనిఫామ్ అందించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం చంద్రశేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు వీరంశెట్టి సీతారాములు, వైస్ చైర్మన్ కట్ల సంతోష్, పీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, ఆత్మ కమిటీ చైర్మన్ మట్టూరి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు పమ్మి అశోక్, దొడ్డా పుల్లయ్య, గుమ్మా రోశయ్య, మచ్చా బుజ్జి, గ్రామ సర్పంచులు, వార్డ్ కౌన్సిలర్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఫోటో: కళ్యాణ లక్ష్మి చెక్కును లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తదితరులు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయాలి

### జీహెచ్ఎంసీ శంషాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ

**రాజేంద్రనగర్, ఆగస్టు 11( నినాదం):** ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని శంశాబాద్ జోనల్ కమిషనర్ కె. చంద్రకళ అధికారులను ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ అమలు, ఫీజు వసూళ్ల వేగవంతం అర్హత కలిగిన దరఖాస్తుదా రులకు ప్రొసీడింగ్స్ జారీపై సమీక్ష సమావేశం నిర్వహించారు. శంషాబాద్ జోన్ పరిధిలోని ఆదిబట్ల సర్కిల్–15, బడంగ్‌పేట్ సర్కిల్–16, జల్‌పల్లి సర్కిల్–17 శంషాబాద్ సర్కిల్–18కు చెందిన వార్డు అధికారులతో సమావేశం నిర్వహించి, ఆయా సర్కిళ్లలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులు, పెండింగ్ దరఖా స్తులు, ఫీజు చెల్లింపులు మరియు ప్రొసీడింగ్స్ జారీ ప్రక్రియపై జోనల్ కమిషనర్ సమీక్షించారు.





ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ కె. చంద్రకళ మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగ`తిన పరిశీలించి అర్హత కలిగిన దరఖా స్తుదారుల నుంచి పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి అర్హత కలిగిన దరఖాస్తుదారుల నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, ఫీజు చెల్లించిన అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ప్రొసీడింగ్స్‌ను ఎలాంటి జాప్యం లేకుండా జారీ చేయాలని మొత్తం ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆమె సూచించారు. ప్రతి వార్డులో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ కేసులను వార్డు వారీగా సమీక్షిస్తూ నిర్దేశిత లక్ష్యాల ను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు ఎల్ ఆర్ఎస్ ప్రక్రియపై స్పష్టమైన సమాచారం అందిస్తూ, వారి సందేహాలు మరియు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. ఈ సమావేశంలో చీఫ్ సిటీ ప్లానర్ కె.ఎన్. మెహ్రా, శంషాబాద్ జోన్‌కు చెందిన అసిస్టెంట్ సిటీ ప్లానర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు అధికారులు మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ట్రంప్ టవర్స్..

### 800 అడుగుల ఆకాశహర్మ్యాలు



**హైదరాబాద్ బ్యూరో, ఆగస్టు11 (నినాదం) :** దక్షిణ భారతదేశంలో తొలి సారిగా ట్రంప్ బ్రాండ్ అడుగుపెడు తోంది. ట్రైబెకా డెవలపర్స్, ఐరా రియల్టీ భాగస్వామ్యంతో కోకాపేట్ గోల్డెన్ మైల్‌లో 'ట్రంప్ టవర్స్ హైదరాబాద్' లగ్జరీ రెసిడెన్షియల్ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ప్రకటిం చింది. సుమారు 800 అడుగుల ఎత్తులో 65 అంతస్తులతో రెండు టవర్లు నిర్మించనున్నారు. 28వ అంతస్తులో రెండు టవర్లను కలుపుతూ సస్పెండెడ్ స్కైబ్రిడ్జ్, దానిపై ట్రంప్ క్లబ్ ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్ట్‌లో 450కు పైగా లగ్జరీ నివాసాలు ఉండను న్నాయి. ముంబై, పుణే, గురుగ్రామ్, నోయిడా, కోల్‌కతా తర్వాత హైదరాబా ద్‌లో ట్రంప్ బ్రాండ్ ప్రాజెక్ట్‌ను చేపడుతున్నట్లు ట్రైబెకా తెలిపింది. ప్రాజెక్ట్‌కు రెరా రిజిస్ట్రేషన్ పూర్తికాగా, ప్రస్తుతం ఎక్స్‌ప్రెషన్స్ ఆఫ్ ఇంట్రెస్ట్ స్వీకరణ ప్రారంభమైంది.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక నిఘా

### అధికారుల సమన్వయంతో బాధితులకు న్యాయం

### కలెక్టర్ దివాకర టీఎస్






**ఖమ్మం, ప్రతినిధి, ఆగస్టు 11:( నినాదం) :** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఆదేశించారు. ప్రభుత్వం మంజూరు చేసిన పరిహారాన్ని అర్హులైన బాధితులకు వెంటనే అందించాలని, పరిహారం ఫైళ్లను పెండింగ్‌లో ఉంచరాదని స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌తో కలిసి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు. అట్రాసిటీ చట్టం అమలుపై ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయిలో సమీక్ష నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. కమిటీ సభ్యులు సమావేశంలో ప్రస్తావించిన ప్రతి అంశంపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. ప్రతి నెల మండల స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాల్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తహసీల్దార్లు, పోలీస్ అధికారులు సమన్వయంతో కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రతి మండలంలో కనీసం 100 మంది పాల్గొనేలా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. పరిహారం ఫైళ్లపై ప్రత్యేక దృష్టి పోలీసుల విచారణ పూర్తయి నివేదిక అందిన తర్వాత పరిహారం ఫైళ్లను పెండింగ్‌లో ఉంచరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి నిధులు విడుదలైన వెంటనే అర్హులైన బాధితులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అట్రాసిటీ చట్టం కింద నమోదైన కేసుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని, కోర్టుల్లో ఉన్న కేసులను సమర్థవంతంగా ఫాలోఅప్ చేయాలని సూచించారు.

**2026లో 53 కేసుల నమోదు..**

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ 2026లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద 62 ఫిర్యాదులు అందాయని తెలిపారు. విచారణ అనంతరం 9 ఫిర్యాదులు తప్పుడు ఫిర్యాదులుగా తేలగా, 53 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి చార్జిషీట్లు దాఖలు చేస్తున్నామని, బాధితులకు సకాలంలో న్యాయం అందేలా చర్యలు తీసుకుంటున్నా మని తెలిపారు. అట్రాసిటీ చట్టంపై ప్రజలకు అవగాహన పెంచడంతో పాటు, మాదకద్రవ్యాల నియంత్రణకు కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సంక్షేమానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా జిల్లాలోని 101 ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు బీఏఎస్ పథకాన్ని విస్తరించినందుకు మానిటరింగ్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను అభినందించారు. సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయలక్ష్మి, ఎస్సీ అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ముజాహిద్, డీఆర్‌డీఓ శ్రీరామ్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసరావు, మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అక్రమ తైబజార్ వసూళ్లను వెంటనే నిలిపివేయాలి

### అదనపు కలెక్టర్ సంగీత, మున్సిపల్ కమిషనర్ నరేందర్‌రెడ్డికి కౌన్సిలర్ల వినతి

**జిన్నారం, ఆగస్టు11 (నినాదం) :** మున్సిపల్ కేంద్రం జిన్నారంలో నిర్వహిస్తున్న వారాం తపు సంతలో అక్రమంగా చేపడుతున్న తైబజార్ వసూళ్లను వెంటనే నిలిపివేయాలని స్థానిక కౌన్సిలర్లు స్వప్న రాజేందర్‌రెడ్డి, దీనా ప్రవీణ్, వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ సంగీత, జిన్నారం మున్సిపల్ కమిషనర్ నరేందర్‌రెడ్డికి స్థానిక వ్యాపారులు, రైతులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. జిన్నారం వారాంతపు సంతకు చిన్న, సన్నకారు రైతులు తాము పండించిన పంటలను విక్రయించేందుకు వస్తుంటారని తెలిపారు. అయితే వారి నుంచి తైబజార్ పేరుతో ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారని ఆరోపిం చారు. రైతులు, చిరు వ్యాపారులపై అదనపు ఆర్థిక భారం పడకుండా అధికారులు తక్షణమే స్పందించి అక్రమ వసూళ్లను నిలిపివేయాలని కోరారు. అదేవిధంగా గ్రామంలోని దుకాణాలకు సరుకులు తీసుకువచ్చే వాహనాల నుంచి సైతం రూ. 150 చొప్పున వసూలు చేయడం బాధాకరమని వారు పేర్కొన్నారు. తైబజార్ వసూళ్లపై అధికారులు సమగ్రంగా విచారణ జరిపి, నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు జరుగుతున్నట్ల యితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతులు, చిరు వ్యాపారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తక్షణమే తైబజార్ వసూళ్లను నిలిపివేసి వారికి న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, నాయకులు నరేందర్‌గౌడ్, సంజీవ, వెంకటేశంగౌడ్, బాల్‌రెడ్డి, మర్రి నరసింహారెడ్డి, స్థానిక రైతులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.



## 20 ఏళ్ల విద్యుత్ సమస్య తీర్చిన ఏఈ శ్రీనివాసులు

### సింగిల్ ఫేజ్ టూ త్రీ ఫేజ్

### సుధానగర్ మోడల్ కాలనీవాసుల హర్షం వ్యక్తం చేసిన సుధా నగర్ మోడల్ కాలనీ వాసులు



**మల్కాజిగిరి ఆగస్టు 11 (నినాదం) :** ఆనంద్ బాగ్ సబ్ స్టేషన్ పరిధిలోని సుధానగర్ మోడల్ కాలనీ 5, 6, 7, 8, 9 వీధులలో గత 20 సంవత్సరాలుగా నెలకొన్న విద్యుత్ సరఫరా సమస్య ఎట్టకేలకు పరిష్కారమైంది. ఇక్కడ రెండు దశాబ్దాలుగా కేవలం సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా మాత్రమే ఉండటంతో, నివాసాలలో విద్యుత్ వైర్లు తరచూ కాలిపోతూ కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. గతంలో ఎన్నోసార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి పురోగతి లేకపోవడంతో సమస్య అలాగే ఉండిపోయింది. తాజాగా ఈ సమస్యను స్థానిక కాలనీవాసులు ప్రస్తుత ఆనంద్ బాగ్ సబ్ స్టేషన్ ఏఈ శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై వెంటనే సానుకూలంగా స్పందించిన ఆయన వెంటనే కాలనీలలో ప్రత్యక్షంగా పరిశీలించి సమస్య తీవ్రతను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని సింగిల్ ఫేస్ స్థానంలో త్రీ ఫేస్ విద్యుత్ లైన్లను మంజూరు చేయించి, సక్రమంగా విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు. రెండు దశాబ్దాల నాటి తీవ్రమైన విద్యుత్ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, త్రీ ఫేస్ సరఫరాను అందించిన సబ్ స్టేషన్ ఏఈ శ్రీనివాస్, లైన్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ కు సుధానగర్ మోడల్ కాలనీ నివాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

NINADAM CINEMA




## శబరిమలకు సంబంధం లేని ఇరుముడి

### దర్శకుడు శివ నిర్వాణ స్పష్టీకరణ

రవితేజ కథానాయకుడిగా నటిస్తున్న లేటెస్ట్ ఫ్యామిలీ అండ్ డివోషనల్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి'. శివ నిర్వాణ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా పాటల్లో, టీజర్‌లో రవితేజ అయ్యప్ప మాలలో కనిపించారు. దీంతో ఈ చిత్ర కథపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వస్తున్నాయి. శబరిమల బ్యాక్‌డ్రాప్‌లో ఇది రానుందని ప్రచారం మొదలైంది. తాజాగా దీనిపై దర్శకుడు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. శబరిమల దేవాలయానికి ఈ సినిమాకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ కథకు శబరిమలతో ఎలాంటి సంబంధం లేదు. సినిమాలో కథానాయకుడి జీవితంలో 41 రోజుల అయ్యప్ప దీక్ష ఒక భాగం మాత్రమే. దీక్షా కాలంలో అయ్యప్ప భక్తులు తమ నియమావళి, అలవాట్ల విషయంలో చాలా నిష్టగా ఉంటారు. వ్యసనాలు ఉన్న ఒక వ్యక్తి ఈ దీక్ష తీసుకోవాల్సి వస్తే.. అతడు మద్యానికి దూరంగా ఉండాల్సి వస్తుంది. అక్కడే కథలో అసలైన సంఘర్షణ మొదలవుతుంది. కఠినమైన నియమాలు ఉండాలి కాబట్టే నేను అయ్యప్ప స్వామి దీక్ష నేపథ్యాన్ని ఎంచుకున్నాను. అంతే తప్ప ఇది శబరిమలకు సంబంధించిన కథ కాదని ఆయన పేర్కొన్నారు ఈ 41 రోజుల కథే స్క్రీన్‌ప్లేకి ప్రధాన బలంగా నిలుస్తుంది. అది సినిమాను మరింత ఆసక్తికరంగా మారుస్తుంది. ఆ దీక్షకు ముందు ఏం జరిగింది.. దీక్షలో ఉన్న సమయంలో ఏం జరిగిందనే విషయాలు ప్రేక్షకులను ఉత్కంఠకు గురిచేస్తాయని శివ నిర్వాణ తెలిపారు. రవితేజకు జోడీగా ప్రియా భవానీ శంకర్ నటిస్తున్న ఈ సినిమా ఆగస్టు 21న ప్రేక్షకుల ముందుకు రానుంది

## పళ్ల బురుసు ఓ సందేశాత్మక చిత్రం




'పళ్ళ బురుసు' లాంటి మంచి సందేశాత్మక చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై నిర్మిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు నిర్మాత సుప్రియ యార్లగడ్డ. సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్, గోమతి రెడ్డి ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాని ఉదయ్ చౌహాన్ తెరకెక్కించారు. ఈ నెల 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ప్రీరిలీజ్ వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రియ మాట్లాడుతూ.. ఏఎన్నార్ ఉండిఉంటే మంచి చిత్రాన్ని నిర్మిస్తున్నందుకు ప్రశంసించేవారని అన్నారు. 'అందరూ ఎంతో ప్రేమించి తీసిన సినిమా 'పళ్ళ బురుసు'. దీన్ని చూస్తున్నంత సేపూ నవ్వుతూనే ఉన్నా. అదే సమయంలో కన్నీళ్లొచ్చాయి. మనసు బరువెక్కింది. ఇంత మంచి సినిమా చేసినందుకు చాలా తృప్తిగా అనిపించిందని నాగార్జున అన్నారు. . ఆయన అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై మరో నిర్మాత వివేక్ కృష్ణపాణితో కలిసి నిర్మించిన చిత్రమే 'పళ్ళ బురుసు'. అన్నపూర్ణ స్టూడియోస్ 50ఏళ్లు పూర్తి చేసుకుంది. నాన్న ప్రారంభించిన ఈ సంస్థలో ఎన్నో చక్కటి సినిమాలు చేశాం. ఈ 50వ సంవత్సరం కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నాం. అన్నపూర్ణ డిస్ట్రిబ్యూషన్‌ని విస్తరించాం. ఇక ఈ చిత్ర విషయానికొస్తే.. తల్లిదండ్రుల్ని మనం చూసుకున్న దానికన్నా అదృష్టం ఇంకేదీ ఉండదు. అది చాలా ముఖ్యం. అలా నా తల్లిదండ్రుల్ని నేను చూసుకున్నా. ఇప్పటికీ అమల కూడా వాళ్ల అమ్మానాన్నల్ని ఎంతో జాగ్రత్తగా చూసుకుంటుంది. ఇందులో శంభు తాతగా సుధాకర్ అద్భుతంగా చేశారు. తన కొడుకు పాత్రలో మురళీధర్ చక్కగా నటించారు. ఈ నెల 14న మా అమ్మ పుట్టినరోజు. అమ్మానాన్నల ఆశీస్సులు ఈ చిత్రంపై ఉంటాయని నా నమ్మకం అన్నారు. కుటుంబంతో కలిసి చూడాల్సిన చిత్రమిది. అందరి మనసుల్ని హత్తుకుంటుంది' అన్నారు దర్శకుడు ఉదయ్. ఈ కార్యక్రమంలో సుప్రియ యార్లగడ్డ, మురళీధర్ గౌడ్, సుధాకర్, గోమతి, పవన్ సీహెచ్, ప్రసాద్, సురేశ్ గంగుల, ప్రజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్ లాల్ కుమార్తె విస్మయ తుడక్కం మూవీతో అరంగేట్రం




మలయాళ యాక్షన్ థ్రిల్లర్ 'తుడక్కం'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు మోహన్ లాల్ కుమార్తె విస్మయ . జూడ్ ఆంటోనీ జోసెఫ్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం రికార్డులు సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ఓపెనింగ్స్ సాధించిన మహిళా ప్రాధాన్యమున్న మలయాళ చిత్రంగా నిలిచింది. బాక్సాఫీస్ నివేదికల ప్రకారం.. 'తుడక్కం' మొదటి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 6. 8 కోట్లు వసూలు చేసింది. భారత్‌లో 1100ల థియేటర్లలో దీన్ని విడుదల చేశారు. ఓవర్సీస్‌లోనూ దీనికి మంచి స్పందన రావడంతో రికార్డు నెలకొల్పింది. మొదటి రోజు భారత్‌లో రూ. 2. 55 కోట్లు సొంతం చేసుకుంది. దీంతో అంతకుముందు కల్యాణి ప్రియదర్శన్ నటించిన 'కొత్తలోక' సినిమా తొలిరోజు (రూ. 6. 63 కోట్ల) ప్రపంచ వ్యాప్త వసూళ్లను 'తుడక్కం' అధిగమించింది. విస్మయ మోహన్‌లాల్, ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ కుమారుడు ఆశిష్ జోస్ ఆంటోనీలకు ఇది తొలి చిత్రం. 'మీను' పాత్రలో విస్మయ ఎంతో సహజంగా నటించగా, ఆశిష్ సైకో పాత్రలో తన నటనతో భయపెట్టారు. సమాజంలో మహిళలు ఎదుర్కొనే వేధింపులు, లైంగిక దాడులు, మనుగడ కోసం ఒక యువతి చేసే పోరాటం నేపథ్యంలో సాగే ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో మోహన్‌లాల్ అతిథి పాత్రలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.


## ఇన్ స్టాలో త్రిష సంచలన పోస్ట్..

### విజయ్ భార్యను ఉద్దేశించేనా



తమిళనాట హీరోయిన్ త్రిష వ్యవహారం తరచూ హాట్ టాపిక్ గా మారుతోంది. సీఎం విజయ్‌తో ఆమె ప్రేమలో ఉన్నారనే వార్తలతో త్రిష చాలా కాలంగా ఏదో ఒక విధంగా వార్తల్లో నిలుస్తున్నారు. ఆమె ఏం చేసినా జనాలు ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. తాజాగా మరోసారి ఆమె ఇన్ స్టాగ్రామ్ పోస్ట్ వల్ల వార్తల్లో నిలిచారు. త్రిష తన ఇన్ స్టాగ్రామ్‌లో ఓ క్రిప్టిక్ పోస్టును షేర్ చేయగా అది విజయ్ భార్య సంగీత గురించే అని ప్రచారం జరుగుతోంది. పోస్టులో త్రిష.. ఈ వయసులో అనవసర డ్రామాలు సిగ్గుచేటు అని పేర్కొన్నారు. వెళ్లి ఏదైనా పనిచేసుకుని డబ్బు సంపాదించుకుని ప్రశాంతంగా బతకాలని సూచించారు. మరో ఇన్ స్టా స్టోరీలో.. ఒకప్పుడు ప్రార్థించిన దానిని జీవితంలో పొందడం ఎంత అదృష్టం.. అంటూ పేర్కొన్నారు. ప్రస్తుతం త్రిష ఇన్ స్టాస్టోరీలపై చర్చ మొదలైంది. ఇటీవల విజయ్ భార్య సంగీత తన విడాకుల పిటిషన్ వెనక్కి తీసుకున్న సంగతి తెలిసిందే. దీంతో విజయ్ సంగీత మళ్లీ కలిసిపోయారా అనే అనుమానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో సంగీతను ఉద్దేశించే త్రిష మొదటి స్టోరీ పెట్టిందనే ప్రచారం జరుగుతోంది. ఇక రెండవ స్టోరీ విజయ్ తన వాడే అని చెప్పేందుకు పెట్టిందని కూడా ప్రచారం జరుగుతోంది.

## కలెక్షన్లలో కనకరాజు దూకుడు




మెగాహీరో వరుణ్ తేజ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. హారర్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా మొదటి వీకెండ్‌లోనే సుమారు రూ. 37 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి అద్భుతమైన విజయాన్ని అందుకుంది. ఇక వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చిన మొదటి వర్కింగ్ డే అయిన సోమవారం కూడా ఈ సినిమా తన జోరును ఏమాత్రం తగ్గించలేదు. కఠినమైన 'మండే టెస్ట్'ను ఈ చిత్రం చాలా విజయవంతంగా పాస్ అయింది. విడుదలైన నాలుగో రోజు అయిన సోమవారం ఒక్కరోజే బుక్‌మైషో మరియు డిస్ట్రిక్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా 70 వేలకు పైగా టికెట్లు అమ్ముడవ్వడం విశేషం. దీనివల్ల మొదటి వారపు రోజుల్లోనూ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభిస్తోందని స్పష్టమవుతోంది. ఇలాగే కలెక్షన్స్ కొనసాగితే రాబోయే రోజుల్లోనూ థియేటర్లలో ఈ చిత్రం హవా మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ఇదిలాఉంటే, ఈ సినిమా ఘన విజయం సాధించిన సందర్భంగా చిత్ర యూనిట్ సక్సెస్ మీట్‌ను ఘనంగా నిర్వహిస్తోంది. ఈ వేడుకకు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా విచ్చేయ నున్నారు. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించగా, ఎస్.ఎస్. థమన్ సంగీతం అందించారు. ప్రముఖ నిర్మాణ సంస్థలు యువి క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్ మెం ట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి.




## డ్రాగన్' షూటింగ్‌కు బ్రేక్..

### జూనియర్ ఎన్టీఆర్‌కు సర్జరీ



మరో టాలీవుడ్ స్టార్ హీరోకి గాయం కావడంతో సినీ ప్రియులు, అభిమానులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. గ్లోబల్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ తీవ్ర భుజం నొప్పితో బాధపడుతుండటంతో, బుధవారం హైదరాబాద్‌లోని కిమ్స్ (ఖ×మీా) ఆసుపత్రిలో ఆయన కుడి భుజానికి సర్జరీ జరగనుంది. గతకొన్ని రోజులుగా భుజం నొప్పితో బాధపడుతున్న ఎన్టీఆర్.. వైద్యుల సూచన మేరకు షూటింగ్‌లకు విరామం ఇచ్చి విశ్రాంతి తీసుకుంటున్నారు. ప్రస్తుతం ఆయన స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'డ్రాగన్' (వర్కింగ్ టైటిల్) చిత్రంలో నటిస్తున్నారు. ఈ సర్జరీ అనంతరం ఆయన కొద్దిరోజుల పాటు విశ్రాంతి తీసుకోనుండటంతో, తదుపరి షూటింగ్ షెడ్యూల్ కాస్త ఆలస్యమయ్యే అవకాశముంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)Published at 6-3-439, kisannagar, Karimnagar-505001 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787